RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 || సంచిక : 184 || ఆదిలాబాద్ || బుధవారం, నవంబర్ 12, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

# వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్ల తక్షణ సాయం

## నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

హైదరాబాద్ ,నవంబర్ 11 మోంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలు.. వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ జీవో జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతిన్నాయి. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు,



మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.

# విదేశీ విద్యార్థులను వద్దనుకోవడం లేదు

## : డొనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్:విదేశీ విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు వారు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిదేనని వ్యాఖ్యానించారు. దీనివల్ల దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించకూడదు. దానివల్ల మన విశ్వవిద్యాలయ, కళాశాల వ్యవస్థ నాశనం అవుతుంది. నేను అలా జరగనివ్వను. ఇతర దేశాలకు చెందిన విద్యార్థులు ఉండటం మంచిది. నేను ప్రపంచంతో కలిసి ఉండాలని అనుకుంటున్నాను" అని ట్రంప్ వెల్లడించారు. అమెరికాకు వచ్చేవారిని సగానికి తగ్గిస్తే.. అది కొంతమందికి సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. అయితే అమెరికాలో సగం కళాశాలలకు వ్యాపారం లేకుండా పోతుందని వ్యాఖ్యానించారు. దేశీయ విద్యార్థులతో పోలిస్తే.. విదేశాల నుంచి వచ్చేవారు రెట్టింపు కంటే ఎక్కువ చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రస్తుతం మాట్లాడిన మాటలకు ఎలాంటి పొంతన లేదు. సోషల్ మీడియా వెట్టింగ్ సహా పలు కఠిన విధానాలతో ఎందరో విదేశీ విద్యార్థుల అమెరికా కలను గందరగోళంలో పడేస్తున్నారు. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అన్నది అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని తమకున్న అన్ని అవకాశాలను ఉపయోగించుకొని అధికారులు నిశితంగా తనిఖీ చేస్తారు. దానినే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. ఈ ఏడాది మే చివరి వారం నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగును తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. వీసా జారీకి అవసరమైన సామాజిక మాధ్యమ ఖాతాల పరిశీలనకు సన్నాహాలు చేస్తున్నామని, అందుకే వీసాల జారీని నిలిపివేశామని అప్పట్లో విదేశాంగ శాఖ వెల్లడించింది. తర్వాత కొన్నివారాలకు సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేస్తూ వీసా అపాయింట్‌మెంట్ల ప్రక్రియను పునరుద్ధరించింది.

# సీఎం ప్రజావాణి "ని సందర్శించిన రాష్ట్ర అధికారుల బృందం

- స్ఫూర్తిగా ముందుకు సాగుతామన్న అధికారులు
- సీఎం ప్రజావాణి ఇంచార్జ్ డాక్టర్ జీ. చిన్నారెడ్డితో భేటీ



హైదరాబాద్ ,నవంబర్ 11: " సీఎం ప్రజావాణి " ని తెలంగాణ రాష్ట్ర వివిధ శాఖల అధికారుల బృందం మంగళవారం సందర్శించింది. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రజావాణి పనితీరును అధికారుల బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. సీఎం ప్రజావాణి సమస్యల పరిష్కారంలో అమలు చేస్తున్న తీరును స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతామని ఆ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డితో అధికారులు భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి అమలు తీరును, ప్రజల సమస్యల పరిష్కారంలో అనుసరిస్తున్న వైఖరిని అధికారులు చిన్నారెడ్డిని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన వివిధ శాఖల అధికారులు సీఎం ప్రజావాణిని సందర్శించి ఇక్కడి అనుభవాలతో తమ తమ జిల్లాల్లో కూడా ఇదే తరహా పద్ధతిని అనుసరిస్తామని అధికారులు పేర్కొన్నారు.సీఎం ప్రజావాణి సమన్వయ అధికారులు రాకేష్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మినారాయణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో నాన్ లోకల్ నాయకులపై ఎన్నికల సంఘం ఆగ్రహం

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ లపై చర్యలకు ఆదేశం

హైదరాబాద్ బీ: జూబ్లీహిల్స్‌లో నాన్ లోకల్ నాయకులపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ శంకర్ పోలింగ్ బూత్‌కు రావడంపై సీరియస్ అయింది. ఓటర్లను ప్రభావితం చేసేలా తిరుగుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.స్థానికేతరులైన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు నియోజకవర్గంలో యధేచ్ఛగా తిరుగుతున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ అక్రమాలకు తెరతీశారు. రహమత్‌నగర్ డివిజన్ ఎస్‌డీపీ హొటల్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్సీ శంకర్ తన అనుచరులతో హల్‌చల్ చేశారు. మరో పోలింగ్ బూత్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ పెత్తనం చలాయించారు. వెంగళరావునగర్ పోలింగ్ బూత్ వద్ద సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి భర్త మట్టా దయానంద్ ఉన్నారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.. రహమత్ నగర్ పోలింగ్ కేంద్రం వద్ద కూర్చొని ఓటర్లతో మాట్లాడారు. దీంతో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశారు.

# బాంబు పేలుడు నేపధ్యంలో మూడు రోజుల పాటు ఎర్రకోట బంద్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న ఎర్రకోట సమీపంలో సోమవారం రాత్రి ఏడు గంటలకు కారు పేలుడు ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఆ పేలుడు ధాటికి 13 మంది మృతిచెందగా, 20 మంది వరకు గాయపడ్డారు. అయితే ఈ నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేశారు. రాబోయే మూడు రోజుల పాటు విజిటర్స్‌కు ఎర్రకోట బంద్ ఉంటుందని అధికారులు చెప్పారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా దీనిపై ప్రకటన చేసింది. కారు బాంబు పేలుడు జరిగిన ప్రదేశంలో ప్రస్తుతం ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్ జరుగుతున్నది. అయితే ప్రజలు భారీ స్థాయిలో గుమ్మికూడే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎర్రకోటను బంద్ చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రకటించింది.కారు పేలుడుకు, ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌కు లింకు ఉన్నట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడవుతున్నది. పేలడు కోసం డిటోనేటర్లు వాడినట్లు అనుమానిస్తున్నారు. అమోనియం నైట్రేట్ రసాయనం వాడి ఉంటారని భావిస్తున్నారు. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ మహమ్మద్ పేలుడుకు ముందు తన కారును ఎర్రకోట పార్కింగ్ ఏరియాలో సుమారు మూడు గంటల పాటు పార్కింగ్ చేశాడు. పేలుడు విచారణ చేపడుతున్న పోలీసులు.. పుల్వామాలో ఉన్న డాక్టర్ ఉమర్ ఫ్యామిలీని అదుపులోకి తీసుకున్నారు.



ఈ ఘటనతో లింకున్న నలుగుర్ని ఇప్పటి వరకు అరెస్టు చేశారు. రెడ్‌ఫోర్ట్ మెట్రో స్టేషన్‌ను ఇవాళ మూసివేశారు.



# ప్రముఖ కవి అందెశ్రీ అంత్యక్రియలు.. పాడె మోసిన సీఎం రేవంత్

ఘట్‌కేసర్, నవంబర్ 11 ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఘట్‌కేసర్‌లో నిర్వహించిన అంతిమ సంస్కారాలకు సీఎం రేవంత్‌రెడ్డి తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అందెశ్రీ పాడెను సీఎం రేవంత్ మోశారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్.

## . 14న ఓట్ల లెక్కింపు

హైదరాబాద్ ,నవంబర్ 11 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. సాయంత్రం 6గంటల వరకు క్యూలో ఉన్నవారికి.. ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్(భారత రాష్ట్ర సమితి) మృతితో ఉప ఎన్నిక నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 58 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ముగ్గురి మధ్యే ప్రధాన పోటీ ఉంది. భారత రాష్ట్ర సమితి తరఫున మాగంటి గోపీనాథ్ భార్య సునీత, కాంగ్రెస్ పక్షాన నవీన్ యాదవ్, భాజపా తరఫున లంకల దీపక్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. గెలుపుపై ఎవరికి వారు ధీమాగా ఉన్నారు. ఎన్నికను అధికార పార్టీ, ప్రతిపక్షాలు ప్రతిష్మాత్మకంగా తీసుకున్నాయి. నియోజకవర్గంలోని రాజకీయ పరిణామాలు, ఓటర్లు ఇచ్చే తీర్పుపై రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ నెల 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.



# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు దాన్యం విక్రయించుకోవాలి.
- ప్రభుత్వ మద్దతు ధర తోపాటు సన్నధాన్యానికి కింటాకు 500 బోనస్.
- మండలంలోని ఆరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.
- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్.



ఖానాపురం, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశయమని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మండల రైతులకు తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ఆరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ తెలుపుతూ, ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యం విక్రయించుకోవాలని తెలుపుతూ, రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర 2389 తోపాటు అదనంగా కింటాకు 500 బోనస్ కూడా ప్రభుత్వం రైతులకు జమ చేస్తుందని రైతులకు తెలుపుతూ, ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2389, కామన్ గ్రేడ్ కు 2369 ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని రైతులకు చైర్మన్ తెలిపారు. ఈరోజు 6 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఖానాపురంలో రెండు సెంటర్లు, ధర్మారావుపేటలో రెండు సెంటర్లు, బుధరావుపేట, మంగళవారిపేటలోని కొనుగోలు కేంద్రాలని ప్రారంభించినట్లు తెలుపుతూ, రైతులు వరి పంటలను హార్వెస్టర్ మిషన్ ద్వారా కటింగ్ చేస్తున్నప్పుడు వరి ధాన్యంలో చెత్తా చెదారం తాలు రాకుండా రైతులు మిషన్ వద్ద చిన్నచిన్న జాగ్రత్తలు పాటించాలని రైతులకు తెలుపుతూ, కొనుగోలు కేంద్రంలో మ్యాచర్ వచ్చిన వెంటనే రైతు

# కలెక్టరేట్ లో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



మహబూబ్ నగర్ నవంబర్ 11( వుదయం ప్రతినిధి): భారత స్వాతంత్ర సమరయోధుడు,బహు భాషా కోవిదుడు, దేశ విద్యారంగ అభివృద్ధికి పునాది వేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజ,దేశ అభివృద్ధికి అంకిత భావంతో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు.భారత దేశ మొదటి విద్యా శాఖ మంత్రి, మైనార్టీల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా కలెక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, ఆయన సమయంలోనే యు.జి.సి, ఐఐటి వంటి అత్యున్నత విద్యా సంస్థలను స్థాపించడం జరిగిందని తెలిపారు.

అంతేకాక ఆయన భారతరత్న గ్రహీత అని,సకల భాషా కోవిదుడని, అరబిక్, ఇంగ్లీష్ ,ఉర్దూ, హిందీ, పర్షియా,బెంగాలీ వంటి భాషలలో మంచి ప్రావీణ్యం సంపాదించారని తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి, హిందూ,ముస్లిం ల సమైక్యతకు ఎంతో కృషి చేశారని చెప్పారు.మైనార్టీ నాయకులు సూచనలు మేరకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజున విద్యార్థులకు విద్యా సంస్థల్లో వివిధ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.నేడు విద్యార్థులు పాఠ్య పుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవడం తగ్గిందని,మహనీయుల గురించి వారికి తెలియజేయ వలసిన అవసరం ఉందని అన్నారు. మహనీయుల జయంతి రోజున వారి సేవలు స్మరించుకుని వారి ఆశయాల కనుగుణంగా, వారి స్ఫూర్తితో జిల్లాలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఇంచార్జి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి ఇందిర,డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్,మైనార్టీ నాయకులు ఎం.ఏ. హాది, యూసుఫ్ బిన్ నాసర్, అన్వర్ పాషా, మహమ్మద్ హష ,జాకీర్ సాబ్,సయ్యద్ సాదత్ ఉల్లా హుస్సేన్, తాఖి హుస్సేన్ తాఖి,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల సాధన సభకు చలో ఢిల్లీ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు



హుస్నాబాద్,నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): చిగురు మామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా ఇన్చార్జి వెన్న రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, బొల్లుమల్ల రాజమౌళి ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగ హక్కుల సాధన సభ,చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వెన్న రాజు మాట్లాడుతూ... రాజ్యాంగ పరిరక్షణ సాధన సభను నవంబర్ 20న ఢిల్లీ జంతర్‌మంతర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు గడిచినా పేద, దళిత వర్గాల జీవన స్థితి మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అగ్రవర్ణ పాలక వర్గాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలు చేపడుతున్నాయని, దళితులపై దాడులు పెరుగుతున్నాయని విమర్శించారు. మాల జాతి వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మాల మహానాడు నిరంతర పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాల, అనుబంధ కులాల ప్రజలను పెద్ద ఎత్తున ఢిల్లీ చలో కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తమ డిమాండ్లు వినిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఇన్చార్జి ఆగే కిషోర్, మానకొండూరు ఇన్చార్జి లింగం కుమార్, చిగురుమామిడి మండల అధ్యక్షుడు రాకం కర్ణాకర్, రాగుల మోహన్, బొల్లుమల్ల రాజయ్య, మేదర పోచయ్య, బురికి రాజయ్య, కుట్ట చంద్రయ్య, మాసం సదికుమార్, వీసా అజయ్, దొంత కర్ణాకర్, జెల్లా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాట్ల పరిశీలన




కల్వకుర్తి నవంబర్ 11 (వు దయం ప్రతినిధి): కల్వకుర్తి పట్టణంలో పాత మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో గత రెండు నెలల క్రితం కొందరు దుండగులు గాంధీ విగ్రహాన్ని కూల్చివేయడంతో అదే స్థలంలో నూతన విగ్రహ నిర్మాణ ఏర్పాట్లకు మంగళవారం ఆర్యవైశ్య సంఘం నేతలు కల్వకుర్తి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు త్వరలోనే దిమ్మె నిర్మాణ పనులు చేపట్టి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు కార్యక్రమంలో వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు జూలూరు రమేష్ బాబు, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, పట్టణ ఆర్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, జిల్లా మహాసభ కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ల పెల్లి శ్రీధర్, జిల్లా పిఆర్ఓ మిర్యాల రాజయ్య, కల్వకుర్తి వెల్దండ మండలాల అధ్యక్షులు గంధం ప్రసాద్, ఉప్పు ఆంజనేయులు, వాసవి క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, ఆర్యవైశ్య నాయకులు కొండూరు కృష్ణయ్య, సంబు ముత్యాలు, నామ శ్రీను కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు

# మృతుని చిత్రపటానికి పూల మాలవేసిన జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి




ఖానాపురం, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చేందిన దేశబోయిన ప్రశాంత్ యాదవ్ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా మృతిని చిత్రపటానికి జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కదురు సారయ్య, ఉపాధ్యక్షులు బండి సంజీవ, ప్రధాన కార్యదర్శి అలవాల రమేష్ నాయకులు ఎల్ది శ్రీనివాస్, బొంపెల్లి అనిల్ రావు, పోనీగోటటి ప్రవీణ్, జాడి వెంకటేష్, కుస మునెందర్, దుర్గం సతీష్, పెండ్లి రాజు, కర్రే మల్లయ్య, జక్కుల భాను, గోనెల మురళి, అలవాలా మహేందర్, అలవాలా సురేందర్, ఆమదాగాని సాయిలు, చిన్నల ఉప్పాలయ్య, కొంతం రాజు, బొమ్మగాని రఘు, గాలి మల్లయ్య, గొనె రాజిరెడ్డి, పెగడ రాజు, కొత్త ఉప్పాలయ్య, జిల్లోజు వేంకన్నా, పోలు రమేష్, కాదురు సమయ్య, ఎల్దీ రాజు, భూక్యా భద్రు, కోయగూర లక్ష్మంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందె శ్రీ మరణం కళాకారులకు తీరని లోటు



నారాయణపేట టౌన్ నవంబర్ 11( వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, గాయకుడు అందెశ్రీ మరణం కళాకారులకు తీరని లోటని ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమానికి ఊపిరిగా అందెశ్రీ రచించిన గీతాలు తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుటల్లో నిలిచాయని సృష్టి ఉన్నంత వరకు అయన పాటలు బ్రతికె ఉంటాయాని, తెలంగాణ ప్రభుత్వం అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకొవాలని తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వం అందెశ్రీ విగ్రహన్ని ఏర్పాటు చేయాలని అయన ఆత్మకు శాంతిని చేకూర్చి వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాధించాలని కోరారు.

# బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్‌గా కొండి సతీష్



పెద్దపల్లి నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా వైస్ చైర్మన్‌గా జిల్లా కేంద్రం రంగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, సామాజిక ఉద్యమ కారుడు కొండి సతీష్‌ను నియమించినట్లు జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు. ఈమేరకు మంగళవారం సతీష్ కు ఉష నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని అన్నారు. జిల్లాలోని వివిధ బీసీ సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలను కలుపుకొని సమిష్టిగా పోరాడుతామన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలను సంఘటితం చేస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడేవిధంగా బీసీ జేఏసీ పనిచేస్తుందని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో జిల్లా వైస్ చైర్మన్‌గా అవకాశం ఇచ్చిన రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ ఛైర్మెన్ జాజుల శ్రీనివాస్, జిల్లా చైర్మన్ దాసరి ఉషలకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# దేశిని చిన్న మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తాం: మంత్రి పొన్నం



హుస్నాబాద్,నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):ఇందుర్తి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ దేశిని చిన్న మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.దేశిని చిన్న మల్లయ్య వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం సంతాప ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశిని చిన్న మల్లయ్య ఈ ప్రాంతానికే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన మంత్రి, ప్రజల మధ్య నిరాడంబర జీవనం గడుపుతూ సీపీఐ పార్టీకి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసిన ప్రజానేతగా చిన్న మల్లయ్య నిలిచారని అన్నారు.మల్లయ్య ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత తనకు ప్రేరణనని పేర్కొన్న మంత్రి పొన్నం, "దేశిని చిన్న మల్లయ్య వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతాను" అని అన్నారు.

# టిబి(క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ




హనుమకొండ, నవంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి) :ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు స్వయంగా కిట్లను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరపున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) అందజేసినట్లు తెలిపారు. జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి ఇలాంటి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా టిబి నివారణాధికారి కె. హిమబిందు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా డైయిలీతో మహిళాభివృద్ధి.

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు
- ఇందిరా డైయిరీ నూతన అధ్యక్షురాలు లలిత



మధిర,నవంబర్11(వుదయం ప్రతినిధి): మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలోనే తొలిసారిగా మధిర నియోజకవర్గంలో ఇందిరా డైయిరీని ఏర్పాటు చేయటం జరిగిందని ఇందిరా డైయిరీ నూతన అధ్యక్షురాలు బందెల లలిత తెలిపారు. మంగళవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఇందిరా డైయిరీ నూతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని స్వయం సహాయక సంఘాల మహిళ కుటుంబాల్లో వెలుగులు నింపాలనే ప్రధానమైన లక్ష్యంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2013లో ఇందిరా డైయిరీ ని రూపు కల్పన చేయటం జరిగిందన్నారు. బోనకల్ మండల కేంద్రంలో డైయిరీ నిర్మాణానికి 9.24 ఎకరాల భూమిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కేటాయించారన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పాలు సేకరించినందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలకు సబ్సిడీ ద్వారా గేదెలు పంపిణీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. కొన్ని గ్రామాల్లో పాల సేకరణ కూడా కొనసాగుతుందన్నారు. త్వరలోనే ప్రతి గ్రామం నుండి పాల సేకరణ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసియాలకు అనుగుణంగా ఇందిరా మహిళా డైయిరీ పాలకవర్గం పనిచేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. మహిళ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ కలెక్టర్ శ్రీజ,డిఆర్ డిఏ పిడి సన్నాసయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డైయిరీ కార్యదర్శి చాంద్ బీ, డైరెక్టర్లు అన్నపూర్ణ, రేణుక, రమణ, వీరమ్మ, మహాలక్ష్మి, శారద, ఎల్లారీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



మక్తల్ నవంబర్ 11( వుదయం ప్రతినిధి ): మక్తల్ నియోజకవర్గంలోని మాగనూర్ మండలం అడివి సత్యారం గ్రామ పంచాయతీ లో గల వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. కేంద్రానికి ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం విక్రయానికి వచ్చిందని అడిగి తెలుసుకున్నారు.సన్న రకం బియ్యం సెంటర్ లో గన్ని బ్యాగులు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ ప్రశ్నించగా 15 వేల బ్యాగ్స్ అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాగనూరు మండలం అమ్మ పల్లి, వడ్వాట్, గుడే బల్లూరు అడివి సత్యారం పంచాయతీ పరిధి లోని పీ ఏ సీ ఎస్ వరి ధన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ వారం రోజుల్లో హార్వెస్టింగ్ ఎంత ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని బస్తాలు ఉన్నాయని అడగగా వారానికి 5000 బ్యాగ్ ల బ్యాగులు వస్తాయని, ఒక లారీలో 800 ల బస్తాలు వస్తాయని అక్కడి సిబ్బంది తెలిపారు. రెండేసి కేంద్రాలు ఉన్న చోట కూలీలను పురమాయించాలని ఆమె సూచించారు. గుడేబల్లురు కేంద్రం నుంచి ఇప్పటి వరకు 1776 ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడం జరిగిందని సిబ్బంది చెప్పారు. అన్ని కేంద్రాలలో తప్పనిసరిగా వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, కొనుగోళ్లకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ప్రతి అధికారి స్థానికంగా ఉండాలన్నారు. సన్న రకం బియ్యం బస్తాలపై ఎస్ అని రాయాలన్నారు. అలాగే సంచులలో ధ్యానం నింపిన తరవాత ఎర్ర దారంతో సంచులను కుట్టించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాగానూరు తహసిల్దార్, ఎంపీడీఓ, సంబంధిత ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి

## –జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అధికారులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని మోదెల, ఇటిక్యాల, గంపలపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డి.హొహొసి. ఎం. ఎస్. ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టుల వద్ద చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చాంద్, వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 24 గంటల పాటు పూర్తయిన ఏకనామ సంకీర్తన

**-ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు**



ఖానాపురం, నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 24 గంటల పాటు ఏకనామ సంకీర్తనను ఆలయ అర్చక స్వామి పర్వతపు శివప్రసాద్ శాస్త్రి సమక్షంలో పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ గొల్లపూడి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వామి మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసబహుళపంచమి స్వామివారి జన్మనక్షత్రము పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఏకనామ సంకీర్తన హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే ఈ 16 పదాల దివ్య మంత్రాన్ని ఆలయంలో నిర్విరామంగా 24 గంటల పాటు నిర్వహించి మంగళవారం ఉదయం 8 గంటలకు సీతారామచంద్రస్వామికీ హారతి కార్యక్రమంతో ఏకనామ సంకీర్తన కార్యక్రమం పూర్తయినట్లు భక్తులకు గ్రామస్తులకు ప్రజలకు ఆలయ అర్చక స్వామి తెలుపుతూ, ఏకనామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అర్చక స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మూసాపేట మండలం లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



మహబూబ్ నగర్ నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): వరి ధాన్యం కొనుగోలు కు రైతులు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించి కొనుగోళ్లు సాఫీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మూసాపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామం, కొమ్మిరెడ్డి పల్లె గ్రామంలలో ఐ.కె.పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్యాడి క్లీనర్, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లను ఉపయోగించి చెత్త,తాలు లేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని సూచించారు. నిర్ణీత తేమ శాతం,నాణ్యతా ప్రమాణాలు ప్రకారం ధాన్యానికి క్రమ పద్ధతి లో టోకెన్ లు అంద చేసి రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు సరైన తేమ శాతం వచ్చిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. ఏ రైతు మిల్లుకు రాకుండా చూడాలని ప్రతి రైతు బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని తొందరగా మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు. కొమ్మిరెడ్డి పల్లె గ్రామం ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ పనిచేసే విధానాన్ని పరిశీలించారు. మూసాపేట్ మండలంలో తిమ్మాపూర్ గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి బోర్డుపై ఉన్న వర్ణమాలను, సరళ పదాలను, ఏ బీ సీ లను. పిల్లలతో చదివించింది అక్కడున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ , విద్యార్థులతో నిత్యం చదివించడం, రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. అక్షయపాత్ర ద్వారా వచ్చిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించింది పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని. గ్రామం లో అంగన్వాడీ ని తనిఖీ చేశారు. అంగన్వాడీ లోని మధ్యాహ్నం భోజనం చేస్తున్న పిల్లలు ఆహారాన్ని పరిశీలించింది ఆహారంలో నాణ్యత లేకపోవడం వల్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు చారు లాగా ఉండడం వలన పప్పులో ఆకుకూర ఏంటిది? పప్పు ఇంత పల్చగా ఉంది ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు మంచి పోషకమైన ఆహారం అందించాలని పిల్లలకు, పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని, వారిని క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని,సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం లో పిల్లలు కూర్చునేందుకు మ్యాట్ లు ఉన్నా ఉపయోగించక పోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్ వాడి అపరిశుభ్రంగా ఉండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.డి. ఓ నర్సింహులు, తహశీల్దార్ రాజు, మండల, గ్రామ అధికారులు తదితరులు ఉన్నారు.


## జూరాల ఆయకట్టుకు యాసంగిలో వెంటనే నీరును విడుదల చేయాలి



గద్వాల, నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): తెలంగాణ రైతాంగ సమితి తరపున మాట్లాడుతూ ఈ యాసంగి పంటకు ముందుగానే జూరాల ప్రాజెక్టు నీరును విడుదల చేయాలని సూపర్డెంట్ ఆఫీస్ జోగులాంబ గద్వాలలో డిప్యూటీ ఇంజనీర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈనెల చివరిదాకా వరి కోతలు అయిపోతాయి వరి ధాన్యం రైతుల చేతికి వస్తుంది. వరి పంట కోసిన వెంబడే వరి తూకాలు పోసుకుంటే డిసెంబర్ చివరిదాకా నాట్లు అయిపోయి మార్చి చివరి వరకు యాసంగి పంటలు చేతికి వస్తాయి లేదంటే ప్రతి సంవత్సరం జూరాల ఆయకట్టు యాసంగిలో సాగునీరు కొరత ఏర్పడి పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయి కనుక ఈసారి ముందుగా యాసంగి సాగునీరు అని పంటలకు విడుదల చేస్తే వేసవి ఎండలు తీవ్రం కాకముందే యాసంగి పంటలు చేతికి వస్తాయి కనక వెంటనే ప్రభుత్వం సాగునీరు అధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి జూరాల యకట్టుకు నీరు విడుదల చేసే విధంగా నిర్ణయించాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి జి గోపాల్ జోగులాంబ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య రెడ్డి కలిసి జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## చట్ట విరుద్ధ కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు

**-ప్రజల రక్షణే పోలీసుల బాధ్యత**
**-మంచిర్యాల డి సి పి భాస్కర్**



రామకృష్ణాపూర్ ,నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): పట్టణం లోని అల్లూరి సీతారామరాజు నగర్ లో డిసిపి భాస్కర్ పర్యవేక్షణలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ తనిఖీలు నిర్వహించగా సరైన పత్రాలు లేని (31) వాహనాలు పట్టుకొని వాటి యజమానులకు జరిమానాలు విధించినామనీ,అదేవిధంగా బెల్ట్ షాప్స్, గుడుంబా అమ్మకాదరుల ఇండ్లల్లో తనిఖీలు నిర్వహించి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు కనపడిన,ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, గంజాయి అమ్మకం, సేవించడం లాంటి పనులు చేసినట్టుగా తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారికి లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వెంట బెల్లంపల్లి ఏసీపీ. రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్ మందమర్రి సర్కిల్ పరిధిలోని ఎస్ఐ లు, ఏ.ఎస్ఐ లు, హెడ్ కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రహదారి శుభ్రం

**-యువకుడు ఇస్లావత్ సురేష్.**
**-యువకున్ని అభినందించిన తండావాసులు.**








ఖానాపురం, నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): మండలంలోని మంగళవారిపేట, నుంచి భద్రు తండకు వెళ్లే రహదారికీ ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలతో రహదారి నిండిపోయి పిల్లలు పెద్దలు తండావాసులు ఈ రహదారి వెంట నడవలేక నానా ఇబ్బందులు పడుతుంటే చూసి చెల్లించిపోయి భద్రుతండ దుర్గమ్మ ఆలయం నుంచి మంగళవారిపేట వరకు రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించినట్లు ఇస్లావత్ సురేష్ అనే యువకుడు తెలిపాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రహదారిని శుభ్రం చేయడానికి డోజర్ కు నాలుగు నుంచి ఐదు వేల రూపాయల ఖర్చు చేసి డోజర్ సహాయంతో మూడు నుంచి నాలుగు గంటలు శ్రమించి రహదారికీ రహదారిపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రహదారిని శుభ్రం చేయడంతో చిన్నలు పెద్దలు తండావాసులు సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చింతరేవుల ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మంత్రాలయం ఎమ్మెల్యే




గద్వాల నవంబర్ 11 (వృదయం ప్రతినిధి): ధరూర్ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దంపతులు సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ చైర్మన్ గిరి రావు అర్చకులు భీమసేన చారి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించే స్వామివారి శేష వస్త్రాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు...

## కాఫీ కంపెనీ కాలుష్యంతో రైతులకు తీవ్ర నష్టం



వెల్దండ నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) మండల పరిధిలోని రాచూరు గ్రామంలో నెలకొల్పిన వింటేజ్ కాఫీ నుంచి వెలువడే వ్యర్థపు నీరుతో కంపెనీ పరిసరాలలో ఉండే పంట పొలాలలోకి చేరి రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంగళవారం.రైతులందరూ కలిసి కంపెనీ ఉద్యోగస్తులతో మాట్లాడిన ఎలాంటి ఫలితం లేదు.కావున గ్రామ రైతులందరూ కలిసి కంపెనీకి యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని కంపెనీ ముందు నిరసన చేపట్టాడం , అధికారులు ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయలని డిమాండ్ చేశారు

## జాతీయ కరాటే పోటీల్లో సత్తా చాటిన రాజేశ్వరి



చెన్నరావుపేట,నవంబర్ 11 (వృదయం ప్రతినిది): చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మంగలి తండా చెందిన గిరిజన బాలిక గుగులోతు రాజేశ్వరి ఆదివారం జరిగిన పదో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది అద్భుత ప్రతిభ కనబరిచిన ఆమె తండాకు మండలానికి గౌరవం తెచ్చింది రాజేశ్వరి విజయంపై ఆమె తల్లిదండ్రులు గురువులు మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు అభినంది అభినందించారు ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## పేటలో బిజెపి భారీ అర్ధనగ్న ర్యాలీ

**-ఆస్పత్రి ఏర్పాటుకు వారం రోజుల డెడ్ లైన్**
**- బిజెపి హెచ్చరిక**



నారాయణపేట టౌన్ నవంబర్ 11( వృదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు కనీస వైద్యం అందించేందుకు వారం రోజుల్లో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. ఆస్పత్రి చేయక పోవడాన్ని నిరసిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో అర్ధనగ్న నిరసన ప్రదర్శన భారీగా నిర్వహించారు. ఈ అర్ధనగ్న నిరసన ర్యాలీ పళ్ల హనుమాన్ దేవాలయం నుంచి శివాజీ నగర్ ,సరాఫ్ బజార్ ,సెంటర్ చౌక్ ,మీదుగా మెయిన్ రోడ్ ,విరసావర్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణస్వామి చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ఏర్పడి 7 సంవత్సరాలు గడిచిందని జిల్లా ఏర్పడితే అభివృద్ధి చెందుతుందని ఈ జిల్లా సాక్షాతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా కావడంతో ఎన్నో ఆశలు పెట్టుకుంటే ఈ ప్రభుత్వం అడియాశలు చేసిందని అన్నారు. అభివృద్ధి చేయకపోగా ఇక్కడ ఉన్న ఒక్కో అభివృద్ధి పథకాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ అభివృద్ధిని చోరీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రానికి మంజూరు అయిన గెస్ట్ హౌస్ ,అగ్రికల్చర్ కాలేజీని తరలించి వెనుక బడిన నారాయణపేట కు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. చివరకు ఏరియా ఆస్పత్రిని సైతం తరలించి జిల్లా కేంద్రంలో 70 వేల మందికి కనీస వైద్యం అందకుండా ప్రాణాలను తోడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో ఉన్న ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీ కి తరలించారని అన్నారు. జిల్లా ఏర్పడ్డాక ఏరియా ఆస్పత్రిని జనరల్ ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేశారని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీకి ఆస్పత్రిని అనుసంధానం చేయాలని చెబితే ఏకంగా ఆస్పత్రిని తరలించి ప్రజలు వైద్యం నోచుకోకుండా చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీఎం సొంత జిల్లాలో కనీసం ప్రథమ చికిత్సకు ప్రజలు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి తరలించి 6 నెలలు గడిచిందని అప్పటి నుంచి పట్టణ ప్రజలతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు కనీస వైద్యానికి నోచుకోక ఇప్పటి వరకు తమ దృష్టికి వచ్చిన 20 మంది సకాలంలో వైద్యం అందక మరణించారని తెలిపారు. ఆస్పత్రిని తరలించినప్పటి నుంచి బిజెపి అనేక ఉద్యమాలు చేపట్టిందని అయినా కాంగ్రెస్ ప్రభుత్వంలో స్పందన లేదని అన్నారు. బిజెపి ఉద్యమం చేసినప్పుడు మాజీ డిసిసి అధ్యక్షుడు ప్రెస్ మీట్ పెట్టి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో 8 కోట్లతో ఏరియా ఆస్పత్రి నిర్మిస్తామని అంతేకాకుండా ఎమ్మెల్యే చొరవతో మరో కోటి పెంచి నిర్మిస్తామని ప్రకటించారని ఇప్పటికీ ఒక్క అడుగు ముందుకు పడలేదని అన్నారు. ఇప్పటికే 20 మంది చనిపోయారని అక్కడ చ చ్చిన వారిని మాత్రం ఇక్కడ పోస్టు మార్టం కోసం పాత ఆస్పత్రికి తీసుకు వస్తున్నారని అన్నారు. ఈ ఆస్పత్రి పోస్టు మార్టం చేసేందుకే పనికి వస్తుందా .ఇంకెంత మంది చనిపోతే ఏరియా ఆస్పత్రి ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. కాగా పాలకులు ప్రైవేట్ ఆస్పత్రుల యజమానులు కుమ్మక్కు అయి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు నడిపిస్తున్నది ప్రభుత్వ డాక్టర్లే నని అందుకే ఆస్పత్రిని తరలించారని ఆరోపించారు. తక్షణమే ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఇది వరకు పాత బస్టాండ్ లో ఉన్న చిన్న పిల్లల ఆస్పత్రిలో వెంటనే ఏరియా ఆస్పత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో ఆస్పత్రిని ప్రారంభించాక పోతే బిజెపి ప్రజల వెంబడి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆస్పత్రిని ఏర్పాటు చేసే వరకు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు కెంచే శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్రాములు,పట్టణ బిజెపి అధ్యక్షుడు పి.వినోద్ కుమార్,మాజీ కౌన్సిలర్లు,వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలును మరింత వేగవంతం చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**-ఐనవోలు మండలం నందనంలోని మొక్కజొన్నల (మక్కల) కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



మక్కలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, నవంబర్ 11 (వృదయం జిల్లా ప్రతినిధి) :కొనుగోలు కేంద్రాలకు వచ్చిన మక్కల(మొక్కజొన్నల) కొనుగోళ్ల ప్రక్రియ ను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం నందనంలోని ఫార్మర్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ ( పిఎసిఎస్ )లో నిర్వహిస్తున్న మక్కల కొనుగోళ్ల ను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు ఎంతమంది రైతులు మక్కలను తీసుకువచ్చారని, ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ఇంకా ఎంత పంట ఉత్పత్తి రానుందని, అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం పరిశీలించి కొనుగోలు ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. కేంద్రంలోనికి రైతులు తీసుకువచ్చిన మక్కలను పరిశీలించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సొసైటీ ద్వారా వరి ధాన్యము కొనుగోలును ప్రారంభించాలన్నారు. మక్కల కొనుగోలు కేంద్రానికి మక్కలను తీసుకువచ్చే రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఇంకా మొక్కజొన్న పంటలు వేసుకున్న రైతులు ఆన్లైన్లో నమోదు చేసుకోనట్లయితే వెంటనే వారి వివరాలు నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారికి సూచించారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎఫ్ ఎస్ సీ ఎస్ మార్ట్ ను సందర్శించిన కలెక్టర్ ఐనవోలులోని నందనం ఫార్మర్స్ సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ రూరల్ మార్ట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సందర్శించారు. మార్ట్ ద్వారా ఏయే వస్తువుల విక్రయాల ను చేపడుతున్నారనే వివరాలను నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, మార్క్ ఫెడ్ డిఎం శ్యామ్, మండల వ్యవసాయ అధికారి సునీల్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## రైతులకు పారదర్శకంగా, సకాలంలో చెల్లింపులు చేయాలి

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



కల్వకుర్తి నవంబర్ 11 (వృదయం ప్రతినిధి) కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న సేకరణ కేంద్రంలో రైతుల నుండి సేకరించిన మొక్కజొన్న నిల్వల నాణ్యతను స్వయంగా పరిశీలించి, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా అనే అంశాన్ని పరిశీలించారు. తేమశాతం (moisture content) యంత్రం సహాయంతో పరీక్షించి, పంట నాణ్యతను అంచనా వేశారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం ప్రమాణాలు సరిగ్గా పాటించబడుతున్నాయా లేదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలను సమీప ప్రాంతాల్లో మరింత అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడా అన్ని వసతులను అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతులు మార్కెట్ యార్డుకు తెచ్చిన పంటను నిల్వ చేయడంలో లేదా తరలించడంలో సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, రవాణా వ్యవస్థ సజావుగా సాగేందుకు ట్రాక్టర్ల మరియు లారీలు అందుబాటును సమీక్షించాలని అధికారులు సూచించారు. పంట తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై సిబ్బంది స్పష్టమైన అవగాహనతో పని చేయాలని, రైతులకు తగిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం వేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన

## సంపాదకీయం

# కాప్-30 పయనం ఎటు?

గత దశాబ్ద కాలంగా పర్యావరణ పరిరక్షణ కోసం తక్షణ చర్యలు అవసరమని మాటలు మాత్రమే చెబుతూ అడుగు ముందుకు వేయని దేశాల వైఖరిలో ఈ సారైనా మార్పు వస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఐక్యరాజ్యసమితి 'ఆచరణ' (ఇంప్లిమెంటేషన్) సదస్సుగా తాజా సదస్సును పేర్కొంటుండటం 30వ కాప్ ప్రాధాన్యతను పెంచింది. అంతేకాదు. వాతావరణ చర్చల్లో అత్యంత కీలకంగా భావించే 1992 నాటి ఎర్త్ సమ్మిట్ ఒకప్పటి బ్రెజిల్ రాజధాని నగరమైన రియో డిజనీరోలో జరిగింది. ఆ సమావేశంలోనే ఫ్రేమ్‌వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్ (యుఎన్‌ఎఫ్‌సిసిసి) ఏర్పాటైంది. ఆ తరువాత బ్రెజిల్‌లో జరుగుతున్న వాతావరణ సదస్సు ఇదే కావడం గమనార్హం. అదికూడా భూగోళానికి ఊపరితిత్తులుగా భావించే అమెజాన్ అడవులకు అత్యంత సమీపంలోని బెలెం నగరంలో జరుగుతుండటం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. పెరుగుతున్న భూతాపం కారణంగా అమెజాన్ అడవులు పెద్దఎత్తున నష్టపోతున్న సంగతి తెలిసిందే. గత ఏడాది బాకులో జరిగిన 29వ వాతావరణ సదస్సు తీవ్ర నిరాశను మిగిల్చిన నేపథ్యంలో అమెజాన్ గేట్‌వే నగరమైన బెలెంలో తాజాగా జరుగుతున్న సమావేశంలో వివిధ దేశాలు కొంత మేరకు ఉదారంగా వ్యవహరించే అవకాశం ఉందన్న ఆశాభావం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వేత్తలలో వ్యక్తమవుతోంది. సమావేశాలు ముగిసి, తుది నిర్ణయాలు వెలువడితే కానీ ఈ ఆశలలో వాస్తవాలు ఎంతో తేలవు! బాకులో అంగీకరించబడిన వాతావరణ ఆర్థిక లక్ష్యాన్ని (క్లైమేట్ ఫైనాన్స్) ఆచరణలోకి తీసుకరావడంతో పాటు అభివృద్ధి చెందుతున్న దేశాలు డిమాండ్ చేసిన మొత్తాన్ని సాధించడం ఈ సదస్సు ముందు ఉన్న ప్రధాన కర్తవ్యం. ప్రారంభం కాకముందు కాప్ 30కి ప్రాముఖ్యత లభించడానికి మరో కారణం కూడా ఉంది. ఈ సదస్సులో ప్రతి సభ్య దేశం తన కొత్త వాతావరణ లక్ష్యాలను (నేషనల్లీ డిటర్‌మైన్డ్ కంట్రిబ్యూషన్స్-ఎన్‌డిసి) ప్రకటించనుంది. 2026వ సంవత్సరం నుండి 2035 సంవత్సరంలోగా ఆ లక్ష్యాలను సాధించడానికి ఆ దేశాలు ఈ సదస్సులో ప్రతిన పూనుతాయి. యుఎన్‌ఎఫ్‌సిసి ఇప్పటికే విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం 65 దేశాలు ఇప్పటికే కొత్త ఎన్‌డిసిలను ప్రకటించాయి, వీటిలో 13 అభివృద్ధి చెందిన దేశాలు, 52 అభివృద్ధి చెందుతున్న దేశాలు ఉన్నట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు. 2019 నాటి స్థాయిలో పోలిస్తే బేషరతు చర్యల ద్వారా 17శాతానికి, షరతులతో కూడిన లక్ష్యాలను కూడా చేరిస్తే 24 శాతానికి కాలుష్య కారక ఉద్గారాలను తగ్గిస్తామని వివిధ దేశాలు పేర్కొన్నాయి. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అభివృద్ధి చెందిన దేశాలు దేశీయ ఉద్గార తగ్గింపులు, ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు గురించి మాట్లాడుతుండగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక సహాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలనుండి ఆర్థిక సాయం లేకండా తాము ఏమీ చేయలేమని ఆ దేశాలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్‌డిసిలు ప్రకటించిన అభివృద్ధి చెందుతున్న దేశాలు అందజేసిన నివేదికల ప్రకారం కొత్త వాతావరణ లక్ష్యాలను సాధించడానికి 1.2 ట్రిలియన్ డాలర్లు (సుమారు 100 లక్షల కోట్ల రూపాయలు) అవసరమవుతాయని, ఆ మొత్తాన్ని అభివృద్ధి చెందిన దేశాలు అందించాలని కోరాయి. వీటిలో 20 దేశాలు వాతావరణ విపత్తుల నుండి రక్షణ చర్యల కోసం 533 బిలియన్ డాలర్లు అవసరమౌతాయని అంచనా వేశాయి. కాప్ 28 (దుబాయ్)లో స్వీకరించిన లక్ష్యాల ప్రకారం 2030 నాటికి పునరుత్పాదక శక్తి సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచాలి, బొగ్గు వినియోగాన్ని తగ్గించాలి, మీథేన్ ఉద్గారాలను నియంత్రించాలి అని నిర్ణయించారు. కానీ, ఆచరణ మాత్రం చాలా నెమ్మదిగా ఉంది. 2030 నాటికి 11,583 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా ప్రస్తుతమున్న పద్ధతుల్లో సాగితే కేవలం 9,530 గిగావాట్లను మాత్రమే అందుకోగలమని అంచనా వేస్తున్నారు. కొంత మేరకు బొగ్గు వినియోగాన్ని తగ్గించినా, అది చాలదు. మీథేన్ ఉద్గారాలు 2010 -2024 మధ్య పెరుగుతూనే ఉన్నాయి. రోడ్డు రవాణా ఉద్గారాలు తగ్గినా కొంత తగ్గినా ఇంకా చాలా సాధించాల్సిఉంది. వాతావరణ లక్ష్యాలను సాధించడంలో నిధుల పాత్రే కీలకంగా మారుతోంది. గత ఏడాది బాకులో జరిగిన కాప్29లో నిధుల సమీకరణకు తీసుకున్న నిర్ణయాల కొనసాగింపుగా బ్రెజిల్ అధ్యక్షతన 'బాకు టు బెలెం' రోడ్‌మ్యాప్‌ను రూపొందించారు. బాకు సదస్సులో సంవత్సరానికి కేవలం 300 బిలియన్ డాలర్ల ఆర్థికసాయం చేయడానికి మాత్రమే అభివృద్ధి చెందిన దేశాలు అంగీకరించాయి. 2035 నాటికి ఈ మొత్తాన్ని ఏడాదికి 1.3 ట్రిలియన్ డాలర్లకు పెంచడాన్ని లక్ష్యంగా రోడ్‌మ్యాప్‌లో పేర్కొన్నారు. ప్రణాళికలో ఈ బాధ్యతను ప్రభుత్వ రంగం నుండి ప్రైవేటు రంగానికి, గ్లోబల్ సౌత్ దేశాలపైకి నెట్టివేయడానికి ప్రయత్నం చేశారన్న విమర్శలు వస్తున్నాయి. దీనిపై కాప్-30లో వివిధ దేశాలు ఎలా స్పందించనున్నాయో చూడాల్సిఉంది. ఇదే తరహాలో ఉష్ణమండల అడవులకు శాశ్వత సౌకర్యం (ట్రాఫికల ఫారెస్ట్ ఫరెవర్ పెసిలిటి -టిఎఫ్‌ఎఫ్‌ఎఫ్) పేరిట బ్రెజిల్ చేసిన ప్రతిపాదన కూడా వివాదాస్పదంగా మారింది. 125 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణ లక్ష్యంగా చేసిన ఈ ప్రతిపాదన సారాంశం అడవులను, ఆదివాసీలను కార్పొరేట్లకు అప్పగించడమే కావడం ఆ వివాదానికి కారణం. ఇంధన రంగంలో 'మార్పు మాత్రమే' (జస్ట్ ట్రాన్సిషన్) అంటూ అభివృద్ధి చెందుతున్న దేశాలు చేస్తున్న ప్రచారంపై కాప్30లో విస్తృత చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. మార్పు అవసరమే కానీ, అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు. ఆ దేశాల్లోని ప్రజలకు అన్యాయం జరగకుండా చూడాలన్న వాదన గట్టిగా వినపడుతోంది. వాణిజ్య చర్యల పేరిట అమెరికాతో పాటు పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు చేపడుతున్న చర్యలను జి-77 దేశాలతో పాటు చైనా తీవ్రంగా ప్రశ్నిస్తోంది. 'మార్పు మాత్రమే కానీ, అది న్యాయంగా ఉండాలి' అని ఈ దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. అందువల్ల 'మార్పు మాత్రమే' అని కాకుండా 'న్యాయమైన మార్పు'గా అజెండాలో చేర్చాలని ఆ దేశాలు కోరుతున్నాయి. రక్షణ చర్యలకు సంబంధించిన జాతీయ ప్రణాళికలను (నేషనల్ అడాప్షన్ ప్లాన్స్)ను ఇప్పటి వరకు 67 దేశాలు అందచేశాయి. మన దేశం కూడా ఈ జాబితాలో ఉంది. అయితే, రక్షణ చర్యలకు కేటాయించే నిధులను రెండింతలు పెంచాలంటూ కాప్ 26లో తీసుకున్న నిర్ణయం ఇంకా అమలులోకి రాలేదు. లాస్ అండ్ డ్యామేజి ఫండ్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినా, అందుబాటులో ఉన్న నిధులు చాలా తక్కువ. అందువల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు 2030 నాటికి అడాప్షన్ ఫైనాన్స్‌ను 30 శాతానికి పెంచాలని కోరుతున్నాయి. అదే విధంగా, ప్యారిస్ ఒప్పందంలో ఆర్థిక సహాయానికి సంబంధించిన 2.1 ఆర్టికల్ గడువు ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగిసింది. దీంతో ఆ మేరకు నిధుల ప్రవాహం ఆగిపోయే ప్రమాదం ఉంది. దానిని పొడిగించాలని అభివృద్ధి చెందుతున్న దేశాలు కోరుతున్నాయి. అదేవిధంగా ఆర్టికల్ 9.1లో వాతావరణ మార్పుల కారణంగా సంభవించే విపత్తుల నుండి రక్షణ, సహాయ చర్యలకోసం అభివృద్ధి చెందిన దేశాలు ఇచ్చే నిధులను ప్రత్యేక సాయంగా చూడాలని, ఆ దేశాల బాధ్యతగా దీనిని గుర్తించాలని లైక్ మైండెడ్ డెవలపింగ్ కంట్రీస్ (ఎల్‌ఎండిసి) కాప్ 29లో వాదించాయి.

# స్వార్థమే పరమార్థం
# కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం




కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. “రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, జాతీయ అంతర్జా తీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో నవంబర్ 12ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కుంటారు. భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరి ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయ నడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుక రించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్ లోనో, మొబైల్ లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టి ల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలక రించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా 57 వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని నవంబరు 12 ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు.

# ప్రజల గుండె చప్పుడైన కవి

బడికి వెళ్లి ఆయన అక్షరాలు చదవలేదు.. కానీ సమాజాన్ని ఆయన తన అంతర్ హృదయంతో చూశారు. సమాజంలో జరుగుతున్న ప్రజల వ్యథలు, పోరాటాలను కళ్లతో చూసి.. ఆ బాధలే ఆయనను ప్రజల పక్షాన ప్రజా గొంతుకగా నిలబడేలా చేసింది. చిన్నతనం నుంచే అనాథగా బతికిన ఆయన గుండెకు తాకిన గాయాలు ఎన్ని ఉంటాయో.. గొడ్ల కాపరిగా పనిచేస్తూ ప్రకృతి.. మూగజీవాలతోనూ మమేకం అయ్యారు. ప్రకృతి ఎదుర్కొనే ముప్పును సైతం పదాల అల్లికతో జత కట్టి పాటలు, పద్యాలు పాడుకున్నాడు. సమాజంలో భిన్నమైన సమస్యలతో సతమతమవుతున్న ప్రజల బతుకులను చూశాడు. కన్న తల్లిదండ్రులను పట్టించుకోకుండా.. మానవ సంబంధాలకు కనీస విలువనివ్వని సమాజాన్ని కళ్లారా చూశారు. ఆయన కళ్లతో చూసిందే.. పదాల అల్లికతో గేయంగా మారి ఆ గాయాన్ని మాన్పింది. అణచివేతల మీద ఆయన పాట ఉక్కు పిడి కిళ్లుగా మారాయి. అన్యాయంపై గళమెత్తే జన గర్జన అయింది. అందుకే అందెశ్రీ ఉద్యమ జన జాతర. తెలంగాణ మలి విడత ఉద్యమం ఉధృతంగా మారిన సమయంలో అందెశ్రీ పాటలు ప్రజల్లో గొప్ప పోరాట పటిమను చూపాయి. జన జాతరలో మన గీతం జయకే తనమై ఎగరాలి.. జంజవారుతా జన నినాదమై సాగాలి.. అంటూ మలి విడత ఉద్యమంలో ఆయన కవిత్వాలు లక్షలాది మందిని కదిలించాయి. చిన్న తనంలోనే కష్టాలు చూసిన అందెశ్రీ ప్రజల బతుకుల్లో గుణాత్మక మార్పు, సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో రచనలు చేశారు. రవి చేరని చోటు ఉంటుంది.. కానీ కవి చేరని చోటు ఉండదు అన్నట్లుగా ఆయన కవిత్వం, పాటల రూపంలో ప్రతీ గుండెను తాకారు. ఆవేదనల గుండెలకు బలయ్యారు. అణచివేతపై తిరుగుబాటు గళం అయ్యారు. పోరాట పిడికిళ్లకు పదునైన గీతంగా మారాడు అందెశ్రీ. సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. అనాథగా పెరిగిన అందెశ్రీ చిన్నతనంలోనే కష్టాలు వెంటాడాయి. తన కష్టాలను ప్రజల్లో, సమాజంలో చూసిన ఆయన తన పల్లెతో, ప్రకృతితో, మనుషుల హృదయాలతో మమేకం అయ్యారు. పల్లె జీవన బతుకులు తెలిసిన వ్యక్తిగా పల్లె నీకు వందనాలమ్మో.. తల్లీ నీకు వందనాలమ్మో.. అంటూ పల్లెను తల్లితో పోల్చి బతుకు విలువను నేర్పిన పల్లెలపై మమకారాన్ని చాటారు. కొమ్మ చెక్కితే బొమ్మరా.. కొలిసి మొక్కితే అమ్మరా మాయమైపోతున్నాడమ్మా మని షన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అంటూ సమాజంలో మంట కలుస్తున్న మానవ సంబంధాలపై రాసిన పాటలన్నీ ఆయన గుండెల నుంచి సమాజం కోసం ఉప్పొంగిన గొప్ప అక్షరాలు.. తెలంగాణ మలి విడత ఉద్యమం ఉధృతంగా మారిన తరుణంలో ఆ గేయం ఓ పోరాట తిలకంగా నిలిచింది. జనజాతరలో మనగీతం జయకేతనమై ఎగరాలి.. ఒకటే జననం.. ఓహో ఒకటే జననం.. జీవితమంతా జనమే మననం.. కష్టనష్టాలు ఎన్ని ఎదురైనా కార్యదీక్షలో తెలంగాణ అంటూ ఉప్పొంగిన గేయం తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాకారానికి ఎంతో భూమిక పోషించింది. అనేక రచనలు, కవిత్వాలతో ఆయన ఎంతోమంది సాహిత్య కారులకు, ప్రజా పోరాటాలకు ఓ చైతన్య గొంతుకగా నిలిచారు. ఆయన చేసిన అనేక రచనలకు కేయూ గౌరవ డాక్టరేట్‌ను సైతం ప్రదానం చేసింది. ఆయన పాటలు నంది అవార్డుతో పాటు ఎన్నో అవార్డులు గెలుచుకుని ఎంతోమంది ప్రజల గుండెలను గెలుచుకున్నారు. తెలంగాణ మలివిడత ఉద్యమంలో ధూంధాంకు ఉన్న సాంస్కృతిక ఉద్యమ పాత్ర గొప్పది. ఆ సమయంలో నాటి ఉమ్మడి పది జిల్లాలో తెలంగాణ ధూంధాం వేదికల మీద అందెశ్రీ పాటలు తెలంగాణ పల్లె బతుకులను కళ్లకు కట్టేలా చూపాయి. చూడ చక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి.. నవ్వుల్లో నాగమల్లి నా ఊరు పాలవెల్లి.. మళ్లీ జనమా ఉంటే సూరమ్మో.. మళ్లీ నీ కడుపున పుడతామమ్మో అంటూ తెలంగాణ పల్లె ఆత్మీయతను గొప్పగా ప్రదర్శించారు. సమాజం హితం కోసం అనేక రచనలు చేసి సాహితీ శిఖరంగా ఎదిగిన ఆయన నేడు తెలంగాణ గీతంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవనున్నారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాట నేడు రాష్ట్రగీతంగా మారింది. సాహితీ లోకానికి, అటు గుణాత్మక సమాజం కోసం పరితపించిన అందెశ్రీ అకాల మృతి తీరని లోటు. అయినప్పటికీ ఆయన తెలంగాణ రాష్ట్ర గీతంగా ఎప్పటికీ ప్రజల గుండెల్లో తెలంగాణ ఉద్యమంలో జన జాతరను కదిలించిన సాహితీ శిఖరంగా కొలువై ఉంటాడు..

# న్యుమోనియా ప్రాణాంతకం..

2021లో న్యుమోనియా అంటువ్యాధితో 2.2 మిలియన్లు మరణించగా అందులో 5.02 లక్షల మంది పిల్లలు ఉన్నారు. ఐదేళ్ల లోపు వయసున్న పిల్లల అధిక మరణాలకు కారణమైన వ్యాధి న్యుమోనియా. కోవిడ్-19 కారణంతో మరో 10 మిలియన్లు కూడా అదనంగా మరణించినట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. అధిక ప్రాణాలను గైకొంటున్న వ్యాధుల్లో న్యుమోనియా ప్రధానమైనదని తేలింది. వాతావరణ ప్రతికూల మార్పులు, గాలి కాలుష్యం కోరలు చాచడంతో శ్వాస వ్యవస్థ, ఊపిరితిత్తుల సమస్యలు ఉత్పన్నం కావడం, న్యుమోనియా మహా విపత్తు వస్తుందనే భయం కూడా ఉందని, మిలియన్ల జనులు న్యుమోనియా సోకే ప్రమాదపు అంచున ఉన్నారని వైద్యులు అంచనా వేస్తున్నారు. న్యుమోనియా వ్యాధి ఐదేండ్ల లోపు పిల్లలకు, వృద్ధులకు వస్తుంది. టీకాలు వేయించుకోని వారు, పోషకాహారలోపాలు, ఇంట్లో వంట చెరుకు వాడే వారు, కలుషిత గాలి పీల్చే పెద్దలు, పొర త్రాగే దురలవాటు ఉన్న వారు అధికంగా న్యుమోనియా బారిన పడే ప్రమాదం ఉంటుంది. న్యుమోనియా వ్యాధి తీవ్రత, ప్రమాదాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం 2009 నుంచి ప్రతి ఏట 12 నవంబర్ రోజున “ప్రపంచ న్యుమోనియా దినం” పాటిస్తూ ఆ వ్యాప్తి పట్ల కనీస అవగాహన కల్పించడం జరుగుతోంది. బ్యాక్టీరియా, వైరస్ లేదా ఫంగీ సంక్రమణ కారణంగా తాపజనక శ్వాస రుగ్మత (ఇన్‌ఫ్లమేటరీ రెస్పిరేటరీ డిసార్డర్) లేదా న్యుమోనియా వ్యాధి అంటుకుంటుంది. ఈ సూక్ష్మజీవులు ఊపిరితిత్తుల్లో చేరి “ఎల్వియోలి” అనే భాగంపై ప్రభావాన్ని చూపి న్యుమోనియాకు దారి తీస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తుల్లో నీరు చేరి శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. బలహీన వ్యాధినిరోధకశక్తి కలిగిన పిల్లలు, వృద్ధులకు న్యుమోనియా సోకి ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. ప్రపంచ న్యుమోనియా దినం -2025 ఇతివృత్తంగా “పిల్లల మనుగడ (చైల్డ్ సర్వైవల్)” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. న్యుమోనియా నివారించదగిన అంటువ్యాధి. వ్యాధిగ్రస్థులు తుమ్మడం, దగ్గడం, ముక్కు చీదడం లాంటి సందర్భాల్లో మరొకరికి సంక్రమిస్తుందని తెలుసుకోవాలి. పిల్లల్లో బ్యాక్టీరియా కారణ స్ట్రెప్టోకోకల్ న్యుమోనియా అతి ప్రధానమైనది. దాని తర్వాత హిమోఫిలస్ ఇన్‌ఫ్లుయెంజా రెండవ ప్రధానమైనది. న్యుమోనియాలో రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ వ్యాధి వైరస్ వర్గంలో ముఖ్యమైనది. న్యుమోనియా వ్యాధికి చికిత్స కూడా అందుబాటులో ఉన్నది. ప్రపంచ న్యుమోనియా దినం వేదికగా ప్రభుత్వాలు, వైద్య ఆరోగ్య శాఖ, ఎన్‌జిఓలు, ఇతర సంస్థలు కలిసి న్యుమోనియా పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, రోగగ్రస్థులకప చికిత్సా పద్ధతులు వివరించడం మంచి ఫలితాలను ఇస్తాయి. న్యుమోనియాను తొలిదశలో గుర్తించడం, చికిత్స తీసుకోవడం, నివారణ మార్గాలను తెలుసుకోవడం లాంటి అంశాలను గుర్తుంచుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ప్రతి ఏట 14 లక్షల పిల్లలు న్యుమోనియా సోకి చనిపోవడం, పిల్లల మరణాల్లో 18 శాతం వరకు న్యుమోనియా కారణం కావడం గమనార్హం. యూనిసెఫ్ వివరాల ప్రకారం ప్రతి 39 సెకన్లకు ఒక పిల్లవాడు న్యుమోనియాతో మరణిస్తున్నాడు. వృద్ధుల్లో న్యుమోకోకల్ న్యుమోనియా అధికంగా సోకుతుంది. న్యుమోసిస్టిక్ జిరోవెస్సీ వ్యాధి ఫంగస్ సోకడంతో వస్తుంది. గాలి కాలుష్యం, స్మోకింగ్ వల్ల 16 లక్షల వృద్ధులు మరణిస్తున్నారు. డబ్ల్యూహెచ్ఓ, యూనిసెఫ్‌లు సంయుక్తంగా న్యుమోనియా, డయేరియా వ్యాధుల కట్టడికి గ్లోబల్ ఆక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు. ఐదేళ్ల లోపు పిల్లలు, 65 ఏండ్లు దాటిన వృద్ధులు, దీర్ఘకాలిక




అనారోగ్యాలతో బాధపడుతున్న రోగులు, పర్యావరణ కాలుష్య ప్రాంతాల్లో నివసిస్తున్న జనులు, హెచ్ఐవి/క్యాన్సర్ లాంటివి సోకిన వ్యాధిగ్రస్థులు న్యుమోనియా ప్రమాదంలో పడే అవకాశాలే ఎక్కువ. టీకాలు వేయించడం, పోషకాహారం అందిచడం, గాలి కాలుష్యాన్ని తగ్గించడం వల్ల న్యుమోనియా వ్యాధి తీవ్రత తగ్గుతుంది. యాంటీబ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ ఔషధాలతో న్యుమోనియా కట్టడి జరుగుతుంది. భౌతిక దూరాలు పాటించడం, మాస్కులు ధరించడం, పబ్లిక్ ప్రదేశాల్లో ఉమ్మి వేయకుండా ఉండడం, దగ్గినపుడు లేదా తుమ్మినపుడు కండువా కప్పుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, నదుల్ని కలుషితం కాకుండా చూసుకోవడం లాంటి పలు దాగ్రత్తలు న్యుమోనియా కేసులను తగ్గిస్తాయి. పిల్లలకు, పెద్దలకు అతి ప్రమాదకరమైన అంటు వ్యాధిగా నిలిచిన న్యుమోనియా పట్ల సరైన అవగాహన పెంచుకొని అలాంటి ప్రాణాంతక రుగ్మతకు చరమగీతం పాడదాం, న్యుమోనియా కానరాని భారతాన్ని నిర్మించుకుందాం.

# కర్మయోగి మదన్‌మోహన్ మాలవ్య

భారత దేశ వాసులచే -మహాత్ముని'గా గౌరవించ బడిన మహా మనీషి జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. అలాంటి గాంధీ చేతే -మహామాన-బిరుదు పొందిన నేత పండిట్ మదన్ మోహన్ మాలవ్య. మదన్ మోహన్ మాలవ్య (1861-1946) భారతీయ విద్యావేత్త, రాజకీయ వేత్త. భారతీయ స్వాతంత్ర్యో ద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. ఆయన “పండిట్ మదన్ మోహన్ మాలవీయ” గా కూడా సుపరిచితుడు. ఆయన “మహాత్మా” గా కూడా గౌవరింప బడ్డాడు. మాలవ్య1915 లో బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం వ్యవస్థాపకుడు. వారణాసిలో ఈ విశ్వ విద్యాలయాన్ని స్థాపించాడు. భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షునిగా నాలుగు సార్లు పనిచేశాడు. 1861, డిసెంబర్ 25 తేదిన అలహాబాదులో మూనాదేవి, బ్రిజ్‌నాథ్ దంపతులకు జన్మించిన మదన్ మోహన్ మాలవ్య పూర్వీకులు మధ్యప్రదేశ్ లోని మాల్వా ప్రాంతం నుండి వలస వచ్చారట. అందుకే ఆయన ఇంటి పేరు కూడా మాలవ్యగా సార్థక మైంది. ఆయన అసలు ఇంటి పేరు చతుర్వేది. మాలవ్యాలు బెనార్స్ లోని అగర్వాల్ వర్తకులకు ఇంటి పురోహితులుగా ఉన్నారు. ఆయన తండ్రి సంస్కృత గ్రంథములను అభ్యసించేవాడు. ఆయన శ్రీమద్భాగవతమును చెప్పి ధనం సంపాదించే వాడు. మాలవ్య సంప్రదాయకంగా రెండు సంస్కృత పాఠశాలలో విద్యాభ్యాసం చేశాడు. ఆ తరువాత ఆయన ఆంగ్ల పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. పాఠశాల రోజుల నుండే మకరంద్ అనే కలం పేరుతో కవిత్వం రాయడం ప్రారంభించాడు మాలవ్య. 1879 లో ముయిర్ సెంట్రల్ కాలేజీ నుండి మెట్రి క్యులేషన్ పూర్తి చేశాడు. ఆ కళాశాల ప్రస్తుతం అలహాబాదు విశ్వ విద్యాలయంగా ప్రసిద్ధి చెందినది. మాలవ్యా కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి.ఎ. లో పట్టభద్రులైనాడు. సంస్కృతం లో ఎం.ఎ చేయాలనుకున్నప్పటికీ ఆయన కుటుంబ పరిస్థితులు సహకరించలేదు. తర్వాత ఉపాధ్యాయునిగా తన జీవితాన్ని మొదలు పెట్టాడు. అంతకు ముందే ఆయన 'ది ఇండియన్ ఒపీనియన్' అనే పత్రికకు సబ్ ఎడిటర్‌గా పని చేశాడు. అలాగే న్యాయ శాస్త్రంలో కూడా పట్టా పొందాడు. 1907లో మాలవ్య స్వయంగా 'అభ్యుదయ' అనే వార్తాపత్రిక ప్రారంభించాడు. 1909 లో అలహాబాదు నుండి వెలువడు తున్న ఆంగ్ల పత్రిక లీడర్ పత్రికను స్థాపించాడు. ఆయన 1924 నుండి 1946 వరకు హిందూస్థాన్ టైమ్స్‌కు చైర్మన్ గా ఉన్నాడు. ఆయన సేవలు 1936 లో హిందీ ఎడిషన్ ప్రారంభానికి ఉపయోగపడ్డాయి. 1908లో బ్రిటీష్ ప్రభుత్వం పత్రికలపై ఆంక్షలు విధించి నప్పుడు.. వాటికి వ్యతిరేకంగా అలహాబాద్‌లో అఖిల భారత కాన్ఫరెన్సును నిర్వహించాడు. 1922లో హిందు మహాసభ అధ్యక్షుడుగా పనిచేశాడు. “సత్యమేవ జయతే” అనే నినాదాన్ని తొలినాళ్లలో ప్రాచుర్యం లోకి తీసుకొచ్చింది మాలవ్యనే. మాలవ్య భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షునిగా నాలుగు సార్లు (1909, 1913,1919,1932) పని చేశాడు.ఆయన 1934లో కాంగ్రెస్ ను విడిచి పెట్టాడు. హిందూ మహాసభలో ముఖ్యమైన నాయకునిగా కూడా ఉన్నాడు.

# సర్పంచ్ తండాలో పశు వైద్య శిబిరం తనిఖీ



పెద్దవంగర, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని సర్పంచ్ తండాలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని జిల్లా పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల పశు వైద్యాధికారి రాజశేఖర్ తో కలిసి మాట్లాడారు. పాడి రైతులు పశు సంపదపై దృష్టిసారించి, ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. పశు సంపద మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకవంటిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకా కార్యక్రమాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 14 వరకు గాలికుంటు వ్యాధికి టీకాలు వేస్తారని, తప్పనిసరిగా పశువులకు టీకాలు వేయించాలన్నారు. పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా, ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశుపాకల పరిశుభ్రత, దూడలలో నట్టల నివారణ వంటి విషయాలపై పశు పోషకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సంధ్య, అనిల్, హాసన్, పాడి రైతులు నెహ్రూ నాయక్, దేవా, బోజ్య, సోమాని, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనారిటీ గురుకుల సి ఓ ఈ ల ప్రిన్సిపల్ కు ఉత్తమ అవార్డు

– తెలంగాణ మైనారిటీ గురుకుల బార్కాస్ బాలురు వన్ సిఓఐ ప్రిన్సిపల్ షఫియా బేగం

– తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ సాహెబ్ చేతుల మీదగా అవార్డు ప్రధానం



హైదరాబాద్, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):భారతీయ ప్రథమ విద్యశాఖ మాత్యులు అబుల్ కలాం ఆజాద్ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం రవీంద్రభారతిలో ఆయన చిత్రపటానికి పూలవమాలలు వేసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ శాఖ మాత్యులు మొహమ్మద్ అజారుద్దీన్ సాహెబ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మైనారిటీ గురుకుల బార్కాస్ బాలుర వన్ కళాశాల( సి ఓ ఈ) ల ప్రిన్సిపల్ సఫియా బేగంకు మంత్రివర్యులు మొహమ్మద్ అజారుద్దీన్ సాహెబ్ చేతుల మీదుగా మెమెంటో , ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. మైనారిటీ గురుకుల విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, ఐఐటి, నీట్ తదితర కోర్సులకు సంబంధించిన శిక్షణలో ఉత్తమ ఫలితాలు అందించినందుకుగాను ప్రిన్సిపల్ సఫియా బేగంకు ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మైనార్టీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి. షఫీ ఉల్లా మాట్లాడుతూ అన్ని సిఓఈలకు ఇన్చార్జిగా సఫియా బేగంను నియమించడం జరిగిందని తెలిపారు. తదనంతరం ప్రిన్సిపల్ సఫియా బేగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ శాఖ మాత్యులు మొహమ్మద్ అజారుద్దీన్ సాహెబ్, తెలంగాణ గురుకుల మైనార్టీ సొసైటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఫైమ్ ఖురేషి, తెలంగాణ మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్ , గురుకుల కార్యదర్శి బి. షఫీ ఉల్లా కు కృతజ్ఞతలు తెలిపారు.


# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా అబుల్ కలాం జయంతి వేడుకలు



నారాయణపేట నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ ప్రిన్సిపాల్,జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హెచ్. సుదర్శన్ రావు అధ్యక్షత వహించారు. సందర్భంగా విద్యార్థులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలపై ప్రసంగాలు, కవితలు, వ్యాసాలు అందించారు. మౌలానా ఆజాద్ దేశం మొదటి విద్యా మంత్రి మాత్రమే కాకుండా గొప్ప తత్త్వవేత్త, రచయిత, జ్ఞానసాధకుడు, నిజమైన దేశభక్తుడు అని కొనియాడారు. హెచ్. సుదర్శన్ రావు మాట్లాడుతూ మౌలానా ఆజాద్ ఆలోచనలు ఇవాల్టికీ మనకు దీపస్తంభంలా మార్గదర్శనం చేస్తున్నాయని పేర్కొన్నారు. యువత తమ విజయానికి, దేశ ప్రగతికి విద్యనే ఆధారంగా తీసుకోవాలని సూచించారు. విద్య అనేది కేవలం వ్యక్తిగత అవసరం మాత్రమే కాకుండా జాతీయ కర్తవ్యమని అన్నారు. అంతకుముందు విద్యార్థుల కోసం రాతపరీక్షా పోటీ నిర్వహించగా, అందులో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

# పాఠశాలలను శుభ్రంగాసురక్షితంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత







గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి)మంగళవారం జిల్లా కేంద్రంలోని వజ్ర ఫంక్షన్ హాల్లో డిఆర్డిఏ యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిశోర బాలికల సమస్యలు పాఠశాలలలో వాష్ నీరు, పారిశుధ్యం పరిశుభ్రత అంశాలపై అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలను శుభ్రంగా, సురక్షితంగా, బాలికలకు అనుకూలంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పేర్కొన్నారు యూనిసెఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 94 పాఠశాలల వాష్ సర్వే నివేదికను విడుదల చేశారు. నరసింహారెడ్డి సర్వే వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. నర్సింగరావు మాట్లాడుతూ, బాలికల విద్యా ప్రగతి కోసం పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, శౌచాలయాల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు.బాలికల కోసం ప్రత్యేక శౌచాలయాలు మరియు హైజిన్ సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.ప్రతి పాఠశాలలో హైజిన్పై విద్యార్థులలో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఎంఈఓలు మరియు ప్రధానోపాధ్యాయులు నెలనెలా పాఠశాల పరిశుభ్రత, నీటి వనరుల పరిస్థితిపై సమీక్ష చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ నేషనల్ ఆఫీసర్ మురళీకృష్ణ , ప్రతినిధులు ఏ. వెంకటేష్,మేరీ జోన్స్,అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్,జిల్లా విద్యా అధికారి విజయలక్ష్మి,మిషన్ భగీరథ ఈ.ఈ శ్రీధర్ రెడ్డి,జిల్లా ఆసుపత్రి నుండి డాక్టర్ ప్రసన్న,ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ,నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. మొదటి అంతస్తు ఆవరణలో నీరు నిల్వకుండా చేపడుతున్న పనులు పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఆటోమొబైల్ షోరూంల నూతన కార్యవర్గం ఎన్నిక





జన్నారం, నవంబర్ 11(వుదయం విలేఖరి) జన్నారం ఆటోమొబైల్ షోరూమ్ ల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మంగళవారం రోజున ఆటోమొబైల్ షోరూంలో యజమానులు సమావేశం ఏర్పారుచుకున్నారు.ఈ సమావేశంలో నూతన అధ్యక్షుని గా గొట్ల గోపాల్, ఉపాధ్యక్షుడిగా నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు,కోశాధికారిగా హరికృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యజమానులు శంకర్, లక్ష్మణ్, రంజిత్, సతీష్, బాబా తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి తీరని లోటు



జన్నారం, నవంబర్ 11(వుదయం విలేకరి) అందెశ్రీ మృతి తీరని లోటని పలు సంఘాల నాయకులు అన్నారు.ఆయన మృతికి సంతాపంగా మంగళవారం రోజున వారు పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యుదయ రచయిత అందే శ్రీ అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందెశ్రీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు బోట్ల భాగ్యారావు, రత్నం లక్ష్మణ్, యాతం నాగేష్, దుర్గం అమృతరావ్, దుర్గం దేవయ్య, రాథోడ్ ప్రకాష్, ముల్కల్ల ప్రభాకర్, రత్నం మాణిక్యం,బొర్రకుంట రాజు వెంకటే, అక్క వత్తుల దేవయ్య పాల్గొన్నారు.

# మరణించిన తోకల లక్ష్మికి పూలమాలవేసి నివాళులర్పించిన టిఆర్ఎస్ కార్యకర్తలు



ధర్మసాగర్, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) ధర్మసాగర్ చెందిన తోకల లక్ష్మీ ( బి ఆర్ఎస్ )పార్టీ మాజీ మండల అధ్యక్షురాలు మరణించగా పూల దండ వేసి సంతాపం తెలిపిన ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ నాయకులు కర్రె సోమిరెడ్డి బొడ్డు, ప్రభుదాస్, జుబేదా లాల్, బొడ్డు ప్రతాప్, శాతవేణి రమేష్ , చాడ కుమార్ ,మెరుగు రాజిరెడ్డి, బొడ్డు బాలు, బైర మధుకర్, బెల్లం ప్రేమ్ కుమార్, కళ్లెపు రాజమణి , సురుగురి కవిత తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాల భక్త పోటీలలో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపిక

-రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.





ఖానాపురం, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):మండలంలోని బుధరావుపేట గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని జీ శివాని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో గెలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హై స్కూల్ హెచ్ఎం సయ్యద్ ఆరిఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా హెచ్ ఏం మాట్లాడుతూ తెలంగాణ స్కిల్స్ అకాడమిక్ ట్రైనింగ్ అండ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన పోటీలో ఈనెల 7న మండల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ప్రథమ స్థానంలో గెలుపొంది జిల్లా స్థాయికి ఎంపిక కాగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ ఎం తెలిపారు. గెలుపొందిన విద్యార్థినిని, గైడ్ టీచర్ని హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# సాంస్కృతిక కార్యక్ర మాలను ప్రారంభించిన గట్టు ధనలక్ష్మీ కృష్ణమూర్తి





గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల నియోజకవర్గం గట్టు మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మాత అంబా భవానీ జాతరలో సాంస్కృ తిక కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గట్టు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు పలుకల కోళ్ళు ఆటలు నిర్వహించారు వివిధ గ్రామల నుంచి వచ్చిన ప్రజలు సాంస్కృతిక కార్యక్రమాలను చూసి అందించారు.గట్టు గ్రామ తాజా మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువత చదువుతో పాటు ఆట పాటలు వ్యాపార రంగాలలో రాణించాలి అన్ని రంగాల్లో కూడా రాణించాలి అప్పుడే గట్టు మండలం, గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు

# లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కులు పంపిణీ



మరికల్ నవంబర్ 11 ( వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్ర పరిధిలోని కన్మనూర్ ఎక్లాస్పూర్ జిన్నారం బుడ్డగాని తాండ గ్రామాలలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మరికల్ తహసిల్దార్ రామకోటి లబ్ధిదారులకు అందరూ వచ్చి చెక్కులు తీసుకొని వెళ్లాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో గిడ్డవరి సుధాకర్ రెడ్డికాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి నర్వ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ శేఖర్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు విజయరెడ్డి హరీష్ కుమార్ జంగిడి రవి టైసన్ బోయ వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు మరియు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అబుల్ కలాం ఆజాద్ కి ఘన నివాళులు అర్పించిన అఖిలపక్ష మైనార్టీ నాయకులు



గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): గద్వాల పట్టణంలోని తెలంగాణా మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల తెలంగాన మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ హై స్కూల్ నందు కళాశాలల స్కూల్ యాజమాన్యాలు ఏర్పాటు చేసిన మైనార్టీ డే జాతీయ విద్యా దినోత్సవం రోజునా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా ఘనంగా కలాంకి మంగళవారం రోజు నివాళి అర్పించడం జరిగింది.

భారతదేశంలో మొదటి విద్యా శాఖ మంత్రిగా స్వాతంత్ర సమరయోధునిక బహు ముఖ ప్రజ్ఞాశాలి బహు భాష కోవిదుడు అయినా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా గుర్తించడం జరిగిందని విద్య కోసం ఆయన అనేక మార్పులు చేశారని ముఖ్యంగా బాలికల విద్యను పెద్ద ఎత్తున ప్రోత్సహించారని విద్య ద్వారానే దేశం అభివృద్ధి చెందు తుందని మత సామరస్యానికి విద్య తోడ్పడుతుందని ఆయన తన జీవితాంతం దానికోసం శ్రమించాడని వక్తలు కొనియాడారు స్వాతంత్ర ఉద్యమం కోసం పది సంవత్సరాలు జైలుకు వెళ్లిన గొప్ప మైనార్టీ నాయకుడని అటువంటి వ్యక్తికి నివాళులర్పించడం అంటే ఆయన కలగన్న పేదరిక నిర్మూలన మత నిర్మూలన జరగాలని ఆస్థానములో విజ్ఞాన వంతమైన సమాజం నిర్మించాలని ఆయన కలలు గొన్నారు. ఆకలలు నెరవేర్చడమే నేటి తరానికి బాధ్యత అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రములు, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికూర్ రహామన్ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కూర్వ పల్లయ్య, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు ముహమ్మద్ ఇసాక్, ముహమ్మద్ రహమతుల్లా ఆటో చాంద్ పాషా, కౌసర్ బైగ్ సమీ ఉల్లా షరీఫ్ సమీ, తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 2లో విజయం సాధించిన షేక్ సమీనాను అభినందించిన కలెక్టర్



సూర్యాపేట ,నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భారత ప్రభుత్వ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించి సెక్రటేరియట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్గా నియామకమైన షేక్ సమీనా, యాకూబ్ పాషా లను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, TSMESA అధ్యక్షుడు షేక్ బడేసాహెబ్ ప్రధాన కార్యదర్శి షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షయపాత్ర వద్దు.. వంటశాలలే ముద్దు

## అదనపు కలెక్టర్ కు ఏఐటియుసి వినతి




నారాయణపేట నవంబర్ 11( వుదయం ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న ప్రైవేటు సంస్థకు కట్టబెట్టొద్దని అక్షయపాత్రను వెంటనే రద్దు చేయాలని ఏఐటియు సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సంతోష్ అన్నారు. నారాయణ పేట జిల్లా కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులు పౌష్టికారముతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వం మంచి ఆలోచనతో గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కార్మికులకు వేతనాలు పెంచి,పోషికారంతోపాటు నిత్యవసర వస్తువులు గ్యాస్ ఒకపక్క బిల్లు వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్మికులు చేసి పథకాన్ని నిర్వహిస్తు అనేక ఆర్థిక సామాజిక క్షోభకు గురవుతున్నారని వెంటనే వారి బిల్లులు అంద చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు సామాజిక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగంలో నిర్వహించవలసిన మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్ర లైజ్ కిచన్ విధానం పేరుతో నే ప్రైవేట్ సంస్థ అయిన అక్షయపాత్రకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని,గ్రేడ్స్ కోడుతో పాటు కార్మికులకు పోస్టింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో నల్లబ్యార్జీలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈనెల 24న రాష్ట్ర కమిషనర్ ఆఫీసర్ ముందు మధ్యాహ్న భోజన కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లా. అధ్యక్షురాలు. రేఖమ్మ. ఉపాధ్యక్షులు .ఎర్రమ్మ కార్యదర్శి లక్ష్మి కోశాధికారి సువర్ణ. సాయమ్మ దేవమ్మ కురువ ఎర్రమ్మ .కురువ అంజమ్మ, లక్ష్మి. కే లక్ష్మి.అనురాధ. లక్ష్మమ్మ అనురాధ .అనంతమ్మ. జి లక్ష్మి .తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

### అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ, నవంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ విద్యా దినోత్సవం, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి రోజైన నవంబర్ 11న జాతీయ విద్యా దినోత్సవాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కె.ఏ. గౌస్ హైదర్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మేజిక్ స్టార్ అవార్డు అందుకున్న కళ్యాణ్




హనుమకొండ, నవంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మెజీషియన్స్ అసోసియేషన్ (ఏపీఎంఏ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఆదివారం జరిగిన 41వ మేజిక్ ఫెస్టివల్ ఃమాయాలోకంఃలో వరంగల్ కు చెందిన ప్రముఖ మెజీషియన్, నేషనల్ అవార్డు విజేత శ్రీరాం కళ్యాణ్ ాామేజిక్ స్టార్ః అవార్డుతో పాటు రూ.5,000 నగదు రివార్డును అందుకున్నారు. ఇంద్రజాల రంగంలో విశిష్ట సేవలందిస్తున్న వారికి ప్రముఖ మెజీషియన్ డా. బోస్ ప్రతి యేటా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక ాామేజిక్ స్టార్ః అవార్డుకు ఈ సంవత్సరం కళ్యాణ్ ను ఎంపిక చేసారు. కార్యక్రమంలో ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించి, అవార్డును, నగదును ప్రదానం చేసారు. మేజిక్ రంగానికి ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డా. బోస్ మాట్లాడుతూ ఇప్పటినుంచి ఆయనను మేజిక్ స్టార్ కళ్యాణ్ణ్గా పిలవాలని సూచించారు. అవార్డు స్వీకర్త శ్రీరాం కళ్యాణ్ మాట్లాడుతూ ఈ అవార్డుకు తనను ఎంపిక చేసిన డా. బోస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.వి.ఆర్, యు.పి. రాయుడు, డా.ఆర్యల్, డా.రమ్యశ్రీ, రఘుబాబు, విజయభాస్కర్ రెడ్డి, సృజన్ కుమార్.

## వి ఎస్ ఆర్ ఫ్యామిలీ మార్ట్ లక్కీ డ్రా విజేత కోడెపాక



పరకాల, నవంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి): హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోనీ వి ఎస్ ఆర్ ఫ్యామిలీ షాపింగ్ మాల్ లో దసరా, దీపావళి సందర్భంగా 499 కొనుగోలుపై ఉచిత కూపన్ పొందారు. నేడు వారికి బంపర్ బోనంజ ఆఫర్స్ లక్కీ డ్రా తీయబడిన డ్రాలో రెండవ బహుమతిగా నర్సక్కపల్లె గ్రామం నడికూడ మండలం కు చెందిన కోడపాక భాస్కర్ రెండవ బహుమతి గెలుపొందినారు. భాస్కర్ కు రావడం పట్ల కాలనీవాసులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోడెపాక భాస్కర్ మాట్లాడుతూ ఈ బహుమతి గెలుపొందాడు నాకెంతో సంతోషకరమైన తెలిపారు.

## గ్రామ పార్టీ అధ్యక్షుని పరామర్శించిన జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి



ఖానాపురం, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): మండలంలోని అయోధ్యనగర్ గ్రామానికి చేందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుండ్ల యాకయ్య అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని తిరిగి ఇంటికి వచ్చిన గ్రామ పార్టీ అధ్యక్షుని జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి బాధితుడికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కదురు సారయ్య, నాయకులు ఎల్ది శ్రీనివాస్, బొంపెల్లి అనిల్ రావు, జాడి వెంకటేష్, కుస మునెందర్, , కొంతం రాజు, కర్రే మల్లయ, పెండ్లి రాజు, బానోత్ మల్లేష్, జక్కుల భాను, గోనెల మురళి, అలవాలా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 13న బీసీల ధర్మ పోరాట దీక్షను విజయవంతం చెయ్యండి



హనుమకొండ, నవంబర్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి): బీసీలకు విద్య, ఉద్యగ, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల 13న, హన్మకొండ ఏకాశిలా పార్క్ ముందు ఒక్క రోజు బీసీల ధర్మ పోరాట దీక్ష వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టునున్నట్లు బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. 13న జరిగే బీసీల ధర్మ పోరాట దీక్ష కు బీసీ సంఘాల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, బీసీ ఉద్యోగస్తులు, ప్రజా సంఘాల నాయకులు, బీసీ మహిళలు, బీసీ యువత, బీసీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని బీసీ ధర్మ పోరాట దీక్ష ను విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచి కరమైన భోజనం అందించాలి- విద్యార్థులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



మక్తల్ నవంబర్ 11( వుదయం ప్రతినిధి)విద్యార్థులకు నాణ్యతతో కూడిన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం ఆమె మక్తల్ పట్టణం లోని మహాత్మా జ్యోతిబా పూలె పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే సమయంలో పాఠశాలలో నిర్వహిస్తున్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి (జాతీయ విద్యా దినోత్సవం) వేడుకల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అజాద్ జయంతి గురించి స్పీచ్ లు ఇచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి సిలబస్ ఇప్పటివరకు ఎంత వరకు పూర్తి అయిందని విద్యార్థులను ద్వారా తెలుసుకున్నారు. ఏ సబ్జెక్ట్ చదవడానికి కష్టం అవుతుందని ప్రశ్నించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులు తెలపగా అందులో 20 మంది విద్యార్థులు 550 పై మార్కులకు పైగా సాధిస్తామన్నారు. తర్వాత భోజన సదుపాయల పై కలెక్టర్ ఆరా తీశారు. రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తారని లేచాక ఏమి చేస్తారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్లిప్ టెస్టులు పెడుతున్నారా? లేదా ? నాన్ వెజ్ తింటున్నారా లేదా అని, మెస్ కమిటీ ఉందా ? ఆ కమిటీ సభ్యులు ముందుగా భోజనం రుచి చూస్తున్నారా అని విద్యార్థులతో ఆరా తీశారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన నాణ్యత, రుచిని తెలుసుకునేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, వసతి గృహ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖిల్లలో నిత్యం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలి: 37డివిజన్ అఖిల పక్ష నాయకులు



వరంగల్, నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): వరంగల్ తూర్పు కోట,నూతనంగా నిర్మిస్తున్న రింగ్ రోడ్ ప్రాంతంలో నిత్యం పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని మిల్స్ కాలనీ షఐ బొల్లం రమేష్ గారికి తూర్పుకోట అఖిల పక్ష నాయకులు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ ఆకాతాయిలు, యువకులు, మద్యం ప్రియులు,తదితరులు కాలి ప్రదేశం అయినా రింగ్ రోడ్ పైన మద్యం సేవించి అటు అవైపుగా వెళ్లే వారికి ఇబ్బంది కలిగిస్తున్నారని, అలాగే అదే ప్రాంతం లో ఉండే వ్యవసాయం చేసుకునే రైతులకు ఇబ్బందులు కలిగిస్తూ బావుల దగ్గర కరెంట్ వైర్లు, స్టాటర్స్, మోటార్స్ వంటివి దొంగ్లిస్తున్నారని, ఇటీవల వనపర్తి కర్ణాకర్ అనే రైతు చేను దగ్గర ఉన్న రోటివేటర్ సుమారు లక్ష రూపాయల విలువ గలది దొంగలు ఎత్తుకెళ్లారని.అలాగే నిర్మానుష ప్రాంతం కావున మద్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, ఈ క్రమంలో అటుగా వెళ్లే బాటసారులకు అసౌకర్యం కలిగిస్తున్నారని, కొటలో కూడా యువకులు అర్ధరాత్రుళ్ళు అడ్డాలు వేసి మద్యం సేవించి గొడవలకు దిగుతున్నారని, గంజాయి, సిగరెట్లు, మద్యం సేవించడం వలన ఘర్షణలు పడి ప్రాణాలను కోల్పోతున్నారని కావున తప్పకుండ పోలీస్ పీకేటింగ్, పెట్రోలింగ్ ఏర్పాటు చేసి అలాంటి వారిపైన చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీస్ ఆఫిసర్స్ గ్రామంలో లిక్కర్ షాపులు, కిరణం, పాన్ షాప్ యాజమాన్యం, యూత్ మరియు అఖిల పక్ష నాయకులు, గ్రామ పెద్దలందరికి ఒకసారి కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరడం జరిగింది. అనంతరం షఐ రమేష్ మాట్లాడుతూ తప్పకుండ పోలీస్ పెట్రోలింగ్, కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తామని డ్రగ్స్, గంజాయి పైన ప్రత్యేక బృందలు వేసి నిందితుల్ని పట్టుకొని తగు చర్యలు తీసుకుంటామని, నిత్యం పోలీస్ పెట్రోలింగ్ చేస్తామని, దొంగతనలను కూడా అరికడతామని అందుకు గ్రామ పెద్దలు, అఖిల పక్ష నాయకులు సహకరించాలని అందరం కలిసి వీరిపై తగిన చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, అఖిల పక్ష నాయకులు సంగరబోయిన విజయ్, కందిమల్ల మహేష్, బేడిద వీరన్న, బోయిని దూడయ్య, సంగరబోయిన చందర్, బిల్ల కిషోర్,ఆరసం రాంబాబు, వనపర్తి కర్ణాకర్,చింతం రమేష్,బేర వేణు, బేర నరేందర్, ఇట్నేని, ప్రతాప్ ఇతరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి వేడుకలు



గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆవరణలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు స్వాతంత్ర్య సమరయోధుడిగా కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ మరువలేమ ని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే అన్నారు జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ నవంబర్ 11, 1888 ఫిబ్రవరి 22, 1958 విద్యారంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 2008లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రస్తుతం విద్యా మంత్రిత్వ శాఖ ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 11ని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించింది.భారత స్వాతంత్ర్య సమరయోధుడు స్వతంత్ర భారతదేశపు మొదటి విద్యాశాఖ మంత్రి ఆయన 1947 నుండి 1958 వరకు సుదీర్ఘంగా దాదాపు 11 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు.మౌలానా అరబిక్ ఇంగ్లీష్, ఉర్దూ హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత ఆధారంగా అల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని పదేళ్లపాటు జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, మాజీ ఎంపీపీ విజయ్ , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు మొయినుద్దీన్, ఔ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు ముస్లిం మైనారిటీ సంఘాల నేతలు, అధికారులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 11(వుదయం ప్రతినిధి): విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక మహత్మ జ్యోతిబాపూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లాస్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలో రాణిస్తూ సామాజిక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని, స్నేహభావం పెంపొందుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని తెలిపారు. క్రీడలతో చదువులో ఏకాగ్రత పెరుగుతుందని, ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యతోపాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మధ్యాహ్నం భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 2025-26 మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడంతో విద్యార్థులు పోటీలలో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అభినందించారు. ఈ పోటీలలో జిల్లాలోని గుడిపేట బాలుర జట్టు మొదటి బహుమతి, నిర్మల్ జిల్లా బాలుర జట్టు ద్వితీయ బహుమతి గెలుపొందారని తెలిపారు. విద్యార్థులు చదువులో సైతం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ సిహెచ్ మంగ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు యశోదర, ఉపాధ్యాయులు, సిబ్బం,ది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసును ఛేదించిన పోలీసులు



గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రములోని జిల్లా సూపరిండెంట్ అఫ్ పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ షేర్అల్లీ వీధిలో ఈనెల 2వ తారీకున పట్టపగలే మహిలను హత్య చేసి పారిపోయిన వ్యక్తిని గద్వాల జిల్లాలో ఉన్నటువంటి ఎస్ ఐ లు హత్య కేసును చాకచక్యంగా ఛేజించారని చెప్పడం జరిగింది. హత్యచేయబడిన మహిళ గురించి వివరణ చెబుతూ ఆమె పేరు లక్ష్మి అని ఆమె గృహిణిగా ఉంటూ ఇంట్లోనే వడ్డీ వ్యాపారం చేస్తుంటుందని ఈ విషయములో ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన రామిరెడ్డి ఎప్పుడూ ఆమెతో వడ్డీకి డబ్బులు తీసుకునే వాడని అదే విషయమై ఆమెను మూడు లక్షలు కావాలని ఆమెను అడగగా ఆమె ప్రస్తుతం డబ్బులు లేవని నిరాకరించిందని, ఆమెతో ఎలాగైనా డబ్బులు కావాలని వాధన చేసి ఆమెను హత్య చేసి ఆమె మేడలో ఉన్న బంగారు పుస్తెలచైనును దొంగిలించి పారిపోయాడని పేర్కొన్నారు. ఇలా చేయడానికి ముఖ్య ఉద్దేశ్యము రామిరెడ్డి బెట్టింగ్ గేమ్స్కు బాగా అలవాటు కావడంతో అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మహిళా వడ్డీ వ్యాపారి మేడలో ఉన్న బంగారు పుస్తెల చైనును, దొంగిలించి పారిపోయాడని, ఆ చైనును హైదరాబాద్ శంషాబాద్లో ఉన్నటు వంటి తన స్నేహితుని బంగారు శాపులో బంగారు పుస్తెలచైన్ను నాలుగు లక్షల అరవైవేల రూపాయలకు విక్రయించి తీసుకెళ్లి కొద్ది డబ్బులు అప్పు తీర్చి మిగతా డబ్బులతో బెట్టింగ్ ఆడాలనే ఉధ్యేశ్యముతో పెట్టుకున్నాడని చివరికి పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా నిందితున్ని గుర్తించి అతని దగ్గర ఉన్నటువంటి మిగిలిన డబ్బులు రెండు లక్షల ముప్పై మూడు వేల వందల నగదును ఐ ఫోన్ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్పీ శ్రీనివాసరావు చెప్పడం జరిగింది . ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఎస్సై లు సిఐ డిఎస్పీ మరియు సిబ్బందిలకు రివార్డులు అందజేసి అభినందించడం జరిగింది.

# భారత సంతతి రిపబ్లికన్ నేతకు క్షమాభిక్ష ప్రసాదించిన ట్రంప్



అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, భారత సంతతికి చెందిన రిపబ్లికన్ పార్టీ కార్యకర్త సీబీ చంద్ర యాదవ్‌కు ముందస్తు క్షమాభిక్ష ప్రసాదించారు. 2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు కీలక రాజకీయ నేతలతో పాటు యాదవ్‌కు కూడా ఈ క్షమాభిక్ష వర్తిస్తుంది.సోమవారం ప్రకటించిన ఈ క్షమాభిక్షలు కేవలం ఫెడరల్ స్థాయి నేరాలకు మాత్రమే పరిమితం. దీనివల్ల భవిష్యత్తులో ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేరు. అయితే, అమెరికా న్యాయవ్యవస్థలో ఫెడరల్, రాష్ట్రస్థాయి విచారణలు వేర్వేరుగా ఉంటాయి. అందుకే జార్జియాలో ఆయనపై నమోదైన రాష్ట్రస్థాయి కేసులకు ఈ క్షమాభిక్ష వర్తించదు. ఈ కేసులో ఆయనపై విచారణ కొనసాగే అవకాశం ఉంది.ఈ క్షమాభిక్షలపై ట్రంప్ అధికార ప్రతినిధి కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ ఈ గొప్ప అమెరికన్లను బైడెన్ ప్రభుత్వం వేధించింది. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఎన్నికలను సవాలు చేసినందుకు వారిని నరకయాతనకు గురిచేసింది అని వ్యాఖ్యానించారు. తన ఉత్తర్వుల్లో ట్రంప్ కూడా,2020 ఎన్నికల తర్వాత అమెరికా ప్రజలపై జరిగిన ఘోరమైన జాతీయ అన్యాయానికి ఈ క్షమాభిక్ష ముగింపు పలుకుతుంది. ఇది దేశంలో సయోధ్య ప్రక్రియను కొనసాగిస్తుంది" అని పేర్కొన్నారు.2020 ఎన్నికల కేసులో జార్జియా రాష్ట్రంలో జో బైడెన్ విజయాన్ని తారుమారు చేసేందుకు తగినన్ని ఓట్లను గుర్తించాలని ట్రంప్ అక్కడి అధికారులను కోరినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అధ్యక్షుడిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో పాల్గొనేందుకు నకిలీ ఎలక్టర్ల జాబితాను యాదవ్, మరి కొందరు సమర్పించారని అభియోగాలు నమోదయ్యాయి.ట్రంప్ క్షమాభిక్ష పొందిన వారిలో న్యూయార్క్ మాజీ మేయర్ రూడీ గిలియాని, సిడ్నీ పావెల్, జాన్ ఈస్ట్‌మన్, ట్రంప్ మాజీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మార్క్ మెడోస్ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. అయితే, ఈ క్షమాభిక్ష ట్రంప్‌కు వర్తించదు.

# తుపాను నేపథ్యంలో అతలాకుతలం అవుతున్న ఫిలిప్పీన్స్

ద్వీప దేశం ఫిలిప్పీన్స్‌ను మరో పెను తుపాను అతలాకుతలం చేస్తోంది. ఇటీవలే 'కల్మేగి' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి కోలుకోక ముందే, 'ఫుంగ్-వాంగ్' (ఉవాన్) అనే సూపర్ టైఫూన్ దేశంపై విరుచుకుపడింది. అరోరా ప్రావిన్స్‌లోని దినాలుంగన్ పట్టణం వద్ద ఇది తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 185 కిలోమీటర్ల స్థిరమైన వేగంతో గాలులు వీచాయని, వాటి తీవ్రత గరిష్ఠంగా గంటకు 230 కిలోమీటర్ల వరకు చేరిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో ఫిలిప్పీన్స్‌ను తాకిన అత్యంత శక్తిమంతమైన తుపాను ఇదేనని నిపుణులు చెబుతున్నారు. ఫుంగ్-వాంగ్ దాదాపు 1800 కిలోమీటర్ల వెడల్పున విస్తరించి ఉండటంతో దేశంలోని మూడింట రెండొంతుల భూభాగాన్ని ప్రభావితం చేయవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, అక్టోబర్ 7న సంభవించిన 'కల్మేగి' తుపాను కారణంగా ఇప్పటికే 224మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరో భారీ విపత్తు ముంచుకురావడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఫుంగ్-వాంగ్ ప్రభావంతో ఇప్పటికే ఇద్దరు మరణించారు. కాటాండూన్స్ ప్రావిన్స్‌లో ఆకస్మిక వరదల్లో చిక్కుకుని ఒకరు మరణించగా, సమర్ ప్రావిన్స్‌లో ఓమహిళపై శిథిలాలుపడటంతో ఆమెప్రాణాలు కోల్పోయారు.

# అన్ని విద్యాసంస్థల్లో వందేమాతరం తప్పనిసరి



లక్నో : ఉత్తరప్రదేశ్‌లో అన్ని విద్యాసంస్థల్లో వందేమాతరం గేయాలాపనను తప్పనిసరి చేస్తున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం ప్రకటించారు. గోరఖ్‌పూర్‌లో 'ఏక్తా యాత్ర' పేరుతో నిర్వహించిన సామూహిక వందేమాతరం గేయాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఈ మేరకు ప్రకటన చేశారు. విద్యాసంస్థల్లో జాతీయ గీతాలాపన చేయడం వల్ల విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే దానిపై గౌరవం, దేశభక్తి ఏర్పడుతాయని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి నవంబర్ 7తో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా స్మారకోత్సవాలు జరపాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వందేమాతరం గేయాలాపన నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. కాగా ఈ గేయాన్ని 1875 నవంబర్ 7న బకించంద్ర ఛటర్జి రాశారు.

# సర్ కోసం ఉరుకులు పరుగులు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియ వలస కార్మికులను ఇబ్బంది పెడుతోంది. ఓటర్ల జాబితాలో పేరు ఉండేలా చూసుకునేందుకు వారంతా స్వరాష్ట్రానికి ఉరుకులు పరుగులు పెట్టాల్సి వస్తోంది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన పలువురు కార్మికులు ఉపాధి కోసం కేరళ, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలకు వలస పోయారు. వారంతా ఇప్పుడు హడావిడిగా బెంగాల్ చేరుకుంటు న్నారు. సర్ ప్రక్రియలో పాల్గొనకపోతే ఓటు హక్కు ఎక్కడ పోతుందోనన్న భయం వారిని వెంటాడుతోంది. ఓటు హక్కును కాపాడుకు నేందుకు అవసరమైన పత్రాలను కూడా వారు సమకూర్చుకోవాల్సి వస్తోంది. పత్రాలను ఆన్‌లైన్‌లో పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ వాటి ని ఎలా పొందాలో, ఎలా నింపాలో చాలా మందికి తెలియడం లేదు. పశ్చిమ బెంగాల్ సహా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో సర్ ప్రక్రియ చేపట్టబోతున్నట్లు గత నెల 27న కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. వచ్చే నెల 4వ తేదీ వరకూ ఎన్యూమరేషన్ పత్రాలను సమర్పించవచ్చు. ఆ తర్వాత డిసెంబర్ 9న ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రచురిస్తారు. వచ్చే సంవత్సరం జనవరి 8 వ తేదీ వరకూ క్లెయిములు, అభ్యంతరాలు స్వీకరించి ఫిబ్రవరి 7న తుది జాబితాను ప్రచురిస్తారు. సొంత రాష్ట్రానికి వెళ్లి ఈ ప్రక్రియలో పాల్గొనే కార్మికులు తమ వేతనాలను కోల్పోయే ప్రమాదం ఉంది. కొందరు వలస కార్మికుల వద్ద బెంగాల్ వెళ్లేందుకు తగిన డబ్బు కూడా లేదు. గత ఎనభై సంవత్సరాలుగా కొల్‌కతాలో ఓటర్లుగా ఉన్నామని, ఇప్పుడు తమ పేర్లను తొలగిస్తారేమోనని భయంగా ఉన్నదని ముంబయిలో ఉంటున్న ఓ వ్యక్తి చెప్పారు.

## సిద్ధూకు టైమ్ ఇవ్వని కాంగ్రెస్ అధిష్ఠానం.. కర్ణాటక సీఎం మార్పు తథ్యమా?

న్యూఢిల్లీ: కర్ణాటకలో అధికార మార్పిడిపై ఊహాగానాలు మరోసారి జోరందుకున్నాయి. ఈ నెలలోనే కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు ఉండొచ్చన్న ప్రచారం జరుగుతోంది. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు తరుచూ ఢిల్లీకి వెళ్లొస్తుండటంతో ఊహాగానాలు మరింత బలపడ్డాయి.ఈ క్రమంలోనే సిద్ధరామయ్య కలిసేందుకు కాంగ్రెస్ పెద్దలు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. నవంబరు నెలాఖరులో కర్ణాటక రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకుంటాయని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. దీంతో కన్నడ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హస్తినకు వెళ్లి.. ఒక పుస్తక విడుదల కార్యక్రమంలో పాల్గొనున్నారు. పనిలో పనిగా కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ అయ్యేందుకు సిద్ధూ అపాయింట్‌మెంట్ కోరగా.. పెద్దలు నిరాకరించినట్టు సమాచారం. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తికావొస్తోన్న వేళ ఈ పరిణామం చోటుచేసుకున్నట్టు ప్రచారం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ పెద్దలు సమయం ఇవ్వడానికి నిరాకరించినా.. సిద్ధరామయ్య మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తికాలం కొనసాగుతుందనే విశ్వాసం వ్యక్తంచేశారు. కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. "మరో రెండున్నరేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. ఆ తర్వాత జరిగే ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కే మళ్లీ ప్రజలు ఓటు వేస్తారనే నమ్మకం నాకు ఉంది" అని అన్నారు.

## గొంతు కోసినా సరే అంటూ..
# మమత సంచలన వ్యాఖ్యలు

కోల్‌కతా: బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై (ఎస్ఐఆర్) నిర్వహించడంపై తీవ్ర దుమారం చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా రెండో దశ నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల నిర్ణయం తీసుకుంది.దేశంలోని 12 రాష్ట్రాల్లో ఈ ఎస్ఐఆర్ రెండో దశను నిర్వహిస్తామని చెప్పింది. అందులో పశ్చిమ బెంగాల్ కూడా ఉంది. అయితే బెంగాల్ ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు తన గొంత కోసినా ఫర్వాలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియపై సీఎం మమతా బెనర్జీ మరోసారి విరుచుకుపడ్డారు. ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ ప్రజలను



వేధిస్తోందని ఆరోపణలు గుప్పించారు. ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ప్రక్రియను ఎందుకింత హడావుడిగా నిర్వహిస్తున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. దీన్ని వెంటనే నిలిపేయాలని మమత డిమాండ్ చేశారు. పెద్దనోట్ల రద్దు నోట్‌బందీ లాగానే.. ఎస్ఐఆర్ కూడా ఓట్‌బందీ అని ఎద్దేవా చేశారు. దేశంలో సూపర్ ఎమర్జెన్సీకి ఇది మరో రూపం అని ఘాటుగా విమర్శించారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నందుకు బీజేపీ వాళ్లు తనను జైలుకు పంపినా.. తన గొంతు కోసినా సరేనని సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఓటు హక్కు మాత్రం హరించొద్దని అన్నారు. అంతేకాకుండా జీఎస్టీ కూడా బీజేపీ చేసిన అతిపెద్ద తప్పు అని.. దాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీఎస్టీ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందన్నారు. ఇటీవల కూడా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి హెచ్చరికలు జారీ చేశారు మమతా బెనర్జీ. ఈ మేరకు నవంబర్ 4న కోలకత◌ాలో జరిగిన నిరసనలకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వం వహించారు. కోల్‌కతా వీధుల్లో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న మమత.. బీజేపీ, ఎన్నికల సంఘం కుమ్మక్కై చేస్తున్న నిశ్శబ్ద రిగ్గింగ్‌గా ఎస్ఐఆర్‌ను అభివర్ణించారు.

## యూఎస్ షట్‌డౌన్‌కు తెర..

అమెరికా చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన 40 రోజుల ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదలకు ముగింపు పలికే దిశగా యూఎస్ సెనేట్‌లో కీలక ఒప్పందం కుదిరింది. ఉభయపక్షాలకు చెందిన సెనేటర్ల బ◌ృందం.. ప్రభుత్వాన్ని జనవరి 30వ తేదీ వరకు నిధులు సమకూర్చేందుకు వీలు కల్పించే ఒక ఒప్పందాన్ని చేసుకుంది. ఈ ఒప్పందాన్ని ఆమోదించడానికి సెనేట్ ఆదివారం రాత్రి ఓటింగ్‌కు సిద్ధమైంది. సెనేటర్లు ఆంగస్ కింగ్, జీన్ షాహీన్, మాగీ హస్సన్ సహా పలువురు రిపబ్లికన్ సెనేటర్లు సంయుక్తంగా ఈ డీల్‌ను రూపొందించారు. ఈ ప్రణాళికను ఆమోదించడానికి సెనేట్ డెమోక్రాటిక్ కాకస్‌లో తగినంత మందికి మించి సభ్యులు సిద్ధంగా ఉన్నారని ఈ విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందం ద్వారా.. హౌస్ ఆమోదించిన స్టాప్‌గ్యాప్ ఫండింగ్ (తాత్కాలిక నిధుల) చర్య ముందుకు సాగనుంది. ఈ డీల్ ప్రకారం కీలకు విభాగాలకు సంబంధించిన అంటే వ్యవసాయ శాఖ, ఆహార, ఔషధ పరిపాలన, వెటరన్స్ వ్యవహారాల శాఖ, సైనిక నిర్మాణ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటన్నింటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన కాలానికి పూర్తిగా నిధులు పొందుతాయి. అయితే మిగిలిన అన్ని ఫెడరల్ ఏజెన్సీలకు జనవరి 30వ తేదీ వరకు నిధులు సమకూరుతాయి. ఈ డీల్‌లో భాగంగా షట్‌డౌన్ సమయంలో ఫర్లో (నిర్బంధ సెలవు)పై వెళ్లిన ఫెడరల్ ఉద్యోగులు అందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవడం, వారికి కార్యకలాపాలు పునఃప్రారంభమైన వెంటనే వెనుకటి జీతం చెల్లించాల్సి ఉంటుంది. రాజకీయంగా ఈ ఒప్పందంలో డెమోక్రాట్‌లకు అనుకూలమైన ఒక కీలక హామీ దక్కింది. సెనేట్ మెజారిటీ నాయకుడు జాన్ థూన్.. ఈ ఏడాది చివరిలో గడువు ముగియనున్న అఫర్డబుల్ కేర్ యాక్ట్ సబ్సిడీలను పొడిగించడానికి వీలుగా డిసెంబర్‌లో డెమోక్రాట్‌లకు అనుకూలంగా ఒక బిల్లుపై ఓటు వేస్తామని హామీ ఇచ్చారు.

## మాలిలో ఉగ్రవాదుల బలైన టిక్‌టాక్



యువతిమాలిలో జిహాదీ ఉగ్రవాదులు దారుణానికి పాల్పడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ టిక్‌టాక్‌లో వీడియోలు పోస్ట్ చేస్తూ పాప్యులర్ అయిన ఒక యువతిని కిడ్నాప్ చేసి, బహిరంగంగా కాల్చి చంపారు. సైన్యానికి గూఢచారిగా పనిచేస్తోందన్న ఆరోపణలతో ఈ దారుణానికి ఒడిగట్టారు. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది.ఉత్తర మాలిలోని టింబక్టు ప్రాంతంలోని టోంకా నగరానికి చెందిన మరియమ్ సిస్సే అనే యువతి టిక్‌టాక్‌లో స్థానిక విశేషాలపై వీడియోలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమెకు సుమారు 90 వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. అయితే, గురువారం కొందరు జిహాదీలు ఆమెను అపహరించారు. మాలి సైన్యంకు తమ కదలికల గురించి ఆమె సమాచారం చేరవేస్తోందని ఆరోపించారు.ఆ మరుసటి రోజే అంటే శుక్రవారం మరియమ్‌ను ఒక మోటార్‌బైక్‌పై టోంకా నగరంలోని ఇండిపెండెన్స్ స్క్వేర్‌కు తీసుకొచ్చారు. అక్కడి జనసమూహం చూస్తుండగానే ఆమెను తుపాకీతో కాల్చి చంపారు. "వారు నా సోదరిని చంపేటప్పుడు నేను ఆ గుంపులోనే ఉన్నాను" అని ఆమె సోదరుడు ఆవేదనతో వెల్లడించారు.

పెంచిన టారిఫ్ సొమ్ముని ప్రజలకి పంచుతానంటున్న డొనాల్డ్ ట్రంప్అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రభుత్వం టారిఫ్ పన్నుల ద్వారా వసూలు చేస్తున్న ఆదాయం నుంచి త్వరలోనే ప్రతి అమెరికన్‌కు కనీసం 2వేల డాలర్ల చొప్పున పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, అధిక ఆదాయం ఉన్న సంపన్నులకు ఈ పథకం వర్తించదని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ ప్రకటన చేశారు. తన టారిఫ్ విధానాన్ని విమర్శిస్తున్న వారిపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తన హయాంలోనే అమెరికా ప్రపంచంలోనే అత్యంత సంపన్న, గౌరవనీయమైన దేశంగా మారిందని, ద్రవ్యోల్బణం దాదాపు లేదని, స్టాక్ మార్కెట్ రికార్డు స్థాయిలో ఉందని ఆయన చెప్పుకొచ్చారు.టారిఫ్ పన్నుల ద్వారా దేశానికి ట్రిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయం వస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిధులతో 37 ట్రిలియన్ డాలర్ల జాతీయ రుణాన్ని తగ్గించడం ప్రారంభిస్తామని తెలిపారు. అదే సమయంలో ప్రజలకు డివిడెండ్ రూపంలో ఈ నగదును అందిస్తామని వివరించారు.

# అంతా గందరగోళమే !



చెన్నై : ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కోసం ఎన్యూమరేషన్ ఫారమ్‌లో భారత ఎన్నికల సంఘం కోరిన వివరాలు బాగా చదువుకున్న ఓటర్లను కూడా గందరగోళానికి గురి చేస్తాయని డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ ఫారమ్‌ను అందుకున్న స్టాలిన్ మాట్లాడుతూ, బంధువుల వివరాలు అంటే తల్లిదండ్రులు, సోదరులు, అక్కా చెల్లెళ్లు, భర్త లేదా భార్య వంటి వారి వివరాలా? కాదా? అనేది స్పష్టంగా లేదని అన్నారు. ఈ ప్రశ్నపై స్పష్టత ఏమైనా వుందా? బంధువులు అన్న కాలమ్‌లో వారు ఓటర్ గుర్తింపు కార్డు నెంబర్ అడుగుతున్నారు. మూడో కాలమ్‌లో మళ్లీ వారు బంధువుల పేర్లు అడుగుతున్నారు. ఎవరి పేరు రాయాలి? బంధువు పేరా లేదా దరఖాస్తుదారు పేరా? ఒక చిన్నపాటి తప్పు జరిగినా ఎన్నికల కమిషన్ ఓటర్ల పేర్లు తొలగించే ప్రమాదం వుంది." అని స్టాలిన్ వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఆ వివరాలు కోరడమనేది పెద్ద గందరగోళంలా వుందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియ పట్ల భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఎందుకంటే ఈ బాధ్యత మొత్తం నిర్వహిస్తున్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులేనని చెప్పారు. "అయితే ప్రభుత్వ ఉద్యోగి ఎన్నికల కమిషన్ నియంత్రణలో వుంటారు, ఆ ఉద్యోగి రాష్ట్ర ప్రభుత్వానికి జవాబుదారీ కాదు. ఇది వాస్తవం." అని చెప్పారు. తానేమీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడం లేదని మరోసారి స్టాలిన్ స్పష్టం చేశారు. ఎందుకంటే స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు జరగాలంటే నిజాయితీ, పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా చాలా అవసరమని వ్యాఖ్యానించారు. ఆ జాబితాను హడావిడిగా నిర్వహించరాదన్నది తమ వైఖరి అని స్పష్టం చేశారు. కేంద్రంలోని పాలక బిజెపి ఎన్నికల కమిషన్ సాయంతో ఓటర్ల జాబితాలో ఎలా తీవ్రమైన మోసాలకు పాల్పడిందో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విశదీకరించారని చెప్పారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇరువురూ ఎస్ఐఆర్‌కు వ్యతిరేకమేనని చెప్పారు. ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుండి ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి డిఎంకె సభ్యులు తీసుకువచ్చారన్నారు. బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓ) ఇళ్ళకు వెళ్లడం లేదని, ఒకవేళ వెళ్లినా వారి వెంట తగినన్ని ఫారాలు తీసుకెళ్లడం లేదని చెప్పారు.

# ప్రాణాలను హరించేలా రోడ్లా..?




న్యూఢిల్లీ: హైవేలపై జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారిపై, ఆ ప్రమాదాలపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రహదారులు అమాయకుల ప్రాణాలను పొట్టనబెట్టుకోవడంపై వివరణ ఇవ్వాలని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఎఐ)ను, కేంద్రాన్ని ఆదేశించింది. "కేవలం రెండు రోజుల్లో రెండు భయంకరమైన ప్రమాదాలు, దాదాపు 40మంది మరణించారు. వీరిలో పిల్లలే ఎక్కువమంది." అని జస్టిస్ జెకె మహేశ్వరి వ్యాఖ్యానించారు. బెంచ్‌లో జస్టిస్ విజరు బిష్ణోరు వున్నారు. రాజస్థాన్‌లోని ఫలోదిలో ఈ నెల 2న హైవే ప్రమాదంలో 15మంది మరణించారు. ఈ ప్రమాదాన్ని తనకు తానుగా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆ మరుసటి రోజునే హైదరాబాద్ %-% బీజాపూర్ హైవేపై లారీ, బస్సు ఢకొనెడంతో మూడు మాసాల పసిపాపతోసహా 19మంది మరణించారు. 163వ నెంబరు హైవేపై గల గుంటలో బస్సు పడకుండా తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ రెండు ప్రమాదాల వెనుక గల కారణాలను మీడియా వార్తలు స్పష్టంగానే ఇచ్చాయని జస్టిస్ మహేశ్వరి తెలిపారు. క్రమం తప్పకుండా టోల్ ఫీజులు చెల్లిస్తూనే వున్నా హైవేల పరిస్థితి అస్సలేమాత్రం బాగోలేదని తెలుస్తోందన్నారు. పైగా సేద తీరేందుకు నిర్దేశించిన ప్రాంతాలు కాదని స్పష్టంగా పేర్కొన్నా, హైవేల పొడవునా అక్రమంగా కాఫీ, టీలతోపాటూ తినే హొటళ్లు కూడా పెరిగిపోతున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఫలితంగా, రోడ్లపై తిరిగే వాహనాలు, హైవేల పక్కన నిలిపి వుంచిన ట్రక్కులు లేదా ఇతర వాహనాలను గుర్తించలేకపోతున్నాయని జస్టిస్ మహేశ్వరి పేర్కొన్నారు. ఆ రెండు హైవేల పరిస్థితిపై నివేదికను అందజేయాల్సిందిగా రహదారుల మంత్రిత్వ శాఖకు, ఎన్‌హెచ్ఎఐకి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ రెండు హైవేల పొడవునా నోటిఫై చేయని ప్రాంతాలను ఆక్రమించి అక్రమంగా ఏర్పాటుచేసిన దాబాలు లేదా ఈటరీల సంఖ్య, వివరాలు అందజేయాల్సిందిగా ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, ఎన్‌హెచ్ఎఐని ఆదేశించింది. ఈ రెండు హైవేలు ప్రయాణిస్తున్న రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు కూడా నోటీసులు జారీ చేయాలని కోర్టు పేర్కొంది. అమికస్ క్యూరీగా నియమితులైన సీనియర్ న్యాయవాది నాద్‌కర్ణి మాట్లాడుతూ, ఈ సుమోటో కేసు పరిధిని దేశవ్యాప్త పరిధికి విస్తరించాలని కోరారు. మొదట ఈ కేసులో ఏం జరిగిందో ముందుగా మనం చూద్దామని జస్టిస్ మహేశ్వరి స్పందించారు.

# జమ్మూకాశ్మీర్‌లో 2,900 కేజీల ఐఇడి స్వాధీనం

శ్రీనగర్: జమ్మూకాశ్మీర్ పోలీసులు ఆది, సోమవారాల్లో వివిధ ప్రదేశాల్లో జరిపిన సోదాల్లో 2,900 కేజీల ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఇడి) తయారు చేసే మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వైద్యులు సహా ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన వారికి ఉగ్రవాద సంస్థలు జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (ఎజియుహెచ్)తో సంబంధాలు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. శ్రీనగర్, అనంతనాగ్, గండర్‌బాల్, షోపియన్‌ల్లో జమ్మూకాశ్మీర్ పోలీసులు సోదాలు జరపగా, హర్యానా పోలీసులతో కలిసి ఫరీదాబాద్, ఉత్తరప్రదేశ్ పోలీసులతో కలిసి సహరాన్‌పూర్‌లో సోదాలు జరిపారు. అరెస్టు చేసిన వైద్యులను పుల్వామాలోని కోయిల్‌కు చెందిన డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనై అలియాస్ ముసాయిబ్, కుల్గాంలోని వాన్‌పోరాకు చెందిన డాక్టర్ అదీల్‌గా గుర్తించారు.దౌజ్‌లోని విశ్వవిద్యాలయంలో ఫ్యాకల్టీ మెంబర్‌గా పనిచేస్తున్న ముజమ్మిల్ అహ్మద్‌ను ఫరీదాబాద్‌లో అరెస్టు చేశారు. ఇక్కడ అతని అద్దె నివాసంలో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సోదాలు, దర్యాప్తు కొనసాగుతున్నాయని యుఎపిఎలోని వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదైందని జమ్మూకాశ్మీర్ పోలీసులు తెలిపారు. అక్టోబర్ 19న నౌగామ్‌లో వివిధ ప్రాంతాల్లో పోలీసులను, భద్రతా సిబ్బందిని బెదిరిస్తూ పోస్టర్లు అతికించిన నేపథ్యంలో ఈ సోదాలను పోలీసులు ప్రారంభించారు.

# దేశంలో ట్రాఫిక్ సిగల్స్ లేని తొలి నగరం ఇదే



రాజస్థాన్: దేశంలోని కీలక నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా సహా చాలా నగరాలు.. ట్రాఫిక్ ఊబిలో చిక్కుకున్నాయి. ఇలాంటి నగరాల్లో నివసించే ప్రజలు నిత్యం.. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక దేశంలోని పలు నగరాల్లో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలను నెటిజన్లు.. సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. తీవ్ర అసంత◌ృప్తిని వెళ్లగక్కుతున్నారు. మరోవైపు.. దేశంలోనే బెంగళూరు పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. కిలోమీటర్ దూరం ప్రయాణించాలన్నా.. గంటల తరబడి ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ క్రమంలోనే.. రాజస్థాన్‌లోని కోట నగరం.. భారతదేశంలోని పట్టణ ట్రాఫిక్ నిర్వహణకు ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. దేశంలోనే ట్రాఫిక్ లైట్లు లేని మొట్ట మొదటి నగరంగా కోట రికార్డుల్లోకి ఎక్కింది. కోచింగ్ సిటీ ఆఫ్ ఇండియాగా పేరు గాంచిన కోట నగరంలో దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు.. రకరకాల పరీక్షల కోసం కోచింగ్ తీసుకుంటూ ఉంటారు. అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన స్టూడెంట్స్ కోటలో వివిధ కోచింగ్‌లు తీసుకోవడం వల్ల ఆ నగరానికి కోచింగ్ హబ్‌గా పేరు వచ్చింది. ఇక స్థానికులతోపాటు ఇతర రాష్ట్రాల వారు ఉన్నప్పటికీ.. కోట మాత్రం ఒక ప్రత్యేకతను స◌ృష్టించింది. భారతదేశంలో మొట్టమొదటి ట్రాఫిక్ లైట్ ఫ్రీ సిటీగా అవతరించింది. కోట నగరంలో ఒక్కటంటే ఒక్కటి కూడా ట్రాఫిక్ సిగల్ లేకుండా నిరంతరాయంగా వాహనాలు పరుగులు తీస్తుండటం విశేషం. కోటలోని అర్బన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ అమలు చేసిన స్మార్ట్ అర్బన్ డిజైన్ కారణంగానే ఈ ట్రాఫిక్ లేని నగరం సాధ్యమైందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కోట నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించి.. పూర్తిగా ట్రాఫిక్ లైట్లను నగరంలో నుంచి తొలగించడానికి.. అక్కడ కీలకమైన మౌలిక సదుపాయాలను అర్బన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ అభివ◌ృద్ధి చేసింది. కోట నగరంలోని కీలక జంక్షన్ల వద్ద రెండు డజన్లకు పైగా ఫ్లైఓవర్లను నిర్మించింది. ఇవే కాకుండా అండర్‌పాస్‌లను ఏర్పాటు చేశారు. దీనివల్ల ట్రాఫిక్ ఎక్కడా ఆగిపోకుండా.. వాహనాలు నిరంతరం కదిలేలా చూసుకున్నారు.

## అలా చేయకపోతే కంపెనీలు మూసేయండి

న్యూఢిల్లీ: ఇటీవల మధ్యప్రదేశ్‌లో కోల్డ్‌రిఫ్ దగ్గు సిరప్ కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. చింద్వారా జిల్లాలో ఈ దగ్గు మందు తీసుకోవడం వల్ల 24 మంది చిన్నారులు.. కిడ్నీ ఫెయిలై చనిపోయినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనతో దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో తెలంగాణ, తమిళనాడుతో పాటు పలు రాష్ట్రాలు ఈ దగ్గుమందును నిషేధించాయి. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఈ మేరకు సోమవారం (నవంబర్ 10) ఔషధ తయారీదారులకు అల్టిమేటంఇచ్చింది. జనవరి ఒకటి నాటికి ఔషధతయారీలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని.. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చింది. 2026 జనవరి 1వ తేదీ లోపు గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టిసెస్ ను అన్ని డ్రగ్ తయారీ సంస్థలు పాటించాలని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశించింది. ఈ తేదీపైఎలాంటి పొడిగింపులుఉండవని స్పష్టం చేసింది. ఇప్పటికే ప్రమాణాలను అప్‌గ్రేడ్ చేసుకోవడానికి చాలా సమయం ఇచ్చామని, సహాయం చేశామని కేంద్రం స్పష్టం చేసింది. కాగా, వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల కన్నా తక్కువగా ఉన్న 1,470 ఫార్మా తయారీ యూనిట్లను కేంద్రం లక్ష్యంగా చేసుకున్నట్లు అర్థమవుతోంది. దేశంలో ప్రస్తుతం 5,308 డ్రగ్ తయారీ ప్లాంట్లు ఉన్నాయి. అందులో 3,838 ఎమ్ఎస్ఎమ్ఈలు (మైక్రో, స్మాల్, మీడియం కంపెనీలు) ఇప్పటికే అప్‌గ్రేడ్ చేసిన ప్రమాణాలను పాటిస్తున్నాయి.




# బిజినెస్





# మళ్లీ భారీగా పెరిగిన బంగారం ధర

భారతీయులకు అత్యంత ఇష్టమైన వాటిల్లో బంగారం ముందు వరుసలో ఉంటుంది. ముఖ్యంగా మహిళలు బంగారు ఆభరణాలు ధరించేందుకు ఇష్టపడుతుంటారు. పండగలు, పెళ్లిళ్లు, శుభకార్యాల వంటి సమయాల్లో బంగారం తప్పనిసరిగా ఉండాల్సిందే. ఒంటిపై బంగారం ఎంత ఎక్కువ ఉంటే అంత గౌరవంగా భావిస్తారు. అందుకే వీలైనంత మేరకు బంగారం కొంటునే ఉంటారు. ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందంటేనే మన భారతీయులు ఏ స్థాయిలో బంగారం వినియోగిస్తారో అర్థమవుతుంది. అయితే, ఈ 2025లో బంగారం ధరలు ఊహించని స్థాయిలో కొండెక్కాయి. అయితే దీపావళి తర్వాత కాస్త దిగివచ్చి ఊరట కల్పించాయి. ఇక తగ్గుతాయిలే అనుకునే సరికి మళ్లీ పెరుగుతున్నాయి. ఇవాళ బంగారం రేట్లు భారీగా పెరిగాయి. ఇవాళ తులం బంగారం రేటు ఏకంగా రూ.1650 మేర పెరిగింది. మరి ప్రముఖ జువెలర్స్‌లో 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ రేటు ఎంతుందో తెలుసుకుందాం. తనిష్క్ జువెలరీలో ఈరోజు 22 క్యారెట్ల ఆభరణాల బంగారం రేటు 1 గ్రాముకు రూ.110 మేర పెరిగి రూ. 11,335 వద్దకు చేరుకుంది. ఇక 10 గ్రాములు (తులానికి) రూ. 1100 మేర పెరిగి రూ.1,13,350 వద్దకు చేరుకుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో ఈ రోజు 22 క్యారెట్ల నగల తయారీ బంగారం రేటు గ్రాముకు రూ. 11,350 వద్ద ఉంది. ఇక తులానికి (10 గ్రాములకు) రూ. 1,13,500 వద్దకు చేరుకుంది. ప్రముఖ జువెలరీ సంస్థ జొయాలుక్కాస్‌లో ఈరోజు 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ రేటు 1 గ్రాముకు రూ. 11,350 వద్ద ఉంది. అదే తులానికి అయితే రూ. 1,13,500 వద్ద ట్రేడవుతోంది. లలితా జువెలరీలో ఈరోజు 22 క్యారెట్ల బంగారం రేటు 1 గ్రాముకు రూ. 11,350 వద్ద ఉంది. అలాగే తులం (10 గ్రాములకు) రూ. 1,13,500 పలుకుతోంది. కళ్యాణ్ జువెలర్స్‌లో 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ ధర గ్రాముకు రూ. 11,350 గా ఉండగా 10 గ్రాములకు రూ.1,13,500 వద్దకు చేరుకుంది. బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.

## రూ.2.17 లక్షల కోట్లకు చేరిన క్రెడిట్ కార్డుల ఖర్చు



దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. తద్వారా ఖర్చు కూడా అంతే స్థాయిలో ఉందని కేర్ రేటింగ్స్ తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ నెలకు సంబంధించి క్రెడిట్ కార్డులపై డేటా విడుదల చేసిన కంపెనీ, సమీక్షించిన నెలలో క్రెడిట్ ఖర్చులు 23 శాతం వృద్ధితో రూ. 2.17 లక్షల కోట్లకు చేరాయని పేర్కొంది. అంతకుముందు ఆగష్టు నెలతో పోల్చినా కూడా ఇవి 13 శాతం పెరిగాయి. 2020 తర్వాత ఈ స్థాయిలో క్రెడిట్ కార్డు ఖర్చులు నమోదవడం ఇదే తొలిసారి. దీనికి ప్రధానంగా పండుగ సీజన్ గిరాకీకి ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ సంస్కరణలు దోహదపడ్డాయి. ఇదే సమయంలో బ్యాంకులు, ఆన్‌లైన్ స్టోర్లు భారీగా ఆఫర్లు కూడా ప్రకటించాయి. ఫలితంగా చాలామంది తమ క్రెడిట్ కార్డు కొనుగోళ్లను పెంచారు. మరోవైపు సెప్టెంబర్ నెలలో క్రెడిట్ కార్డుల సంఖ్య కూడా అధికంగానే పెరిగిందని కేర్ రేటింగ్స్ తెలిపింది. గతేడాది ఇదే నెలలో 10.6 కోట్ల కార్డులు ఉండగా, ఈ ఏడాదిలో అది 11.3 కోట్లకు చేరింది. ప్రస్తుతం క్రెడిట్ కార్డుల సగటు ఖర్చు సెప్టెంబర్ నెలలో దాదాపు రూ. 20,011కు చేరిందని నివేదిక పేర్కొంది.

## ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు కీలక ప్రతిపాదనలు

దేశంలోని ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్యాకేజ్డ్ వస్తువులు, ఉత్పత్తులకు సంబంధించి



కంట్రీ ఆఫ్ ఆరిజిన్(వస్తువు తయారైన దేశం ఆధారంగా సెర్చ్ చేసే ఫిల్టర్‌ను తప్పనిసరి చేయాలని ప్రతిపాదించింది. దీనివల్ల డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌లలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోషాపింగ్ చేస్తున్నప్పుడు ఉత్పత్తుల మూలాన్నిసులభంగా గుర్తించేలా చేయడం ద్వారాసరైనసమాచారంఆధారంగా కొనుగోలు చేయడానికి వీలవుతుందని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది.

# తగ్గిన నిరుద్యోగ రేటు




దేశంలో నిరుద్యోగ రేటు తగ్గింది. ప్రభుత్వం విడుదల చేసిన డేటా ప్రకారం, ఈ ఏడాది జూలై–సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి నిరుద్యోగ రేటు 5.2 శాతానికి దిగొచ్చింది. అంతకుముందు జూన్ త్రైమాసికంలో ఇది 5.4 శాతంగా నమోదైంది. వ్యవసాయ సీజన్‌లో గ్రామీణ ఉపాధి గణనీయంగా పెరగడంతో పాటు మహిళల భాగస్వామ్యం పెరగడమే ఇందుకు కారణమని ప్రభుత్వ గణాంకాలు తెలిపాయి. 15 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారిలో నిరుద్యోగం గ్రామీణ ప్రాంతంలో 4.8 శాతం నుంచి 4.4 శాతానికి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో ఇది 6.8 శాతం నుంచి 6.9 శాతానికి చేరింది. 15 ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న ప్రజల్లో కార్మిక శక్తి భాగస్వామ్య రేటు (ఎల్ఎఫ్‌పీఆర్) 55. శాతం నుంచి 55.1 శాతానికి స్వల్పంగా పెరిగింది. మహిళా భాగస్వామ్య రేటు 33.4 శాతం నుంచి 33.7 శాతానికి చేరుకుంది. అయితే, పట్టణ ప్రాంతాల్లో మహిళల నిరుద్యోగిత రేటు గత త్రైమాసికంలో 8.9 శాతం ఉండగా, సెప్టెంబర్ త్రైమాసికంలో 9 శాతానికి పెరిగింది. పురుషుల్లో ఇది 6.1 శాతం నుంచి 6.2 శాతానికి పెరిగిందని గణాంకాలు పేర్కొన్నాయి.

# యుఎస్ నుంచి పెరుగుతోన్న చమురు దిగుమతులు

అమెరికా నుంచి భారత చమురు దిగుమతులు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల యుఎస్ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఆంక్షలకు బెదిరి ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశం నుంచి భారీగా చమురు కొనుగోళ్లను పెంచేలా చమురు కంపెనీలపై ఒత్తిడి తెచ్చారని ఇటీవలి వరుస గణంకాలు స్పష్టం చేస్తోన్నాయి. చౌకగా లభించే రష్యా చమురును తగ్గించుకోవడంతో పాటు యుఎస్ నుంచి దిగుమతులను పెంచేశారు. ప్రభుత్వ రంగ రిఫైనరీ సంస్థలైన హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పిసిఎల్), మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్ లిమిటెడ్ (ఎంఆర్‌పిఎల్) సంస్థలు ఇటీవల 50 లక్షల బ్యారెళ్ల చమురును అమెరికా, మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి కొనుగోలు చేశాయని రాయిటర్స్ వెల్లడించింది. ఎంఆర్‌పిఎల్ జనవరి 1–7కాలానికి గాను 10లక్షల బ్యారెళ్ల చమురుకు ఆర్డర్ పెట్టింది. యుఎస్ వెస్ట్ టెక్సాస్, అబుదాబీ నుంచి 20 లక్షల బ్యారెళ్ల చమురును హెచ్‌పిసిఎల్ కొనుగోలు చేసింది. ఈ ఏడాది అక్టోబర్ అమెరికా నుంచి భారత్‌కు గత ఐదేళ్లలో ఎప్పుడూ లేని గరిష్ట స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. భారతదేశం మొత్తం ముడి చమురు దిగుమతుల్లో యుఎస్ వాటా 12 శాతానికి పెరిగింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో ఇది 4.5 శాతంగా ఉంది. డేటా అనలిటిక్స్ సంస్థ కెప్లర్ నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో యుఎస్ నుంచి భారత్ రోజుకు సగటున 5,68,000 బ్యారెల్స్ ముడి చమురును దిగుమతి జరిగింది. 2021 మార్చి తర్వాత ఈ స్థాయిలో దిగుమతులు జరగడం ఇదే మొదటిసారి. సెప్టెంబరులో దిగుమతులైన 2,07,000 బ్యారెల్స్‌తో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ కావడం ఆందోళనకరం. ఇది ట్రంప్ ఆంక్షలకు భారత్ తలొగ్గిందనడానికి నిదర్శనమని నిపుణులు భావిస్తున్నారు.



# 12 దేశాల్లోని ప్రవాసులూ పేటీఎం యాప్ వినియోగించుకోవచ్చు

వినియోగదార్ల చెల్లింపుల అనుభూతిని మరింతగా పెంచేందుకు, సరికొత్తగా పేటీఎం యాప్‌ను తీర్చిదిద్దినట్లు మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ తెలిపింది. రోజు వారీ లావాదేవీల ప్రక్రియను సులభతరం చేసేందుకు, కృత్రిమ మేధ ప్రత్యేకతలను ఈ యాప్‌నకు జోడించింది. నవీకరించిన యాప్‌లో 15కి పైగా కొత్త సదుపాయాలను చేర్చింది. 12 దేశాల్లోని ప్రవాస భారతీయులు సహా దేశవ్యాప్తంగా వినియోగదార్లు తమ చెల్లింపులను వేగంగా చేసేందుకు ఇవి దోహదం చేస్తాయని వివరించింది. ప్రతి చెల్లింపుపై వినియోగదారులకు డిజిటల్ గోల్డ్ రూపేణా రివార్డులు ఇచ్చే సదుపాయాన్ని పేటీఎం తీసుకొచ్చింది. కృత్రిమ మేధను అనుసంధానం చేయడం వల్ల, వినియోగదార్ల చెల్లింపుల ధోరణులను అర్థం చేసుకోవడంతో పాటు, విడివిడిగా బ్యాంకు ఖాతాలను నమోదు చేసుకునే అవసరం లేకుండా.. యూపీఐ అనుసంధానిత బ్యాంకు ఖాతాల్లోని మొత్తం నిల్వ వివరాలను వేగంగా వినియోగదార్లు తెలుసుకోవచ్చని పేటీఎం వివరించింది. మ్యాజిక్ పేస్ట్ సదుపాయం ద్వారా వాట్సప్ మెసేజ్‌లు, ఫేవరేట్ కాంటాక్టుల జాబితా నుంచి బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్ఐ వివరాలను ఆటోమేటిక్‌గా నింపుకోవచ్చని.. తద్వారా వేగంగా చెల్లింపులు చేసే వీలుంటుందని తెలిపింది.

# జియోకు బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్!




ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్‌తో రిలయన్స్ జియో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా జియో కవరేజీ లేని మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను వినియోగించుకోనుంది. ఈ ఇంట్రా సర్కిల్ రోమింగ్‌ను ప్రస్తుతానికి మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వినియోగదారులకు జియో అందుబాటులోకి తెచ్చింది. ఇందుకోసం జియో ఇంట్రా సర్కిల్ రోమింగ్ (ఐసిఆర్) రీఛార్జి ప్లాన్లను ప్రవేశపెట్టింది. 28 రోజుల గడువుతో వస్తున్న ఈ ప్లాన్ల ధరలను రూ.396, రూ.196గా నిర్ణయించింది. ఈ ప్లాన్లు జియో సిగ్నల్ పూర్తిగా లేని సందర్భంలో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఎంచుకున్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. ఇతర ప్రాంతాల్లోనూ ఈ ఐసిఆర్ సేవలను అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సిగల్ సమస్యకు పరిష్కారంగా ఈ ఏడాది జనవరిలో ట్రారు ఇంట్రా సర్కిల్ రోమింగ్ సదుపాయాన్ని ప్రకటించింది. దీంతో జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు తమ సొంత సెల్యులార్ టవర్ల పరిధిలో లేనప్పటికీ ఇతర టెలికం నెట్‌వర్క్‌లను వినియోగించుకోవడానికి వీలుంటుంది.

# ప్రపంచకప్ విజేత రిచాకు చారిత్రక గౌరవం



...టీమిండియాకు ఛాంపియన్ టైటిల్ ...టర్ రిచా ఘోష్‌కు చారిత్రక గౌరవం ...గురిలో రిచా పేరుతో క్రికెట్ స్టేడియం ...ల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రక... కతాలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ...ను వెల్లడించారు. ఈ వేడుకకు భారత ...గంగూలీ, ఝులన్ గోస్వామి హాజరై ...దనలు తెలిపారు.రిచా ఘోష్ పశ్చిమ ... నుంచి ప్రపంచకప్ గెలిచిన తొలి ...ా క్రికెటర్‌గా చరిత్ర సఅష్టించింది. ... అసాధారణ ప్రదర్శనకు గుర్తింపుగా ...ుతితో పాటు ''బంగ భూషణ్'' ...రిచాకు రాష్ట్ర పోలీసు శాఖలో డీఎస్పీ ... పశ్చిమ బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ ... రిచాకు గోల్డెన్ బ్యాట్, గోల్డెన్ బాల్, ...రించింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ...పోషించింది. 24 బంతుల్లో 34 ...నడిపించింది. సెమీఫైనల్లో ఆస్ట్రే... మ్యాచ్‌లో సౌతాఫ్రికాపై 94 పరు...ఖగా నిలిచింది. మొత్తం 8 ... పరుగులు సాధించి, టోర్నీ టాప్ ... నవంబర్ 2న ఫైనల్లో దక్షిణాఫ్రి... ప్రపంచకప్‌ను తొలిసారిగా

రాష్ట్ర ప్రభుత్వం రూ.34 లక్షల నగదు బ... బిరుదును ప్రకటించింది. అదనంగా, ... హొదాను కూడా కేటాయించారు. ... కూడా ఆమెను ఘనంగా సత్కరించింది. ... విలువైన బంగారు గొలుసును బహూక... భారత్ విజయంలో రిచా కీలక పాత్ర... పరుగులు చేసి జట్టును భారీ స్కోర్ దిశగ... లియాపై 16 బంతుల్లో 26 పరుగులు, లీ... గులతో రిచా ప్రదర్శన అంతా టోర్నీ ఆ... ఇన్నింగ్స్‌ల్లో ఆమె 133.52 స్ట్రయిక్‌రేట్‌త... సిక్స్ హిట్టర్‌గా (12 సిక్సర్లు) నిలిచిం... కాను 52 పరుగుల తేడాతో ఓడించి ... కైవసం చేసుకుంది.

# టీ20 ప్రపంచకప్‌పై అభిషేక్ శర్మ ఆసక్తికర కామెంట్స్




టీమిండియా యంగ్ బ్యాటర్ అభి... లోని మాటను చెప్పాడు. అంతర్జా... అడుగుపెట్టినప్పటి నుంచి రికా... కొడుతున్న.. అభిషేక్.. టీ20 ప్రపం... కోసం ఎదురుచూస్తున్నట్లు చెప్పా... కలల టోర్నీ అని అతడు వ్యాఖ్యాని... లోనే 10 వేల అడుగులు ఎలా వేయ... ఎక్సర్‌సైజ్ చేయలేని వారికి ఈజీగ... తగ్గించే వర్కౌట్స్ 'వచ్చే ఏడాది జరి... 2026 నా కెరీర్‌లోనే అతిపెద్ద టోర్నీ... అది నా కలల టోర్నమెంట్. నేను ప్ర... ఉన్నాను. ఒకవేళ నాకు ఈ మెగా ... వస్తే రఫ్ఫాడిస్తా,' అని తన మన... అభిషేక్ శర్మ. కాగా ఐపీఎల్‌లో ... మెరిపించిన అభిషేక్.. ఏకంగా జా... న్నాడు. ఆ తర్వాత మళ్లీ వెనక్కి తి... టీ20 జట్టులో అతడు సుస్థిర స్థానం... క్రీజులోకి వస్తున్న ఈ డ్యాషింగ్ బ్యా...

...ైన టీ20 క్రికెట్‌కు అర్థాన్ని చెబుతూ ...న్నాడు. ఇటీవల ముగిసిన ఆసియాకప్ ... చెలరేగిపోయాడు. ఇక ఆస్ట్రేలియాతో ...ల సిరీస్‌లోనూ టాప్ స్కోరర్‌గా ...గులు స్కోరు చేసి.. ప్లేయర్ ఆఫ్ ది ... అంతేకాకుండా ప్రస్తుతం ఐసీసీ ...ంగ్‌లో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో ... దీంతో నంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా ... కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అతడి ... ఖాతాలో 925 రేటింగ్ పాయింట్స్ ... ఉన్నాయి. ఇక వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్త వేదికల్లో టీ20 ప్రపంచకప్ 2026 జరగనుంది. ఇందులో మొత్తంగా 20 జట్లు పాల్గొంటాయి. ఫిబ్రవరి, మార్చి నెలలో ఈ టోర్నీ జరగనుంది. ఇటీవల భారత్.. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది.


# కాంబినేషన్‌కు తగ్గట్టే తుది జట్టు..



ఎట్టకేలకుమౌనం వీడిన గంభీర్ఇటీవల భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ టీమిండియా తుది జట్టు విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నాడు. అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ వంటి ప్లేయర్లను బెంచ్‌కే పరిమితం చేయడంపై క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతుంది. దీనిపై గంభీర్ ఎట్టకేలకు స్పందించాడు. కాంబినేషన్‌కు తగ్గట్టే తుది జట్టును ఎంపిక చేస్తామని తెలిపాడు. గంభీర్ మాట్లాడిన వీడియోను బీసీసీఐ సోమవారం సోషల్ మీడియాలో పంచుకుంది. 'తుది జట్టు ఎంపిక అనేది కోచ్‌గా నాకు కష్టతరమైన పని. కొన్నిసార్లు బెంచ్‌పై నాణ్యమైన ప్లేయర్లు ఉన్నారని, వారు ప్లేయింగ్ 11కు వారు అర్హులని నాకు తెలుసు. కానీ, ఆ మ్యాచ్‌కు ఆ రోజు సరైన కాంబినేషన్‌ను ఎంపిక చేయాలన్న ఆలోచనతో తుది జట్టును సెలెక్ట్ చేస్తాం.'అని గంభీర్ తెలిపాడు. అలాంటి సమయాల్లో ప్లేయర్లకు అర్థమయ్యేలా చెప్పడం చాలా ముఖ్యమని చెప్పాడు. 'కమ్యూనికేషన్ నిజాయితీగా, స్పష్టంగా ఉండాలి. నువ్వు ఆడటం లేదని ఏ ప్లేయర్లకైనా చెప్పడం కొన్నిసార్లు చాలా కష్టం. కోచ్‌కు, ప్లేయర్ మధ్య అది కష్టతరమైన సంభాషణ అవుతుంది. ప్లేయింగ్ 11కు అర్హత ఉన్నప్పటికీ ఆడకపోతే ప్లేయర్ కచ్చితంగా నిరాశకు గురవుతాడు. అప్పుడు నిజాయితీతో ముక్కుసూటిగా చెప్పడం తప్ప ఏం చేయలేం.'అని తెలిపాడు.

## పంత్, జురెల్‌కు చోటుపై కోచ్, కెప్టెన్ మల్లగుల్లాలు

దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌కు రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్‌లకు చోటు కల్పించడంపై టీమిండియా కోచ్, కెప్టెన్ మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌లో వీరిద్దరూ ఆడతారని, వీరిద్దరి చోటు కల్పిస్తే ఎవరెవరిని బెంచ్‌కి పరిమితం చేయాలనే అంశంపై వీరు సుదీర్ఘ చర్చలు జరుపుతున్నట్లు మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. వీరిద్దరూ వికెట్ కీపర్ కోటాలో పోటీపడుతుండడమే ఇందుకు ప్రధాన కారణం. దక్షిణాఫ్రికా–ఎతో జరిగిన రెండో అనధికారిక టెస్ట్‌లో వీరిద్దరూ ఫామ్‌లోకి సెంచరీ, అర్ధసెంచరీలతో రాణించారు. వికెట్ కీపర్, వైస్ కెప్టెన్ హొదాలో రిషబ్ పంత్‌కు తొలిటెస్ట్‌లో చోటు దక్కవచ్చని, కానీ దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో రాణించిన జురెల్‌కు తప్పక చోటు దక్కాలని తాను కోరుకుంటున్నానని ఆకాశ్ చోప్రా తెలిపాడు. వీరికి చోటు కల్పించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తే.. సాయి సుదర్శన్, నితీశ్‌కుమార్ రెడ్డిలలో ఒకరు బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. 3వ స్థానంలో బ్యాటింగ్‌కు సాయి సుదర్శన్ సరిపోతాడని, లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు మాత్రమే నితీశ్ కుమార్ రెడ్డి ఉపయోగడపతాడని, ఈ క్రమంలో తాను సాయి సుదర్శన్ తొలి టెస్ట్ ఆడాలని కోరుకుంటున్నానని తెలిపాడు. భారత్ వేదికగా జరిగే టి20 ప్రపంచకప్‌కు ఆటగాళ్లు సన్నద్ధం కావాలని టీమిం డియా కోచ్ గౌతం గంభీర్ ఆటగాళ్లకు దిశా నిర్దేశం చేశాడు. ఇంకా మూడు నెలల సమయం మాత్రమే మిగిలిఉందని, ఆటగాళ్లు ప్రపంచకప్ కోసం పూర్తి గా సన్నద్ధం కావాలని, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలని ఆటగాళ్లకు పలు కీలక సూచనలు చేశాడు. కోచ్ గౌతం గంభీర్ మాట్లాడిన వీడియో క్లిప్‌ను బిసిసిఐ సోమవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'మా డ్రెస్సింగ్ రూం పారదర్శకంగా ఉంది. దాన్ని కొనసాగించాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నాం. టి20 వరల్డ్ కప్ కోసం పూర్తిగా సన్నద్ధం కావాల్సి ఉంది. మన చేతిలో ఇంకా మూడు నెలల సమయం మాత్రమే ఉంది.




## రాజస్తాన్‌కు కొత్త కెప్టెన్ వచ్చేశాడు?

రాజస్తాన్ జట్టులో కీలక మార్పులు జరగనున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో రాజస్తాన్ జట్టుకు సంబంధించిన సంజు శాంసన్ చెన్నై జట్టులోకి వెళ్లనున్నాడు.ఈ మేరకు ఇప్పటికే ట్రేడింగ్ ప్రక్రియ కూడా పూర్తయింది. సంజు స్థానంలో రవీంద్ర జడేజాతో పాటు సామ్ కరణ్ చెన్నై జట్టు నుంచి రాజస్తాన్ లోకి వస్తారు. దీంతో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ ఎవరు అనేదానిపైన సందిగ్ధత నెలకొంది. కచ్చితంగా యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ ఇద్దరిలో ఒకరికి కెప్టెన్సీ వస్తుందని నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. రియాన్ పరాగ్ లాంటి చెత్త ప్లేయర్ కు కెప్టెన్సీ ఇవ్వకూడదని, గత సీజన్ లో అతడు కెప్టెన్ గా వ్యవహరించినా, ప్రయోజనం లేదని ఫ్యాన్స్ మండిపడుతున్నారు. దీంతో యశస్వి జైస్వాల్ అలాగే ధ్రువ్ జురెల్ ఇద్దరిలో ఒకరికి కెప్టెన్సీ వస్తుందని అంటున్నారు. ఇక అటు చెన్నైలో సంజు ఫ్యూచర్ కెప్టెన్‌గా ఎదిగే ఛాన్స్ ఉంది. కాలం కలిసి వస్తే, వచ్చే సంవత్సరమే కెప్టెన్ అవుతాడని అంటున్నారు.




# చక్కని ఆరోగ్యం

## ఆరోగ్యంగా ఉండాలంటే.. అసలు ఏ టైంలో భోజనం చేయాలి?



రోజువారీ ఉరుకుల పరుగుల జీవనంలో సరైన భోజన సమయాలను పాటించడం చాలా ముఖ్యం. ఉదయం 7–8 గంటల మధ్య అల్పాహారం, మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల మధ్య భోజనం, సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య రాత్రి భోజనం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. శక్తిని అందిస్తుంది. అలసట, ఒత్తిడిని తగ్గిస్తుంది. సమయానికి తినడం శారీరక, మానసిక అభివృద్ధిని మెరుగుపరుస్తుంది.. నేటి బిజీ జీవితంలో, భోజన సమయాలను పాటించడం నిజంగా పెద్ద సవాలు. కానీ మనలో చాలా మందికి అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం చేయడానికి సరైన సమయం ఏమిటో తెలియదు. సరైన సమయంలో తినడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది అలసట, ఒత్తిడి, చిరాకు వంటి సమస్యల నుండి బయటపడటానికి కూడా మీకు సహాయపడుతుంది. సరైన భోజన సమయాలను పాటించడం పాఠశాలకు వెళ్లే పిల్లల నుంచి పెద్దలు నేర్చుకోవాలి. ఎందుకంటే పిల్లలు సమయానికి తింటారు. అందుకే వారి శారీరక, మానసిక అభివృద్ధి బాగుంటుంది. అలాగే వారి శరీరం ఎల్లప్పుడూ శక్తిని నిలుపుకుంటుంది. అల్పాహారం.. రోజులో అతి ముఖ్యమైన భోజనం. అల్పాహారం ఎల్లప్పుడూ ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య తీసుకోవాలి. ప్రతి ఉదయం నిద్రలేచిన 30 నిమిషాల లోపు తేలికైనది ఏదైనా తినాలి. సమయానికి అల్పాహారం తీసుకోవడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కానీ ఉదయం 10 గంటల తర్వాత అల్పాహారం తినకుండా ఉండాలి. ఉదయం భోజనం శరీరానికి రోజంతా పనిచేయడానికి శక్తిని ఇస్తుంది. ఇక భోజనం చేయడానికి ఉత్తమ సమయం మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల మధ్య. ఈ సమయంలో మీరు భోజనం చేయాలి. అల్పాహారం, భోజనం మధ్య కనీసం 4 గంటల విరామం ఉండాలి. దీనివల్ల మొదటి భోజనం సరిగ్గా జీర్ణమవుతుంది. సాయంత్రం 4 గంటల తర్వాత ఏమీ తినకూడదు. రాత్రి భోజనం తేలికగా ఉండాలి. దీన్ని నిద్రవేళకు ముందు తీసుకోవాలి. సాధారణంగా సాయంత్రం 6 నుండి 8 గంటల మధ్య తినడం ఉత్తమం. పడుకునే ముందు 3 గంటల ముందు తినడం అవసరం.

## ఉదయం చల్లని నీటితో ముఖం కడిగితే ఏమవుతుంది?



మనందరికీ ఉదయం నిద్ర లేవగానే చల్లటి నీటితో ముఖం కడుక్కోవడం అలవాటు. ఇది కేవలం అలవాటు మాత్రమే కాదు, దీని వెనుక మన చర్మానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అద్భుతమైన ప్రయోజనాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చర్మం బిగుతుగా: చల్లటి నీరు చర్మ రంధ్రాలను తాత్కాలికంగా బిగుతుగా చేస్తుంది. దీనివల్ల మురికి, నూనె రంధ్రాలలో పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. ఫలితంగా చర్మం మరింత మృదువుగా కనిపిస్తుంది. తక్షణ శక్తి, ఉత్సాహం: ముఖంపై చల్లటి నీటి షాక్ తగలగానే, శరీరంలో రక్త ప్రసరణ పెరుగుతుంది.నరాలు ఉత్తేజితమవుతాయి. ఇది నిద్ర మత్తును త్వరగా తొలగించి.. తక్షణమే మేల్కొలపడానికి, రోజంతా ఉల్లాసంగా ఉండటానికి సహాయపడుతుంది. వాపును తగ్గిస్తుంది: చల్లని నీరు కళ్ల కింద వాపు, తేలికపాటి ఎరుపుదనాన్ని తగ్గించడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది చర్మంలోని రక్త నాళాలను తాత్కాలికంగా సంకోచింపజేసి వాపును తక్షణమే తగ్గిస్తుంది. చర్మపు సహజ నూనెలు: వేడి నీరు చర్మం సహజ నూనెలను తొలగించి పొడిబారేలా చేస్తుంది. అయితే, చల్లటి నీరు ఆ నూనెలను సంరక్షిస్తుంది. ఇది చర్మం పొడిబారకుండా నిరోధించడానికి మరియు ఆరోగ్యంగా తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సహజమైన మెరుపు : చల్లటి నీటిని ముఖంపై ఉపయోగించినప్పుడు, రక్త ప్రసరణ తక్షణమే పెరుగుతుంది. ఈ మెరుగైన రక్త ప్రవాహం చర్మానికి సహజమైన గులాబీ మెరుపును ఇస్తుంది. రోజంతా తాజాగా, కాంతివంతంగా కనిపించడంలో సహాయపడుతుంది.

## ముల్లంగి తింటే రోగాలు మాయ


శీతాకాలం వచ్చేసింది. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా మన చుట్టూ ఉన్న అనేక విషయాలు మారుతాయి. ముఖ్యంగా శీతాకాలంలో మార్కెట్‌లో కొన్ని కూరగాయలు అందుబాటులోకి వస్తాయి. వాటిల్లో ముల్లంగి ఒకటి. చాలా మంది ముల్లంగిని సలాడ్‌లుగా తినడానికి ఇష్టపడతారు. దీని ఆకులను కూరల తయారీకి ఉపయోగిస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. శీతాకాలం వచ్చేసింది. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా మన చుట్టూ ఉన్న అనేక విషయాలు మారుతాయి. ముఖ్యంగా శీతాకాలంలో మార్కెట్‌లో కొన్ని కూరగాయలు అందుబాటులోకి వస్తాయి. వాటిల్లో ముల్లంగి ఒకటి. చాలా మంది ముల్లంగిని సలాడ్‌లుగా తినడానికి ఇష్టపడతారు. దీని ఆకులను కూరల తయారీకి ఉపయోగిస్తారు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ముల్లంగిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముల్లంగిలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో విటమిన్ సి, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటి పోషకాలు ఉంటాయి. వీటిల్లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, గ్లూకోసినోలేట్‌లు కూడా ఉంటాయి. అయితే రాత్రిపూట ముల్లంగిని తినకూడదు. ఎందుకంటే ముల్లంగి వెచ్చదనం, చల్లదనం రెండింటినీ కలిగి ఉంటుంది. అందుకే జలుబు ఉన్నవారు రాత్రిపూట ముల్లంగిని తినకూడదు. ఒక వ్యక్తి 2–3 నెలలు క్రమం తప్పకుండా ముల్లంగి తింటే వారు ఎప్పటికీ అనారోగ్యానికి గురికారు. ముల్లంగి తినడం వల్ల కాలేయం, మూత్రపిండాలు, పేగులు, ఊపిరితిత్తులు, గుండె, మొత్తం జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ముల్లంగి తినడం వల్ల బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇది వాత, పిత్త రుగ్మతలను సైతం నివారించడంలో సహాయపడుతుంది. ఇది అధిక రక్తపోటు, మధుమేహంతో సహా



వివిధ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ముల్లంగి ఒంట్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో భలేగా పనిచేస్తుంది. ముల్లంగి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఉదయం ఖాళీ కడుపుతో ముల్లంగి తినడం వల్ల జీర్ణవ్యవస్థ పరిపూర్ణ స్థితికి చేరుకుంటుంది. అయితే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ముల్లంగి తినలేకపోతే దానిని రోజులో ఎప్పుడైనా ఉప్పుతో కలిపి మిల్లెట్ బ్రెడ్‌తో తినవచ్చు.

## ఈ ఆకు చేసే అద్భుతాలు..

తమలపాకు పూజలకే కాదు, మన ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, నోటి దుర్వాసన తగ్గిస్తుంది. చిగుళ్లను కాపాడుతుంది. ముఖ్యంగా ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి, గుండె, కాలేయాన్ని రక్షించడానికి తోడ్పడుతుంది. తమలపాకు మన సంస్కృతిలో ముఖ్యమైనది. ఇది కేవలం పూజలకు, శుభకార్యాలకు మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. దీనిలో ఉన్న మంచి గుణాల కారణంగా దీనిని ఔషధంగా కూడా వాడుకోవచ్చు. తమలపాకు పాన్ ఆరోగ్యానికి హానికరం అయినప్పటికీ కేవలం తమలపాకు మాత్రమే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. జర్నల్‌లో ప్రచురించబడిన అధ్యయనం ప్రకారం.. తమలపాకుల్లో అనేక రకాల బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయని తెలిసింది. పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, యూజినాల్, చావిబెటాల్, సినోల్ వంటి ముఖ్యమైన నూనెలు తమలపాకులో ఉంటాయి. తక్కువ మొత్తంలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్ సి, కెరోటినాయిడ్లు కూడా రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తాయి. తమలపాకులలో ఉండే అధిక స్థాయి యాంటీఆక్సిడెంట్లు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. వాటి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి, కణజాల చికాకును తగ్గించడంలో సహాయపడతాయి. ఆర్థరైటిస్ వంటి పరిస్థితులకు కూడా ఇవి మద్దతునిస్తాయి. సాంప్రదాయకంగా తమలపాకులను నమలడం ద్వారా నోరు తాజాగా ఉండి, పరిశుభ్రత పెరుగుతుంది. ఆకుల్లోని యాంటీ బాక్టీరియల్ సమ్మేళనాలు దుర్వాసన, చిగుళ్ల వాపు మరియు దంత క్షయం కలిగించే హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తాయి. భోజనం తర్వాత తమలపాకులను తీసుకోవడం వల్ల లాలాజల స్రావం ప్రేరేపించబడి, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది. తమలపాకులోని సమ్మేళనాలు కడుపు పొరను రక్షించి, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి. తమలపాకులలోని సమ్మేళనాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో, ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని పరిశోధన సూచిస్తుంది. ఇది మధుమేహం, సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. తమలపాకులు ముఖ్యమైన అవయవాలకు మద్దతు ఇచ్చే సామర్థ్యాన్ని చూపించాయి. తమలపాకు శరీరాన్ని డీటాక్సిఫై చేసి, కాలేయాన్ని



ఆక్సీకరణ నష్టం నుండి కాపాడతాయి. గుండె: కొలెస్ట్రాల్, లిపిడ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. మెదడు: యాంటీఆక్సిడెంట్ సమ్మేళనాలు మెదడు కణాలను రక్షించి, అభిజ్ఞా పనితీరుకు మద్దతు ఇస్తాయి. గాయాలు త్వరగా నయంతమలపాకులు బలమైన యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటాయి. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి , వేగంగా నయం కావడానికి సాంప్రదాయకంగా తమలపాకులను చూర్ణం చేసి గాయాలు, కాలిన గాయాలు, కీటకాల కాటుకు నేరుగా పూస్తారు.

## శొంఠితో ఇన్ని లాభాలా..?

మీరు కూడా చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబులను నివారించాలనుకుంటే మీ వంటగదిలో సులభంగా లభించే సోంఠిని ఉపయోగించవచ్చు. అల్లం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందో సోంఠి కూడా అంతే ఆరోగ్యకరమైనది. దీనిలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, సోడియం, విటమిన్లు ఎ, సి, జింక్, ఫోలేట్, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. పాలు, టీలో డ్రై జింజర్‌ను ఉపయోగించడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. శొంఠిలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులను నివారించడంలో శొంఠి అద్భుతంగా పనిచేస్తుంది. జలుబు చేసినప్పుడు శొంఠి పొడిని నీళ్లలో కలిపి మరగబెట్టి తాగితే ఉపశమనం కలిగిస్తుంది. అలాగే మరుగుతున్న టీ లేదా కాఫీలో శొంఠి పొడి కలిపి తీసుకుంటే.. మేలు జరుగుతుంది. శొంఠిలో ఉండే రోగ నిరోధక శక్తి ఇమ్యూనిటీని పెంచుతుంది. ఫలితంగా వివిధ రకాల వ్యాధులకు చెక్ చెప్పవచ్చు అంటున్నారు నిపుణులు. శొంఠి మహిళలకు చాలా ప్రయోజనకరం. పీరియడ్స్ సమయంలో నొప్పులు, క్రాంప్స్ తగ్గించేందుకు శొంఠి అద్భుతంగా పనిచేస్తుంది. సొంఠి తినడం వల్ల శరీరం మెటబోలింజం వేగవంతమవుతుంది అంటున్నారు నిపుణులు. ఫలితంగా బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. బరువు తగ్గించే ప్రక్రియలో సొంఠి అద్భుతంగా పనిచేస్తుంది. కీళ్ల నొప్పులకు కూడా శొంఠి సరైన పరిష్కారం అంటున్నారు.. సొంఠి తినడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చు. శొంఠిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే జలుబు, దగ్గు, గొంతులో గరగర సమస్యలుంటే అద్భుతంగా పనిచేస్తుంది. శొంఠి తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమౌతుంది. అంతేకాకుండా కడుపులో గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలు దూరమవుతాయి. సొంఠి వాతాన్ని సమతుల్యం చేస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్య ఉంటే.. గోరువెచ్చని నీటిలో శొంఠి పొడి వేసుకుని తాగితే.. ఉపశమనం లభిస్తుంది. శొంఠితో ఇన్ని లాభాలా..? మీరు కూడా చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, జలుబులను నివారించాలనుకుంటే మీ వంటగదిలో సులభంగా లభించే సోంఠిని ఉపయోగించవచ్చు. అల్లం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందో సోంఠి కూడా అంతే ఆరోగ్యకరమైనది. దీనిలో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, సోడియం, విటమిన్లు ఎ, సి, జింక్, ఫోలేట్, కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. పాలు, టీలో డ్రై జింజర్‌ను ఉపయోగించడం వల్ల రోగనిరోధక శక్తిని బలోపేతం చేయవచ్చు. శొంఠిలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులను నివారించడంలో శొంఠి అద్భుతంగా పనిచేస్తుంది.జలుబు చేసినప్పుడు శొంఠి పొడిని నీళ్లలో కలిపి మరగబెట్టి తాగితే ఉపశమనం కలిగిస్తుంది. అలాగే మరుగుతున్న టీ లేదా కాఫీలో శొంఠి పొడి కలిపి తీసుకుంటే.. మేలు జరుగుతుంది. శొంఠిలో ఉండే రోగ నిరోధక శక్తి ఇమ్యూనిటీని పెంచుతుంది. ఫలితంగా వివిధరకాల వ్యాధులకు చెక్ చెప్పవచ్చు అంటున్నారు నిపుణులు. శొంఠి మహిళలకు చాలా ప్రయోజనకరం.



## నిద్ర లేకుండా మనిషి ఎన్ని రోజులు ఉండగలడు?

నిద్ర అనేది మానవ శరీరానికి, మెదడుకు అత్యంత ప్రాథమిక అవసరం. ఒక రోజు సరిగా నిద్ర లేకపోయినా అనారోగ్యంగా, చిరాకుగా అనిపిస్తుంది. సరైన నిద్ర లేకపోతే మానసిక సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే శరీరానికి, మనసుకు విశ్రాంతినిచ్చే నిద్ర చాలా అవసరం. అయితే ఒక వ్యక్తి నిరంతరం నిద్ర లేకుండా ఎంతకాలం మేల్కొని ఉండగలడు అనే ప్రశ్నపై చాలా అధ్యయనాలు జరిగాయి. ఒక వ్యక్తి నిద్ర లేకుండా ఎంతకాలం జీవించగలడో ఏ పరిశోధన కూడా ఖచ్చితంగా నిర్ధారించలేకపోయింది. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్ ప్రకారం.. నిద్ర లేకుండా అత్యధిక కాలం మేల్కొని ఉన్న రికార్డు రాబర్ట్ మెక్‌డొనాల్డ్ పేరిట ఉండేది. అతడు 18 రోజులు, 21 గంటలు, 40 నిమిషాల పాటు నిద్ర పోలేదు. ఈ సుదీర్ఘ కాలం నిద్ర లేమి కారణంగా రాబర్ట్ మెక్‌డొనాల్డ్ ఆరోగ్యంపై అనేక ప్రతికూల ప్రభావాలు కనిపించాయి. దీని తీవ్రత కారణంగా గిన్నిస్ సంస్థ 1997లోనే ఈ వర్గాన్ని పూర్తిగా నిలిపివేసింది. నిద్ర లేకపోవడం వల్ల ఏ వయస్సు వారికైనా తీవ్రమైన పరిణామాలు ఎదురుకావచ్చని ఆస్ట్రేలియన్ ప్రభుత్వ ఆరోగ్య వెబ్‌సైట్ వెల్లడించింది. నిద్ర లేకపోవడం వల్ల ఆలోచనా సామర్థ్యం తగ్గడం, తీవ్రమైన మానసిక స్థితి మార్పులు, చిరాకు, కోపం వంటివి వస్తాయి.తక్కువ శక్తి, బలహీనమైన రోగనిరోధక శక్తి సమస్యలు తలెత్తుతాయి. దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా లేకపోలేదు. అధిక రక్తపోటు, మధుమేహం, బరువు పెరగడం లేదా ఊబకాయం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. శారీరక సమతుల్యత క్షీణించడం, లైంగిక సామర్థ్యం కోల్పోవడం వంటి సమస్యలు వస్తాయి. సాధారణంగా 24 గంటలు నిద్ర లేకపోతే ఆవలించడం, కొద్దిగా శక్తి లేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ 24 గంటల కంటే ఎక్కువసేపు మేల్కొని ఉంటే, ఈ లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. మెదడు పనితీరు, ఏ కాగ్రత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం పెరుగుతుంది. నిద్రకు చిట్కాలు: ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కోవడం అలవాటు చేసుకోండి. పడుకునే గదిని నిశ్శబ్దంగా, చీకటిగా, సౌకర్యవంతంగా, సరైన ఉష్ణోగ్రతలో ఉంచండి. టీవీ, కంప్యూటర్, ఫోన్‌లను పడుకునే గదికి దూరంగా ఉంచండి. పడుకునే ముందు భారీ భోజనం, కెఫిన్, ఆల్కహాల్ తీసుకోకండి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. పడుకునే ముందు పొగాకు తినడం లేదా సిగరెట్లు కాల్చడం పూర్తిగా మానుకోండి.



# సినిమా

## ఇండిస్ట్రీలో తీవ్ర విషాదం..
# ప్రముఖ హీరో కన్నుమూత

వరుస విషాదాలతో ఇండస్ట్రీలోని సెలబ్రిటీలు ఒక్కరొక్కరిగా తిరిగి రాని లోకాలకు వెళ్లిపోతున్నారు. గత కొద్ది రోజులుగా చాలామంది సడన్‌గా గుండెపోటుతో మరణిస్తుంటే.. మరికొందరు అనారోగ్య సమస్యలు తలెత్తి ఆదుకునే వాళ్లు లేక కొందరు చనిపోతున్నారు. తాజాగా, ఇండస్ట్రీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తమిళ హీరో అభినయ్ కింగర్ తుదిశ్వాస విడిచాడు. కొన్నేళ్లుగా కాలేయ వ్యాధితో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ సోమవారం ప్రాణాలు కోల్పోయారు. ఇందుకు సంబంధించిన పోస్టులు నెట్టింట వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న వారంతా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. అరుముగ్, ఆరోహణం, నక్సెస్ వంటి చిత్రాల్లో నటించిన ఆయన చివరగా 'వల్ల వకుక్కు పుల్లం ఆయుధం' చిత్రంలో కనిపించారు. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరం అయి తన అనారోగ్యానికి చికిత్స తీసుకున్నారు. ఇక ఇటీవల తన మరణాన్ని అంచనా వేస్తూ ఓ వీడియో కూడా షేర్ చేశాడు. అందులో ఏడాదిన్నర మాత్రమే బుతుకుతానని డాక్టర్లు చెప్పారని చెప్పాడు. ఈ వీడియో వచ్చిన మూడు నెలలకే మరణించడం గమనార్హం. ఆరోగ్యం క్షీణించడం వల్లే ప్రాణాలు కోల్పోయాడు...




## ప్రభాస్ హీరోయిన్లకు
# ఇది మామూలే

పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్‌తో పని చేసిన వాళ్లందరూ అతడి గురించి సోషల్ మీడియాలో లేదా ఇంటర్వ్యూల్లో కచ్చితంగా చెప్పే విషయం ఒకటుంటుంది. అదే.. తమ ఇంటి వంటలతో అతను అందించే విందు. తాను పని చేసే యూనిట్లో దాదాపుగా ముఖ్యులందరికీ తమ ఇంటి వంటలు రుచి చూపించకుండా ఉండడు ప్రభాస్. ప్రభాస్ వల్ల తమ డైట్ ప్లాన్లు దెబ్బ తిన్నాయని.. కడుపు ఉబ్బిపోయేలా తిండి పెట్టి చంపేస్తాడని సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు కోస్టార్లు. ఈ జాబితాలోకి కొత్తగా ఇంకో పేరు చేరింది. 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్‌తో జట్టు కట్టిన కొత్త కథానాయిక ఇమాన్వి కూడా ప్రభాస్ ఫుడ్ లవ్‌ను రుచి చూసింది. దీని మీద మాండేటరీ పోస్టు పెట్టేసింది. 'ఫౌజీ' షఉటింగ్ టైంలో ప్రభాస్ ఇంటి నుంచి తెప్పించి వడ్డించిన నాన్ వెజ్, వెజ్ వంటకాలను వీడియో తీసి తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో షేర్ చేసిన ఇమాన్వి.. కడుపు పేలిపోయేలా ఈ వంటకాలను తిన్నట్లు కామెంట్ చేసింది. ఇలా ఎంతోమంది ఆర్టిస్టులు, టెక్నీషియన్లు ప్రభాస్ ఇంటి వంటకాలు తిని బాబోరు అన్న వాళ్లే. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అయిన ఇమాన్వి తన వీడియోలతోనే 'ఫౌజీ' దర్శకుడు హను రాఘవపూడి కళ్లలో పడింది. ఇలాంటి నేపథ్యం ఉన్న కొత్త అమ్మాయిని ప్రభాస్ లాంటి టాప్ స్టార్‌కు జోడీగా తీసుకోవడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. ఐతే ఇమాన్వి టాలెంట్ తెలిసిన వాళ్లు.. తనేంటో 'ఫౌజీ' సినిమా రిలీజైన పుడు తెలుస్తుందని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. 1930–40 మధ్య నేపథ్యంతో తెర కెక్కుతోంది. .



## మహాశయా..
## సరైన దారికి వచ్చారు



మాస్ మహారాజా రవితేజ గత కొన్నేళ్లుగా చేస్తున్న మాస్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద అడ్డంగా బోల్తా కొడుతున్నాయి. ఒక్క ధమాకా తప్ప మిగిలినవన్నీ తీవ్రంగా నిరాశ పరిచాయి. ఇటీవలే వచ్చిన మాస్ జాతర మరీ అన్యాయం. ప్రీమియర్ షో నుంచే నెగటివ్ టాక్ మూటగట్టు కుంది. అయినా సరే నిన్న వీకెండ్ మెయిన్ సెంటర్స్ లో హౌస్ ఫుల్స్ నమోదు చేయడం చూస్తే జనం మాస్ ఎంటర్ టైనర్స్ కోసం ఎంతగా కరువులో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఒకవేళ ఇది కనక బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకుని ఉంటే కనీసం రెండు వారాలు భారీ నెంబర్లు నమోద య్యేవి. మంచి అవకాశం చేతులారా వృథా అయ్యింది. ఇది పక్కనపె డితే రవితేజ కొత్త సినిమా భర్త మహాశయులకు విజ్ఞప్తి సంక్రాంతి విడు దలకు రెడీ అవుతోంది. టైటిల్ రివీల్ సందర్భంగా చిన్న టీజర్ వదిలారు. అందులో కాన్సెప్ట్ ఏంటో చెప్పారు. ఇద్దరు అమ్మాయిలు జీవితంలో ఉన్న ఒక ఉద్యోగికి పెద్ద సంకటం వచ్చి పడుతుంది. ఎవరిని అడిగినా ఆఖరికి ఏఐ టెక్నాలజీ వాడినా సమాధానం దొరకదు. అసలా ప్రశ్న ఏంటి, అతను ఎదురుకున్న ఆ ఇబ్బంది ఏంటనేది తెరమీద చూడాలి. తన రెగ్యులర్ స్టైల్‌కి భిన్నంగా రవితేజ పూర్తిగా క్లాస్ టచ్ తీసుకున్నాడు. ఆశికా రంగనాథ్, డింపుల్ హయాతి మధ్య నలిగిపోయే నారీనారీ నడుమ మురారిగా అలరించబోతున్నాడు. ఇప్పుడీ మార్పు మంచిదే. ఎందుకంటే ఫ్యామిలీ ఆడియన్స్ కి మళ్ళీ దగ్గరవ్వాలంటే ఇలాంటి కథలే ఎంచుకోవాలి. వరస ఫ్లాపులు తన మార్కెట్ ని ప్రభావితం చేసి ఉండొచ్చేమో కానీ ఇమేజ్ ని కాదు. సో భర్త మహా శయులకు విజ్ఞప్తి మంచి నిర్ణయమే కిషోర్ తిరుమల దర్శకత్వం వహించిన ఈ ఎంటర్ టైనర్ లో పెద్ద క్యాస్టింగే ఉంది.

## సారీ చెప్పినా క్షమించని హీరోయి



తెలుగులో 'శ్రీదేవి శోభన్ బాబు' అనే సినిమాలో నటించిన తమిళ కథానాయిక గౌరి కిషన్ పేరు ఇటీవల సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఒక సినిమా ప్రమోషన్ కోసం మీడియాను కలిసిన ఆమెను.. ఆర్.ఎస్.కార్తీక్ అనే సీనియర్ తమిళ సినీ జర్నలిస్టు అడిగిన ప్రశ్న దుమారం రేపింది. మీ బరువు ఎంత.. ఈ మధ్య వెయిట్ పెరిగినట్లున్నారే అని ఆ జర్నలిస్టు అడగ్గా.. నేనెందుకు నా వెయిట్ చెప్పాలి అంటూ ఆమె ఫైర్ అయింది. ఇది అసలు జర్నలిజమే కాదంటూ ఆమె ఆ జర్నలిస్టుతో చాలా సేపు వాగ్వాదానికి దిగింది. ఆ జర్నలిస్టు కూడా గట్టిగానే ఎదురుదాడి చేశాడు. ఐతే సోషల్ మీడియా పూర్తిగా గౌరి వైపే నిలిచింది. ఇవేం ప్రశ్నలు అంటూ ఆ జర్నలిస్టు తీరును అందరూ దుయ్యబట్టారు. అలాంటి ప్రశ్నలు అడ గడమే తప్పంటే.. మళ్లీ వాదించడమా అంటూ ఆయన్ని నిలదీ శారు. ఈ విషయమై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ జర్నలిస్టు గౌరి కిషన్‌కు సారీ చెబుతూ ఒక వీడియో కూడా చేయాల్సి వచ్చింది.కానీ బేషర తుగా క్షమాపణ చెప్పకుండా.. తన ప్రశ్నను తప్పుగా అర్థం చేసుకున్నారంటూ ఆయన ఈ వివరణలో పేర్కొన్నాడు. దీంతో గౌరి కిషన్‌కు ఇంకా కోపం వచ్చింది. ఇదసలు క్షమాపణ లాగే లేదని.. దీన్ని తాను అంగీకరించనని ఆమె తేల్చి చెప్పింది. ఆయన ప్రశ్నను తప్పుగా అర్థం చేసుకున్నానని చెప్పడం.. బాడీ షేమింగ్ చేయలేదు అనడం.. అది సరదాగా అన్న ప్రశ్న అనడంపై ఆమె అభ్యంతరం వ్యక్త ంచేసింది. ఇంకా బెటర్‌గా ట్రై చేయండి కార్తీక్ అంటూ ఘాటుగా బదులిచ్చింది గౌరి కిషన్.

# ధృవపత్రాలు లేకపోయినా ఇంటి నెంబర్ కేటాయింపు.

## - ఇంటి నెంబర్ కేటాయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.



మధిర నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలో ఉన్న తన స్థలానికి మధిర మున్సిపల్ అధికారులు అక్రమార్కులకు ఇంటి నంబర్ ఇచ్చారంటూ రిటైర్డ్ ఎంఈఓ, స్థల యజమాని అనుమోలు భాస్కరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మధిర టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాధిత స్థల యజమాని మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 221లో 254.8 చదరపు గజాల స్థలాన్ని 12 ఫిబ్రవరి 2008 లో చెరుకుమల్లి వెంకటేశ్వరరావు ఆయన పూర్వీకుల నుండి వారికి సక్రమించిన ఆస్తిని కిలారు మార్కండయ్య, గూడపాటి అనుసూర్య కొనుగోలు చేసినట్లు తెలిపారు. దానికి సంబంధించిన డ్యాకుమెంట్ నంబర్ 905/2008 ఆఫ్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ మధిర రిజిస్ట్రేషన్ పొందారన్నారు.ఆ తరువాత 2020 జనవరి 29న కిలారు మార్కండేయ, గూడపాటి అనసూర్య పార్టిషన్ చేసుకున్నట్లు తెలిపారు. మార్కండేయ్య 390/2020, గూడపాటి అనుసూర్య 390 / 2020 సబ్ రిజిస్టార్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న డ్యాకుమెంట్ల ఉన్నట్లు తెలిపారు. గూడపాటి అనుసూర్యకు సంబంధించిన ఇంటి స్థలాన్ని గింజుపల్లి శంకరయ్యకు గిఫ్ట్ డీడ్ 393/2020 సబ్ రిజిస్టార్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. ఈ స్థలాన్ని 18 సెప్టెంబర్ 2024న గింజుపల్లి శంకరయ్య, కిలారు మార్కండేయలు దగ్గర్నుంచి తాను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు భాస్కరరావు విలేకర్లుకి తెలిపారు. దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డ్యాకుమెంట్ నంబర్ 2776/2024 గల పత్రాలను వెల్లడించారు.తన ఇంటి నిర్మాణం కోసం మధిర మున్సిపాలిటీ నుండి అనుమతులు పొంది ఇంటి నిర్మాణాన్ని చేపట్టేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. ఈ స్థలంలో రూ.25 వేల టోకెన్ అమౌంట్ చెల్లించి మున్సిపాలిటీ కార్యాలయం నందు అక్రమ మార్గంలో అక్రమార్కుడు ఇంటి నిర్మాణాలు లేకుండా ఇంటి నంబర్‌ను పొందినట్లు తెలిపారు. మధిరకు చెందిన చెరుకూరి నాగార్జున అనే వ్యక్తికి ఎలాంటి ఒరిజినల్ డ్యాకుమెంట్లు, రిజిస్ట్రేషన్ లేకుండా మున్సిపల్ అధికారులు ఎలా ఇంటి నెంబర్ను కేటాయిస్తారని ఆయన ప్రశ్నించారు. తన స్థలంలో అక్రమ మార్గంలో నాగార్జునకు 6 -31/సి/1 ఇంటి నంబర్ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులపై రాత పూర్వకంగా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి తగిన విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని, మధిర మున్సిపాలిటీలో ఉన్న అవినీతి అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. దీనిపై మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ను వివరణ కోరగా ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నదని, కోర్టు ఇచ్చే ఆదేశాల మేరకు పని చేస్తామని ఆయన తెలిపారు.

# విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించాలి

## - ఎంఈఓ సలీం షరీఫ్



కోదాడ నవంబర్ 11 (వుదయం ప్రతినిధి):విద్యార్థులు తాము ఎంచుకున్న క్రీడలలో జాతీయ స్థాయిలో రాణించాలని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ బాలికల ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో రాణించిన క్రీడాకారుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యం ఈ ఓ సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి సుశీల భాయ్, పీఈటి నీరజ, అధ్యాపకులు మందా శ్రీనివాస్, మాతంగి సైదులు, ఎం కళ్యాణ్ బాబు, జాతీయ వాలీబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో విస్తృత తనిఖీలు.



కోదాడ నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం జరిగిన బాంబు పేలుడు సంఘటన నేపథ్యం లో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కోదాడ పట్టణం లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.రద్దీ ఎక్కువగా ఉండే బస్టాండ్, కూరగాయల మార్కెట్,షాపింగ్ మాల్ లలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు.పట్టణ ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం కోసం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ టౌన్ ఎస్సై సుధీర్,జిల్లా స్పెషల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేసిన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్.



సూర్యాపేట నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): విద్య ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు కృషి చేసిన ఏకైక వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 137 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా స్వతంత్ర సమరయోధుడిగా కేవలంబించారన్నారు. ఆనాటి పరిస్థితులు దృష్ట్యా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయటమే కాకుండా బెంగాల్ కరూన్ దృష్టిలో ఉంచుకొని దేశానికి స్వతంత్రం వస్తే తప్ప దేశ ప్రజలను స్వేచ్ఛ తగ్గదని స్వాతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. మైనార్టీ వర్గాల వారి సంక్షేమం కోసం ఉర్దూ వార్తాపత్రికను సైతం తెప్పించారన్నారు. వారి ఆశయాలు కనుగొనంగా జిల్లాలో విద్యలో నాణ్యతతో పాటు అభ్యనన సామర్థ్యాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ మైనార్టీ పెద్దలు కలీబ్ అహ్మద్ అబూబకర్ సిద్ధికి మంజు అలీ టీఎన్జీవో సెక్రటరీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సదిశ టాలెంట్ టెస్ట్ లో జిల్లా ఫస్ట్, రాష్ట్రంలో నాలుగో స్థానం సాధించిన తోట లోహిత.



మధిర,నవంబర్11(వుదయం ప్రతినిధి): ఉచిత కార్పొరేట్ విద్య అందించేందుకు జరిగిన సదిశ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో రాష్ట్రంలోనే 4వ స్థానం మరియు ఖమ్మం జిల్లాలో ప్రథమ స్థానం సాధించిన తోట లోహితను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు ప్రధానోపాధ్యాయులు పి.భీమరాజు మరియు ఉపాధ్యాయులుటి. చంద్రశేఖర్, కే.రమాదేవి,ఈ వీరయ్య సుదర్శనం వెంకటేశ్వర స్వామి,ఎర్రమల కోటారెడ్డి, లకావత్ బంగారు రవి రాయల ల్యాబ్ అసిస్టెంట్ ఎన్ రామకృష్ణ, ఆఫీస్ సబార్డినేట్ ఎస్కే నాగూర్ గ్రామ పెద్దలు అభినందించారు.తోట లోహిత ప్రతిభ తెలంగాణ రాష్ట్రంలో మరియు ఖమ్మంజిల్లాకు వన్నె తెచ్చిందని అభినందిస్తూ సత్కరించారు.

# మధిర మున్సిపల్ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.



మధిర,నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): భారతరత్న,స్వాతంత్ర్య సమరయోధుడు,దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మధిర మున్సిపల్ కార్యాలయంలో ఘనగ నిర్వహించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శివకృష్ణ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులేని ప్రయివేట్ స్కూల్ ల పై చర్యలు తీసుకోవాలని డిఇఓకి వినతి



గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అనుమతులేని స్కూల్ ల పైన అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ స్కూల్ ల పైన చర్యలు తీసుకోవాలని బి ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య గద్వాల జిల్లా కేంద్రంలోని డీఈఓని కలిసి చర్యలు తీసుకోవాలి అని వినతిపత్రంను ఇవ్వడం జరిగింది. ధరూర్ మండలంలోని అముక్త ఆస్పిరెంట్ స్కూల్ కి అనుమతి లేకుండా నడుపుతున్నారు వాటిపైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా గద్వాల మండలం లోని వీరపురం దగ్గర ఢిల్లీ వరల్డ్ స్కూలు లో అధిక ఫీజులు వసూలు చేస్తూ నర్సరీ క్లాస్ కి 40 వేలు ఏడో తరగతికి 70 వేల రూపాయలు భారీగా దోపిడీ చేస్తూ వసూలు చేస్తున్నారు. దీనిపైన కూడా తక్షణమే చర్యలు తీసుకోవాలి ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో అనుమతులు లేకుండా కొత్త స్కూలు పుట్టగొడుగుల పుట్టుకొస్తూ కేవలం విద్యను వ్యాపారం చేయడానికి మాత్రమే వాటిని నిర్వహిస్తున్నారు అటువంటి వాటిపైన తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ అదేవిధంగా జిల్లాలోని చాలా స్కూల్ కార్పొరేట్ స్థాయిలో పేర్లు పెట్టుకొని కేవలం విద్యను వ్యాపారంగా మార్చుకో వడానికి ఢిల్లీ స్కూల్ లు దేశ స్కూలు, ఇంటర్నేషనల్ స్కూల్స్, నేషనల్ స్కూల్స్, ఆక్స్ఫర్డ్ స్కూల్ అని పేర్లు పెట్టుకుంటూ లక్షల లక్షలు వసూలు చేస్తున్నారు ఆ స్కూళ్ల పైన కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు జోగులాంబ గద్వాల జిల్లాలో విచ్చలవిడిగా విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారు. ఆ స్కూల్ లలో విద్యా ప్రమాణాలు లేకున్నా కూడా వాటికి రంగులు వేసి వ్యాపారంగా చేసుకుంటున్నారు.

విద్యార్హత లేని టీచర్లు, మౌలిక సదుపాయాలు లేవు, బాత్రూమ్స్, టాయిలెట్స్ లేవు, ఇరుకైన తరగతి గదుల గల పాఠశాలలు, అట స్థలాలు లేని స్కూలు ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తూ నడిగడ్డ ప్రజల రక్తాన్ని పీల్చక తింటున్నారు. వీటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరసింహులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం.




మధిర,నవంబర్11(వుదయం ప్రతినిధి): మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం (నేషనల్ ఎడ్యుకేషన్ డే) ను ఘనంగా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మందడి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న బిరుదాంకితులు అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని, స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఆయన కీలకపాత్ర పోషించారని,పత్రికలను స్థాపించి ప్రజల్లో రాజకీయ చైతన్య కలిగించారని అంతేకాకుండా తొలి విద్యాశాఖ మంత్రిగా ఆయన ఆధ్వర్యంలోనే ఐఐటి,యుజిసి ఐఐఎఫ్ సి,సంగీత అకాడమీ సాహిత్య అకాడమీ మొదలైన జాతీయ సంస్థలు స్థాపించబడ్డాయని తెలియజేశారు. విద్యార్థులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణిస్తూ,సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. అరుణ, తెలుగు అధ్యాపకురాలు డా.ఎన్ ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి.సుజాత, గులాం అఫ్జల్,హరినాథ్ బాబు, నరసింహారావు, నాగలక్ష్మి ఇతర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ



మరికల్ నవంబర్ 11( వుదయం ప్రతినిధి): మరికల్ మండల కేంద్ర పరిధిలోని తీలేరు గ్రామంలో మంగళవారం ఎంపీడీవో పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ నిర్వహించారు ఆయన ఈ సమావేశంలో మాట్లాడుతూ పేదలు ప్రతి ఒక్కరు ఇల్లు లేని వాళ్ళు ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు సద్వినియం చేసుకోవాలని వెంటనే వచ్చినవారు ఇల్లు నిర్మించుకోవాలని మరియు ఎవరు కూడా దళారులకు డబ్బులు ఇవ్వకూడదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవంతమ్మ కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి బెలుగుంది వీరన్న జింగిడి రవి కుమ్మరి రాజు రామకృష్ణారెడ్డి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలల సంక్షేమం అందరి బాధ్యత

గద్వాల నవంబర్ 11 (వుదయం ప్రతినిధి): మంగళవారం రోజు ధరూర్ మండలం మన్నాపురం మహిళా శిశు సంక్షేమ శాఖ 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో బాలల సంక్షేమంపై గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శివలీల మాట్లాడుతూ బాలల సంక్షేమం అందరి బాధ్యత అని 1098 కోఆర్డినేటర్ శివలీల అన్నారు గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ నెలలో ప్రతి రెండవ మంగళవారం నిర్వహించడం జరుగుతుం దన్నారు గ్రామాలలో బాలల యొక్క సమస్యలపై కమిటీలోని సభ్యులందరూ చర్చించడం జరుగుతుందని, అలాగే బాలల సంక్షేమం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అను టోల్ ఫ్రీ నెంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుందని, 24 గంటలు సేవలు అందించే ఉచిత హెల్ప్ లైన్ నెంబర్ అని వివరించారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావరణంలో



పెరగాలని ఆకాంక్షించారు. ఆడపిల్లలపై సోదరభావంతో ఉండాలని అన్నారు. బాలల సమస్యల పరిష్కా రం కోసం డయల్ 100, 1098కి ఫోన్ చేయాలని సూచించారు. చిన్న వయస్సులో పెళ్లిళు చేయడం నేరమని, అలాంటి సమాచారం తమకు అందించాలని ఆమె కోరారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, మొబైల్ ఫోన్ వారి చేతికి ఇచ్చినట్లయితే దాని ద్వారా పిల్లలు చాలా ప్రమాదాలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు గా ఎవరైనా పనిచేస్తున్న కూడా ఆ పిల్లలను రిస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచడం జరుగుతుందన్నారు. బాల కార్మిక నిషేధ చట్ట ప్రకారం పనిలో ఉంచుకున్న యజమాని మరియు తల్లిదండ్రులపై కేసు నమోదు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి స్ సూపర్వైసర్ సునీతమ్మ, పంచాయతీ కార్యదర్శి, స్కూల్ టీచర్ మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మర్లపాడు విద్యార్థినులకు జిల్లాస్థాయి ప్రతిభా పురస్కారం.




మధిర,నవంబర్ 11(వుదయం ప్రతినిధి): టిశాట్,టీఎస్ జిహెచ్ ఎంఏ సంయుక్తంగా ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వార్షిక జిల్లా స్థాయి ఉపన్యాస, వ్యాస రచన మరియు క్విజ్ పోటీలు జిల్లా సైన్స్ మ్యూజియం,ఖమ్మం నందు జరిగాయి.

ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానం మధిర మండలం,జడ్.పి.హెచ్.ఎస్ మర్లపాడు చెందిన నరెడ్ల లక్ష్మీ తిరుషా రెడ్డి,కైవసం చేసుకున్నారు.వ్యాసరచన పోటీలో ప్రథమ స్థానం మధిర మండలం, జడ్.పి.హెచ్.ఎస్ మర్లపాడు కు చెందిన వడ్డెరపు ఉమాదేవి సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా విజేతలైన తిరుషారెడ్డి మరియు ఉమాదేవి లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.భీమరాజు ప్రత్యేకంగా అభినందించారు.వీరు తమ ప్రతిభతో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదగాలని పాఠశాల ఉపాధ్యాయులు టి చంద్రశేఖర్ రావు,కే రమాదేవి,ఈ వీరయ్య,సుదర్శన వెంకటేశ్వర స్వామి,వై కోటారెడ్డి,లకావత్ బంగారు,రాయల రవి, ఎన్ ఏ రామకృష్ణ ల్యాబ్ అసిస్టెంట్, మరియు ఆఫీస్ సబార్డినేట్ ఎస్.కె నాగూర్ సాహెబ్, మరియు సిబ్బంది గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

# క్రీడాకారుడికి హార్థిక సాయం



కోదాడ నవంబర్ 11(వుదయం): కోదాడ పట్టణానికి చెందిన తురక సాయిరాజ్ ఈ నెల 15 16 తేదీలలో మేడ్చల్ లో రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ వారు నిర్వహించు అంతర్రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎంపికయ్యాడు . వాలిబాల్ పోటీలకు వెళ్లేందుకు జడ్పీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మేళ్లచెరువు రెవెన్యూ అధికారి ఆర్ఐ జానకిరామరెడ్డి క్రీడాకారుడికి 2000 రూపాయలు అందించారు. వారిని వాకర్స్ అసోసియేషన్ సభ్యులుసభ్యులు క్రీడాకారులు అభినందించారు.

## బిజినెస్

# పీపీఎఫ్, సుకన్య సమృద్ధి సహా బెస్ట్ పోస్టాఫీస్ స్కీమ్స్

సంప్రదాయ పెట్టుబడిదారులు పెద్దగా రిస్క్ కోరుకోరు. ఎలాంటి రిస్క్ లేకుండా గ్యారెంటీ రిటర్న్స్ అందించే పెట్టుబడి పథకాలను ఎంచుకుంటారు. ఇక్కడ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పాటు పోస్టాఫీస్ స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్ వంటివి ఉంటాయి. ఇక్కడ నిర్దిష్ట పెట్టుబడి ప్రకారం.. నిర్ణీత కాల వ్యవధికి కచ్చితమైన రిటర్న్స్ అందుకోవచ్చు. ఎలాంటి రిస్క్ ఉండదు. చాలా చిన్న మొత్తాల్లో కూడా ఇక్కడ ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం ఉంటుంది. వీటిల్లో వార్షిక ప్రాతిపదికన 7-8 శాతం మధ్య వడ్డీ రేట్లు ఉన్నాయి. వీటిల్లో నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ నుంచి పీపీఎఫ్ (పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్), సుకన్య సమృద్ధి అకౌంట్, సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ వంటివి బాగా ఆదరణ పొందాయి. పీపీఎఫ్- ఇందులో ప్రస్తుతం వడ్డీ రేటు వార్షిక ప్రాతిపదికన 7.10 శాతంగా ఉంది. ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ. 500 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇక్కడ ఏడాదిలో ఒకేసారి లేదా ఇన్‌స్టాల్‌మెంట్లలో చెల్లించొచ్చు. ఇక్కడ పాత పన్ను విధానంలో ట్రిపుల్ టాక్స్ బెనిఫిట్స్ ఉంటాయి. పెట్టుబడి, వడ్డీ, మెచ్యూరిటీ రాబడిపై టాక్స్ వర్తించదు. వరుసగా 15 ఏళ్లు ఇందులో ఇన్వెస్ట్ చేయాలి. సుకన్య సమృద్ధి యోజన- ఇందులో వడ్డీ రేటు 8.20 శాతంగా ఉంది. కనీసం ఆర్థిక సంవత్సరంలో రూ. 250 నుంచి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు పెట్టొచ్చు. ఇక్కడ కూడా పన్ను ప్రయోజనాలు పొందొచ్చు. ఇది ఆడపిల్లల కోసమే ఉద్దేశించింది. పాప వయసు పదేళ్లలోపే ఇందులో చేరాల్సి ఉంటుంది. ఇక్కడ కూడా వరుసగా 15 ఏళ్లు డబ్బులు కట్టాలి. కిసాన్ వికాస్ పత్ర- ఇక్కడ వడ్డీ రేటు 7.5 శాతంగా ఉంది. 115 నెలల్లో పెట్టుబడి కచ్చితంగా డబుల్ అవుతుంది. కనీసం




రూ. 1000 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్ట పరిమితి లేదు. మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ వడ్డీ రేటు 7.50 శాతంగా ఉంది. ఇక్కడ కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఇక్కడ టెన్యూర్ 2 సంవత్సరాలుగా ఉంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్- ఇందులో వడ్డీ రేటు 7.7 శాతంగా ఉంది. ఇక్కడ కూడా గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. ఇక్కడ ఐదేళ్ల టెన్యూర్ ఉంటుంది.నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్- ఇక్కడ వడ్డీ రేట్లు వార్షిక ప్రాతిపదికన 6.9 శాతం నుంచి 7.5 శాతంగా ఉన్నాయి. గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు. ఇక్కడ 1, 2, 3, 5 సంవత్సరాల పరిమితితో ఉంటాయి. సీనియర్ సిటిజెన్స్ సేవింగ్స్ స్కీమ్ విషయానికి వస్తే వడ్డీ రేట్లు 8.20 శాతంగా ఉన్నాయి. ఇక్కడ కనీసం రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 30 లక్షల వరకు ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇక్కడ కూడా ఐదేళ్ల పరిమితి ఉంటుంది. నిర్దిష్ట వడ్డీ రేటు ప్రకారం.. ప్రతి 3 నెలలకు ఓసారి వడ్డీ వస్తుంది. 60 ఏళ్లు పైబడిన వారు ఇందులో చేరేందుకు అర్హులు.

## 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం దిశగా సాగుతున్నాం



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో 875 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించే దిశగా సాగుతున్నామని కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) సనోజ్ కుమార్ ఝూ తెలిపారు. గత 2 నెలల్లో కోల్ ఇండియా ఉత్పత్తి లక్ష్యాన్ని చేరని నేపథ్యంలో.. హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ 59వ వ్యవస్థాపక దినోత్సవంలో సనోజ్ ఇలా పేర్కొనడం గమనార్హం. వర్షాల వల్లే గత 2 నెలల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరలేదని వివరించారు. విద్యుదుత్పత్తి యూనిట్ల నుంచి బొగ్గుకు గిరాకీ తగ్గిందన్నారు. పరిశ్రమల అవసరాలకు సరిపడా బొగ్గు సరఫరా చేయగలమని స్పష్టం చేశారు. ఏడాది చివరకు బొగ్గు నిల్వలు చూస్తే, గతేడాది కంటే అధికంగా ఉంటాయని పేర్కొన్నారు.

## ఒలెక్ట్రాకు రూ.49.5 కోట్ల లాభాలు




ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 4.2 శాతం వృద్ధితో రూ.49.5 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.47.6 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2025-26 క్యూ2 ఫలితాలకు ఆ కంపెనీ బోర్డు శనివారం ఆమోదం తెలిపింది. ఈ త్రైమాసికంలో ఒలెక్ట్రా రెవెన్యూ 25.4 శాతం పెరిగి రూ.657 కోట్లకు చేరింది. 2024-25 ఇదే త్రైమాసికంలో రూ.524 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. అయితే మార్జిన్లు మాత్రం 15.5 శాతం నుంచి 13.6 శాతానికి తగ్గాయి. గడిచిన క్యూ2లో 375 వాహనాలను డెలివరీ చేసి నూతన మైలు రాయిని సాధించినట్లు ఒలెక్ట్రా తెలిపింది. ఇప్పటివరకు 3254 వాహనాలు డెలివరీ చేయటంతో పాటు 9818 వాహనాల ఆర్డర్ బుక్‌తో భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది వేసుకుంది. 'ఒక త్రైమాసికంలో అత్య ధికంగా 375 ఎలక్ట్రిక్ వాహనాలు, అందులో 25 ఎలక్ట్రిక్ టిప్పర్లు విజయవంతంగా డెలివరీ చేయడం మాకు గర్వ కారణం. ఆపరేషనల్ సామర్థ్యంపై ఫోకస్ పెట్టడం ద్వారా ఆదాయంలో, లాభంలో గణనీయమైన వృద్ధి సాధించాము. భారతదేశంలో తొలిసారిగా బ్లేడ్ బ్యాటరీ ప్యాక్ సర్టిఫికేషన్ సాధించినందుకు సంతోషిస్తున్నాము." అని ఒలెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్ బాబు పేర్కొన్నారు.

# అదానీ చేతికి జైప్రకాశ్ అసోసియేట్స్!

జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ (జేఏఎల్)ను దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా కొనుగోలు చేయడంలో విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచే అవకాశం అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అయిదేళ్లలో చెల్లింపులు చేస్తామని వేదాంత బిడ్ వేయగా.. రెండేళ్లలోనే కొనుగోలు మొత్తాన్ని చెల్లిస్తామనే అదానీ ఆఫర్ మెరుగ్గా ఉందని చెబుతున్నారు. వాస్తవానికి సెప్టెంబరు ప్రారంభంలో, జేఏఎల్ రుణదాతలు నిర్వహించిన వేలంలో రూ.12,505 కోట్ల నికర ప్రస్తుత విలువ (ఎన్‌పీవీ) ఆఫర్‌తో వేదాంతా గ్రూప్ ముందు నిలిచింది. తదుపరి వేదాంతాతో పాటు జేఏఎల్ కోసం పోటీపడిన అదానీ, దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, పీఎన్‌సీ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్‌తోనూ రుణదాతలు చర్చలు జరిపి, బిడ్ విలువ పెంచాలని కోరారు. అక్టోబరు 14న ఈ సంస్థలన్నీ సీలు చేసిన కవర్లలో కొత్తగా పరిష్కార ప్రణాళికలు సమర్పించాయి. వీటిపై చర్చించడానికి, సాధ్యాసాధ్యాలు అంచనా వేయడానికి జేఏఎల్ రుణదాతల కమిటీ (సీఓసీ) గత వారం సమావేశమైంది. మూల్యాంకనం తర్వాత అదానీ ఎంటర్‌ప్రైజెస్ పరిష్కార ప్రణాళికకు అత్యధిక స్కోరు ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత దాల్మియా సిమెంట్ (భారత్), వేదాంతా లిమిటెడ్ ఈ రేసులో ఉన్నాయని తెలుస్తోంది. వచ్చే రెండు వారాల్లో పరిష్కార ప్రణాళికను సీఓసీ ఓటింగ్‌కు పెట్టే అవకాశాలున్నాయి. రుణదాతలకు రెండేళ్లలోపు చెల్లింపులు చేస్తామని ఆఫర్ ఇచ్చిన అదానీ గ్రూప్, విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచే




అవకాశం ఉందని తెలుస్తోంది.

# సంజూ అవుట్! రాజస్తాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌గా అతడే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంఛైజీ రాజస్తాన్ రాయల్స్‌తో టీమిండియా స్టార్ సంజూ శాంసన్ బంధం ముగిసినట్లు తెలుస్తోంది. పదకొండు సీజన్లుగా రాజస్తాన్ జట్టుతో కొనసాగిన ఈ కేరళ వికెట్ కీపర్ బ్యాటర్.. కెప్టెన్‌గానూ సేవలు అందించాడు. ఐపీఎల్‌లో మొట్టమొదటి విజేత అయిన రాజస్తాన్‌ను.. పద్నాలుగేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత తన సారథ్యంలో రెండోసారి ఫైనల్ (2022)కు చేర్చాడు సంజూ. అయితే దురదృష్టవశాత్తూ గుజరాత్ టైటాన్స్‌తో ఫైనల్లో ఓడిపోవడంతో రాజస్తాన్‌తో పాటు కెప్టెన్‌గా కప్పు గెలవాలన్న సంజూ ఆశలకు గండిపడింది.

### యాజమాన్యంతో విభేదాలు

కాగా గత కొంతకాలంగా సంజూకు.. రాజస్తాన్ జట్టు యాజమాన్యంతో విభేదాలు తలెత్తినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్-2026 వేలానికి ముందే ట్రేడింగ్ ద్వారా జట్టు మారేందుకు సంజూ నిశ్చయించుకున్నాడనే ప్రచారం తాజాగా జోరందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ సంజూను రాజస్తాన్ నుంచి ట్రేడింగ్ (స్వాప్ డీల్) ద్వారా దక్కించుకోవడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. రవీంద్ర జడేజాను రాజస్తాన్‌కు ఇచ్చి.. అందుకు బదులుగా సంజూను సీఎస్‌కే దక్కించుకోనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే.. రాజస్తాన్ జట్టుకు కొత్త కెప్టెన్ ఎవరనే చర్చ మొదలైంది.

### రియాన్ పరాగ్ కాదు!

కాగా సంజూ గైర్హాజరీలో అస్సాం ఆటగాడు రియాన్ పరాగ్ జట్టును ముందుకు నడిపించాడు. ఐపీఎల్-2025లో సంజూ ఫిట్‌నెస్ సమస్యల వల్ల కెప్టెన్సీని దూరంగా ఉండగా.. పరాగ్



సారథిగా ఏమాత్రం ఆకట్టుకోలేకపోయాడు. ఈసారి రాజస్తాన్ మరీ దారుణంగా పద్నాలుగింట కేవలం నాలుగు మాత్రమే గెలిచి తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో పరాగ్‌కు కెప్టెన్సీ ఇవ్వకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తం అవుతుండగా... టీమిండియా నయా సంచలనం ధ్రువ్ జురెల్ పేరు తెర మీదకు వచ్చింది.

### కెప్టెన్సీ రేసులో ఇద్దరు

రూ. 20 లక్షల కనీస ధరతో రాజస్తాన్ క్యాంపులోకి వచ్చిన జురెల్ అనతికాలంలోనే.. జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ క్రమంలోనే అతడిని ఫ్రాంఛైజీ రూ. 14 కోట్ల భారీ మొత్తానికి గతేడాది రిటైన్ చేసుకుంది. గత కొంత కాలంగా అతడు సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. టీమిండియాలోనూ కీలక సభ్యుడిగా మారాడు. అంతేకాదు.. అనధికారిక టెస్టు సిరీస్‌లో భారత్- 'ఎ' జట్టు కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం కూడా జురెల్‌కు ఉంది. అదే విధంగా.. అండర్-19 స్థాయిలో 2020 వరల్డ్‌కప్‌లో భారత జట్టు వైస్ కెప్టెన్‌గానూ జురెల్ సేవలు అందించాడు. ఇక యూపీ టీ20 లీగ్‌లో గోరఖ్‌పూర్ లయన్స్ జట్టుకు సారథి కూడా జురెలే! ఈ నేపథ్యంలో పరాగ్‌ను కాదని.. మేనేజ్‌మెంట్ జురెల్ వైపే మొగ్గుచూపుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే, మరికొందరు విశ్లేషకులు మాత్రం టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కే రాజస్తాన్ పగ్గాలు అప్పగిస్తారనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. కాగా 2020లో రాజస్తాన్ తరఫున అరంగేట్రం చేసిన జైస్వాల్.. ఇప్పటికి 66 మ్యాచ్‌లలో కలిపి 2166 పరుగులు సాధించాడు. ఈ లెఫ్టాండర్ ఖాతాలో రెండు సెంచరీలు కూడా ఉన్నాయి. అయితే, 23 ఏళ్ల జైసూకు ఏ స్థాయిలోనూ కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం మాత్రం లేదు. అయితే, అతడి అవకాశాలను మాత్రం కొట్టిపడేయలేము.

### రాయల్స్ కొత్త కెప్టెన్‌గా అతడే!

రాజస్తాన్ రాయల్స్ కొత్త హెడ్‌కోచ్ కుమార్ సంగక్కర.. జురెల్‌తో పాటు జైస్వాల్ కెప్టెన్సీ రేసులో ఉన్నాడని చెప్పినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం పేర్కొనడం గమనార్హం. అయితే, ఇంపాక్ట్ రూల్ ప్రకారం ఓపెనర్‌గా జైసూకు ప్రత్యామ్నాయం ఉంటుంది. కానీ వికెట్ కీపర్‌గా 24 ఏళ్ల జురెల్ కొనసాగుతాడు! కాబట్టి ప్లేయింగ్ ఎలెవన్‌లో తప్పకుండా ఉంటాడు. అందుకే అతడికే కెప్టెన్సీ చేపట్టే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.


## ఎవరిపైనా కుట్ర చేయడం లేదు.. డ్రెస్సింగ్ రూమ్‌లో అంతా ఓకే..!




టీ20ల్లో భారత జట్టు బెంచ్ బలం గట్టిగానే ఉన్నా ఆస్ట్రేలియా పర్యటనలో వారిని ఉపయోగించుకోలేదనేది వాస్తవం. వరుసగా విఫలమవుతున్నా సరే వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు, పేసర్ హర్షిత్ రానాకు ఎక్కువ అవకాశాలివ్వడం తీవ్ర దుమారం రేపింది. కోచ్ గౌతం గంభీర్ ఉద్దేశపూర్వకంగానే కొందరికి వంత పాడుతున్నారని, మ్యాచ్ విన్నర్లపై కుట్ర పన్నుతున్నారనే వార్తలు వైరలయ్యాయి. తనను లక్ష్యంగా చేసుకొని వ్యాపిస్తున్న ఈ విమర్శలపై కోచ్ గౌతీ స్పందించాడు. ఆస్ట్రేలియా పర్యటన ముగియడంతో నోరు విప్పిన అతడు.. తాను ఎవరిపైనా కుట్ర పన్నడం లేదని పేర్కొన్నాడు. రాహుల్ ద్రవిడ్ వారసుడిగా భారత కోచ్ పదవికి ఎంపికైన గౌతం గంభీర్ మొదటి నుంచి తన నిర్ణయాలతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటలో తుది జట్టు ఎంపికలో కొందరిపై వివక్ష చూపాడని పలువురు అతడిని దుయ్యబట్టారు. అయితే.. తానేమీ ఉద్దేశపూర్వకంగా కొందరు ఆటగాళ్లను బెంచ్ మీద కూర్చోబెట్టడం లేదని చెబుతున్నాడు గంభీర్. 'స్క్వాడ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడం శుభపరిణామం. వాళ్లలో 11 మందినే ఎంపిక చేయడం చాలా కష్టమైన పని. టీమిండియా కోచ్‌గా నేను ఇప్పుడు ఇదే సంకట పరిస్థితి ఎదుర్కొంటున్నా. నాణ్యమైన ఆటగాళ్లతో మా బెంచ్ బలం కూడా ద్రుఢంగానే ఉంది. ప్రతిఒక్కరు తుది జట్టులో ఆడేందుకు అర్హులే. అయితే.. మ్యాచ్ కోసం పదకొండు మందినే తీసుకోవాల్సి ఉంటుంది. బెస్ట్ కాంబినేషన్ ఆటగాళ్లను ఎంచకోవడం, ఆరోజుకు మ్యాచ్‌ను విజయంతో ముగించడం ఇదే మాకు ముఖ్యం.

## స్పోర్ట్స్

## నా కలల టోర్నీ అదే.. అవకాశమిస్తే రఫ్ఫాడిస్తా..!




టీ20లు అంటేనే చిచ్చరపిడుగుల హవా. ఈ ఫార్మాట్‌లో దంచికొట్టే ఆటగాళ్లు చాలామందే ఉన్నా తానే టాప్ అని చాటుకుంటున్నాడు భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ నుంచి ఈ ఏడాది అంతర్జాతీయ మ్యాచ్లలోనూ అదరగొడుతున్న అభి పొట్టి క్రికెట్‌ను ఏలుతున్నాడు. ప్రత్యర్థి ఎవరైనా సరే దంచుడే పరమావధిగా ఆడుతున్న ఈ యంగ్‌స్టర్ నంబర్ 1 ర్యాంక్‌లో తిష్ట వేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన అభిషేక్ తన కలల టోర్నీ కోసం ఎదురుచూస్తున్నాని అంటున్నాడు. ఇంతకు అతడి డ్రీమ్ టోర్నీ ఏంటో తెలుసా..? పొట్టి క్రికెట్‌లో భీకర ఫామ్‌తో బౌలర్లకు దడ పుట్టిస్తున్న అభిషేక్ శర్మ ఓపెనర్‌గా స్థిరపడిపోయాడు. మెరుపు బ్యాటింగ్‌తో శుభారంభాలు ఇస్తూ టీమిండియాకు ప్రధాన అస్త్రంగా మారిన అతడు వరల్డ్ కప్ లక్ష్యంగా పెట్టుకున్నాడు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ కోసం తాను సిద్ధమవుతున్నట్టు చెప్పాడీ సూపర్ స్ట్రయికర్. 'వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ నా కెరీర్లోనే అతిపెద్ద టోర్నీ కానుంది. చెప్పాలంటే అది నా కలల టోర్నమెంట్. నేను వరల్డ్ కప్ కోసం సిద్ధంగా ఉన్నాను. ఒకవేళ నాకు ఈ మెగా ఈవెంట్‌లో ఆడే అవకాశం వస్తే రఫ్ఫాడిస్తా' అని తన మనసులోని మాట చెప్పేశాడీ డాషింగ్ ఓపెనర్. ఆసియా కప్‌లో 314 రన్స్‌తో చెలరేగిన అభిషేక్.. ఆసీస్ గడ్డపై విధ్వంసక ఆటతో రెచ్చిపోయాడు. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌లోనే వెయ్యి పరుగుల క్లబ్‌లో చేరాడు. టీ20ల్లో అత్యంత వేగంగా ఈ మైలురాయికి చేరిన భారత క్రికెటర్‌గా అవతరించాడీ లెఫ్ట్ హ్యాండర్. కంగారూలతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో 163 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడీ డేరింగ్ బ్యాటర్. 200ల స్ట్రయిక్ రేటుతో ఆడుతున్న అభి.. ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే వరల్డ్ కప్ ఆడడం పక్కా అంటున్నారు విశ్లేషకులు. ప్రస్తుతం 925 రేటింగ్ పాయింట్స్‌తో అభిషేక్ టీ20ల్లో నంబర్ 1 ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

### భారత్‌లో 5, లంకలో 2

వచ్చే ఏడాది పురుషుల టీ20 ప్రపంప కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే. పొట్టి ప్రపంచ కప్ బెర్తులు ఖరారు కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేస్తోంది ఐసీసీ. మొదటగా వేదికల్ని ఖరారు చేయాలి కాబట్టి.. ఆతిథ్య దేశాలైన భారత్‌లో ఐదు, లంకలోని రెండు నగరాలను ఎంపిక చేసింది ఐసీసీ. అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబై.. శ్రీలంకలో కొలంబో, క్యాండీ సిటీల్లో ప్రపంచ కప్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అహ్మదాబాద్‌లోనే మార్చి 8న ఫైనల్ జరుగనుంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.